

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

22-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 324 పేజీలు: 16 వెల: 8.00

## అగ్ర రాజ్యానికి షట్‌డౌన్ గండం గట్టెక్కినట్టే!

## కేజ్రీవాల్ విచారణకు గవర్నర్ అనుమతి


5లో

# ప్రభుత్వ పథకాలను అధికారులు ప్రజలకు చేర్చాలి

## ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తెలుసుకొని ముందుకు వెళ్లాలి

### ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త కార్యాచరణలో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం

### ఎస్‌హెచ్‌జి సభ్యుల తలసరి ఆదాయం పెంచాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరంగా ఉండాలన్నది మన ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశలో అనేక చర్యలు చేపడుతున్నాం, అవి ప్రజలకు తెలియాలి.ఆ పథకాల విషయంలో లబ్దిదారులకు సహకరించాలి.ఒక సమస్య ఎలా పరిష్కారమవుతుందో వారికి తెలియాలి. మానవీయ కోణంలో వారికి అండగా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా పథకాలను ప్రజలకు దగ్గరగా తీసుకుని వెళ్లాలని సూచించారు, రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యానికి అనుగుణంగా సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అన్ని ఎస్‌హెచ్‌జీలను వాటి ఆదాయ ఆర్జన బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు.

ఏడాదికి రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్ లాక్ పతిగా, రూ. లక్ష నుంచి రూ. 10 లక్షలు వరకు లాక్‌పతి, రూ. 10 లక్షలు పైన సంపాదిస్తే మైక్రో, రూ.50 లక్షలు కన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, రూ. కోటి కన్నా ఎక్కువ ఆర్జిస్తే మీడియం కేటగిరీలుగా విభజించాలన్నారు. అలాగే వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం వారీగా ఆదాయ వివరాలు ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్‌ఎంఇలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సాహకాలతో ఆయా సంఘాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎంఎస్‌ఎంఇ రిజిస్ట్రేషన్లు అయినా చేయాలన్నారు. డ్రోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేలా స్వయం సహాయకబృంద సభ్యులకు శిక్షణ అందించాలని చెప్పారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని, దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయమార్గాలు మెరుగు పరిచేలా ఆలోచన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం

>>2



## మహిళలకు ఉచిత బస్సుపై జనవరి 2న నిర్ణయం!

### కేబినెట్ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలకు అవకాశం

**విజయవాడ డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కొన్నింటిని వరుసగా అమలు చేస్తూ వస్తోంది. ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కూడా త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది. గతంలోనే ఈ పథకం అమలు చేస్తారనే ప్రచారం జరిగినా అది కార్యరూపం దాల్చలేదు. అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కీలక నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం, మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్ అమలులో ఉన్న రాష్ట్రాలలో పర్యటించడానికి మంత్రుల కమిటీ ఏర్పాటు చేసింది. ఎపి రవాణా శాఖ మంత్రి ఛైర్మన్‌గా హోంమంత్రి మహిళా శిశు సంక్షేమం శాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు ఈ కమిటీ సభ్యులుగా చేర్చింది ప్రభుత్వం. ఇక ఈ కమిటీ కన్వీనర్‌గా రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించింది. కమిటీ సమావేశాలు నిర్వహించడం కమిటీ ఇచ్చే సమాచారం పొందుపరచడం వంటి బాధ్యలను కన్వీనర్‌కు అప్పగించింది.

సాధ్యమైనంత త్వరగా సదరు రాష్ట్రాల్లో పర్యటనలు ముగించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక వచ్చే నెల అంటే 2025 జనవరి 2వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.

# అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే

### హీరో అర్జున్ వైఖరిపై అసెంబ్లీలో వాఖ్యానించిన తెలంగాణ సిఎం రేవంత్

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఒప్పుకోం


### తొక్కిసలాటలోనూ కొడుకు చేయి వదలని తల్లి

### మృతురాలి కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు21:** 'సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వంనుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగ్‌కు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు' అని సినిమా ప్రముఖులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. తాను కుర్చీలో ఉన్నంత వరకు ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. శనివారం అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి సంధ్య థియేటర్ ఘటనపై చర్చ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని ఆరోపించారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లి పరామర్శించలేదన్నారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే, సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని చెప్పారు. అల్లు అర్జున్‌కు ఏమైనా కన్నుపోయిందా? కాళ్లుపోయాయా? చేతులు పోయినవా, కిడ్నీ పోయిందా? ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తొక్కిసలాటలో ఒక తల్లి చనిపోయింది, కొడుకు బ్రెయిన్‌డెడ్‌తో ఆసుపత్రిలో ఉన్నడు, ఒక్కరైనా పరామర్శకు వెళ్లివచ్చారా అని ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు. 2వ తేదీన అనుమతి కోసం థియేటర్ వాళ్లు దరఖాస్తు చేసుకుంటే సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని అనుమతి ఇవ్వడం లేదని 3న పోలీసులు థియేటర్ వాళ్లకు లేఖ రాశారన్నారు. పోలీసులు దరఖాస్తు తిరస్కరించినా 4వ తేదీన రాత్రి 9.30 సమయంలో వాహనం రూఫ్‌టాఫ్ నుంచి చేతులు ఊపుతూ ర్యాలీగా హీరో థియేటర్‌కు వచ్చారన్నారు.

>>2



## వ్యక్తిత్వ హననం చేయొద్దు

### ఒక్క మాటతో నా క్యారెక్టర్‌ను కించ పరచకండి

### పోలీసుల అనుమతితోనే సంధ్య థియేటర్‌కు వెళ్లా

### రోడ్‌షో చేయలేదు: హీరో అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త :** సంధ్య థియేటర్ ఘటన జరిగినప్పటి నుంచి తన మీద కొంత తప్పుడు ప్రచారం జరుగుతోందని, తన క్యారెక్టర్‌ను కించపరిచారని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.తొక్కిసలాటలో చనిపోయిన మహిళ రేవతి, గాయపడ్డ ఆమె కుమారుడు శ్రీతేజ్ కుటుంబానికి క్షమాపణలు చెప్తున్నానని తెలిపారు. పోలీసుల అనుమతి ఉంటేనే ఆరోజు థియేటర్‌కు వెళ్లానని..

>>2

## ఘోర ప్రమాదం నలుగురు మృతి

**మడకశిర టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోని బుళ్ళ సముద్రం గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారీని టెంపో ట్రావెల్ వాహనం ఢీకొని నలుగురు మృతులు అనంత వాయువుల్లోకి కలిశారు, శనివారం వెకువజామున ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు


>>2

## పాప్‌కార్న్‌పై జిఎస్‌టి 18 శాతం

### 145 ఉత్పత్తులపై పన్ను శ్లాబ్ రేటు మార్చాలని కౌన్సిల్ సమావేశం నిర్ణయం

**జైసాల్మేర్, డిసెంబరు 21:** జీవిత బీమా, ఆరోగ్యబీమాలపై జిఎస్‌టిని రద్దుచేయడం లేదా తగ్గించడంనే నిర్ణయాన్ని అధ్యయనంచేసిన కమిటీ వాయిదావేసింది. శనివారం జైసాల్మర్‌లో జరిగిన 55వ జీఎస్టీ మండలి సమావేశంలో చర్చించిన రాష్ట్రాల ఆర్థిక మంత్రులు ఈనిర్ణయాన్ని వాయిదావేసారు. జిఎస్టీ రద్దులేదా తగ్గింపును మంత్రులు వ్యతిరేకించారు. బీహార్ డిప్యూటి ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మంత్రుల కమిటీ బీమాపై తన నివేదికను ఇచ్చింది. గ్రూప్ బీమా లేదా వ్యక్తిగ బీమా, లేక సీనియర్ సిటిజెన్ల బీమాయా అన్నది ఇదమిద్ధంగా స్పష్టం కాలేదు.

>>2






శనివారం వివిధ రాష్ట్రల ఆర్థిక మంత్రులతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ నిర్వహించిన సమావేశంలో ఎపి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

## పథకాల కేటాయింపులలో ఎపికి ప్రాధాన్యమివ్వండి

### కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌ను కోరిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల

### వివిధ రాష్ట్రాల ఆర్థికమంత్రుల సమావేశానికి హాజరు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనపై కేంద్రం కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సంప్రదింపులు చేపట్టారు.ఇందు కోసం రాజస్థాన్‌లో జరిగిన సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఎపి రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధులు అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయా వంటి స్కీమ్‌ల కేటాయింపుల్లో ఎపికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. రెండువేల టిఎంసిల నీరు సముద్రం పాలవుతోంది. ఎపి సిఎం చంద్రబాబు పట్టి సీమద్వారా కృష్ణాగోదావరి నదుల అనుసంధానం చేపట్టారు. ఇప్పుడు కృష్ణాపెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందు తుంది. దేశంలోనే అతి తక్కువ వర్ష పాతం నమోదయ్యే అనంతపురం జిల్లా

>>2

## రాంగోపాల్ వర్మకు ప్రభుత్వం షాక్

### నోటీసులు జారీ చేసిన ఫైబర్ నెట్



**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వివాదస్పద సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు రాష్ట్ర ప్రభుత్వం ఉహించని రీతిలో షాక్ ఇచ్చింది. వ్యూహం సినిమాకు నిబంధనలకు విరుద్ధంగా గత ప్రభుత్వంనుంచి నిధులు పొందడంపై ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఆయనకు నోటీసులు పంపింది. వ్యూహం సినిమాకు తగినన్ని వ్యూస్ లేకపోయినా ఫైబర్‌నెట్ నుంచి కోటీ 15 లక్షల రూపాయల మేర అనుచితంగా లబ్ధి పొందడంపై రామ్‌గోపాల్ వర్మకు లీగల్ నోటీస్ జారీచేశారు. ఈ మేరకు ఫైబర్‌నెట్ ఛైర్మన్ జి.వి.రెడ్డి ఆదేశాల మేరకు నాటి ఫైబర్‌నెట్ ఎండీ సహా ఐదుగురికి నోటీసులిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి పొందినందున 15 రోజుల్లోపు వడ్డీతో సహా మొత్తం చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వ్యూహం సినిమాకు వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా రామ్‌గోపాల్‌వర్మతో ఒప్పందం

>>2

23-12pg2exHMNWJQE.qxd:23-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1





చదరంగంలో 'చెక్‌మేట్ మారథాన్' పేరుతో ప్రపంచ రికార్డు సాధించిన నారా దేవాన్ష్

## ముఖ్యమంత్రి చంద్రబాబు మనుమడు

# దేవాన్ష్ ప్రపంచ రికార్డు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్ష్ చదరంగం లో ప్రపంచ రికార్డ్ సృష్టించారు. వేగంగా పావులు కదపడంలో నారా దేవాన్ష్ ప్రపంచ రికార్డు నెలకొల్పారు. 9 ఏళ్ల నారా దేవాన్ష్ "వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ 175 పజిల్స్" ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్నారు. ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుంచి అధికారిక ధృవీకరణను దేవాన్ష్ అందుకున్నారు. దేవాన్ష్ ఘనత పట్ల నారా కుటుంబం హర్షం వ్యక్తం చేస్తోంది.

**'చెక్‌మేట్ మారథాన్' పేరుతో ప్రపంచ రికార్డు:**
వ్యూహాత్మకమైన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ 'చెక్‌మేట్ మారథాన్' పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డ్‌లో దేవాన్ష్ క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిల్ల క్రమాన్ని పరిష్కరించాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుంచి ఎంపిక చేసిన 5334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాన్ష్ ఈ రికార్డును సాధించగలిగాడు. ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1నిమిషం 43సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5 నిమిషాల్లో అమర్చాడు. మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా తమ కలలను సాధించవచ్చని దేవాన్ష్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో పిల్లలు ఉన్నతస్థానానికి చేరుతారనడానికి దేవాన్ష్ నిదర్శనమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**హర్షం వ్యక్తం చేసిన లోకేష్**
దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం తాను ప్రత్యక్షంగా చూశానని తండ్రి, రాష్ట్ర మంత్రి లోకేష్ ఈ ఘనత పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేవాన్ష్ ఈ క్రీడను ఎంతో ఇష్టంగా స్వీకరించాడని తెలిపారు. అతను గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుంచి ప్రేరణ పొందాడని వెల్లడించారు. దేవాన్ష్ కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి అని ఆయన కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి చెప్పారు. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన మానసిక చురుకుదనం దేవాన్ష్ సొంతమని తెలిపారు. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని వెల్లడించారు.

**దేవాన్ష్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు**
"చెక్‌మేట్ మారథాన్" పేరుతో ప్రపంచ రికార్డు" ప్రపంచ రికార్డును సాధించిన దేవాన్ష్‌ను సిఎం చంద్రబాబు, ఆయన సతీమణి అభినందించారు. దేవాన్ష్ చదరంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీస్సులు అందజేసారు.

# భారీగా జలవిద్యుత్

>> ధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు. పోలవరం పూర్తిచేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్‌గా తయారవుతుందని స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశామన్న సీఎం, గొల్లాపల్లి రిజర్వాయర్ వస్తే చాలావరకు ఇబ్బంది ఉండదని వెల్లడించారు. వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుందని, అక్కణ్నుంచి బనకచర్లకు తీసుకెళ్లొచ్చని అన్నారు. నేరుగా విశాఖకు తరలిస్తూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధారకు వెళ్తుందని, ఇవి పూర్తిచేయగలిగితే రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఉపయోగకరమని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి వరకు నీటి సమస్య ఉండదని, ప్రాజెక్టు ప్రాముఖ్యత చూస్తే 50 లక్షల క్యూసెక్కులు డిశ్చార్జ్ చేసే సామర్థ్యం ఉంటుందన్నారు. 93 మీటర్ల డయా ఫ్రం వాల్, అత్యంత ఎత్తైన స్పిల్ వే గేట్లు, బహుళ ప్రయోజనాల కోసం వినియోగించే ప్రాజెక్టు పోలవరం అని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు రేయింబవళ్లు పనిచేశామని, ముందుజాగ్రత్త చర్యతో 2014లో సీఎం కాగానే ఏడు ముంపు మండలాలు ఇవ్వకపోతే ప్రమాణం చేయనని చెప్పానని గుర్తు చేశారు.

**పోలవరం ఎత్తుపై స్పష్టమైన కార్యాచరణ:**
రెండోదశ త్వరగా పూర్తి చేయాలని కేంద్రానికి లేఖ రాస్తామని, నదుల అనుసంధానం దిశగా కార్యాచరణ చేపట్టాలని కోరతామన్నారు. పోలవరం ఎత్తుపై స్పష్టమైన కార్యాచరణ దిశగా ముందుకెళ్తామన్నారు. గత ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల బాధ, ఆవేదన కలుగుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. 2019లో మేం మళ్లీ అధికారంలోకి వస్తే 2021లోగా ప్రాజెక్టు పూర్తయ్యేదని, పట్టిసీమను ఎగతాళి చేశారని, ఇప్పుడదే దిక్కయ్యిందని పేర్కొన్నారు. పోలవరం కోసం పండుగరోజు కూడా పుణె వెళ్లి కేంద్రమంత్రిని కలిశానని, కేంద్రం చేపట్టిన ప్రాజెక్టులు ఆలస్యం అవుతాయనే తాము తీసుకున్నామన్నారు. మనకు అత్యవసరం కనుక త్వరగా పూర్తి చేస్తామనే తమకిచ్చారని, ప్రజాధనం దుర్వినియోగం చేసే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని అన్నారు.

# కువైట్ అత్యున్నత పురస్కారం

>> అవార్డు ఇది. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, జార్జ్‌బుష్ తదితరులు దీన్ని అందుకున్నారు. కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ఆదివారం ఆ దేశ ఎమిర్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతంతోపాటు ఫార్మా, ఐటి, ఫిన్‌టెక్, సెక్యూరిటీ వంటి కీలక రంగాల్లో సహకారంపై చర్చించినట్లు ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. అనంతరం క్రౌన్ ప్రిన్స్ షేక్ సబా అల్-ఖాలీద్ అల్-సబాతో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం వంటి రంగాలపై చర్చలు నిర్వహించారు. అంతకుముందు బయాన్ ప్యాలెస్‌లో గౌరవ వందనం స్వీకరించారు.

**భారత్‌పర్యటనకు రావాలని కువైట్‌ప్రధానిని ఆహ్వానించిన మోడీ**
కువైట్‌ప్రధాని షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లా అల్ అహ్మద్ అల్‌సబాను భారత్ పర్యటనకు రావాలని ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానించారు. కువైట్‌పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ షేక్ అహ్మద్ ఆల్ అబ్దుల్లాతో సమావేశం అయ్యారు. ఇరుదేశాల సంబంధాలను మరింతబలోపేతంచేసే అంశంపై ఆ సమావేశంలో చర్చించారు. రెండుదేశాలమధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతంచేయాలని ఈసమావేశంలో ఇరుదేశాల అధినేతలునిర్ణయించారు. వివిధరంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టంచేసుకునేందుకు కువైట్‌బృందం ఒకసారి భారత్‌లో పర్యటించాలని ఈసందర్భంగా మోడీ ఆహ్వానించారు. భారత విదేశాంగశాఖ ఈ సమాచారాన్ని ధృవీకరిస్తూ ప్రకటన విడుదలచేసింది.

# పోలీసుల విస్తృత గాలింపు

>> లతో సంబంధాలు నెరుపుతున్నారా అన్న కోణంలో క్షుణ్ణంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి కుటుంబ సభ్యుల ఫోన్లపైనా నిఘా పెట్టారు. వారికి ఎవరి నుంచి ఫోన్లు వస్తున్నాయి? ఆ నంబర్లతో ఎవరు ఎక్కువసేపు మాట్లాడుతున్నారు? అన్న దానిపై పోలీసులు దృష్టి సారించారు. విజయవాడతో పాటు బెంగళూరు, విశాఖపట్నం, హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. వివిధ మార్గాలద్వారా సేకరించిన సమాచారంతో పలుచోట్ల గాలిస్తున్నా ఫలితం లేదు. ఇటీవల విజయవాడలోని ఆయన ఇంట్లోనే గౌతంరెడ్డి ఉన్నారన్న సమాచారంతో పోలీసులు సోదాలు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్నారన్న సమాచారం మేరకు అక్కడ కూడా ప్రత్యేక బృందం తనిఖీ చేసినా అక్కడ జాడ దొరకలేదు. హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్ రద్దు చేయడంతో గౌతంరెడ్డి సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. అందుకోసం ఢిల్లీ వెళ్లినట్లు పోలీసులు భావిస్తున్నారు.



ఆదివారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి పురందేశ్వరి

# జమిలిపై జెపిసిని నియమించిన కేంద్రం

## అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం సరైనది కాదు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి పురందేశ్వరి

**ఒంగోలు, ప్రభాతవార్త :** టాలివుడ్ సినీ హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 చిత్రం విడుదల నేపథ్యంలో థియేటర్‌లో సినిమా చూసేందుకు వెళ్లిన అల్లుఅర్జున్‌పై జరిగిన ఘటన గురించి బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం ఒంగోలులోని ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈ కేసులో మిగిలిన వారిని అరెస్టు చేయకుండా అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. అల్లుఅర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈనెల 13వ తేదీన అరెస్టు చేశారని అన్నారు. పుష్ప-2 సినిమా చూసేందుకు వచ్చిన అల్లు అర్జున్ చుట్టు జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళా మృతి చెందిందని, ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో పెద్ద కలకలం రేపిందన్నారు. ఇప్పటి వరకు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారని అన్నారు. అందులో సంధ్య థియేటర్ యజమాని, మేనేజర్, సెక్యూరిటీ మేనేజర్ కూడా ఉన్నారని అన్నారు. పోలీసులు ఈ ముగ్గురిని రిమాండ్‌కు పంపించారని అన్నారు. ఈ ఘటనపై పోలీసు దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఇక జమిలి ఎన్నికల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన విషయాన్ని గురించి పేర్కొన్నారు. బిల్లును జెపిసికి రిఫర్ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ బిల్లును పరిశీలించేందుకు జెపిసి ఏర్పాటైందని, పార్టీలు, ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. జమిలి ఎన్నికల సరవణ బిల్లును లోకసభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్, మేఘవాల్ ప్రవేశపెట్టారని అన్నారు. ఈ బిల్లుపై చర్చ జరుగుతుందని, సమగ్ర సమీక్షకు జేపీసీ వర్గ బిల్లును పంపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అర్జున్‌రామ్, మేఘవాల్ చెప్పారన్నారు. ఇదే సమయంలో పార్లమెంటులో బిల్లుకు అనుకూలంగా 229 ఓట్లు, వ్యతిరేకంగా 179 ఓట్లు వచ్చాయన్నారు. ఈ ఎలక్ట్రానిక్‌ఓటింగ్ మొత్తం పార్లమెంటు భవనంలో నిర్వహించారని పురందేశ్వరి తెలిపారు.

# ఎబివికి భారీ ఊరట

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్రాంత ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర రావుకు ఎపి ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక అభియోగాలతో ఏబీవీ సస్పెన్షన్లు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. నిఘా విభాగాధిపతిగా పని చేసిన సమయంలో ఏరోస్టాట్, యూఏవీ భద్రత పరికరాల కొనుగోలు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆయనపై వైసీపీ ప్రభుత్వం అభియోగాలు మోపింది. అయితే కూటమి సర్కార్ విచారణలో వెంకటేశ్వరరావుపై మోపిన అభియోగాల్లో వాస్తవం లేదని నిర్ధారణ కావడంతో ఆయనపై తదుపరి చర్యలు ఉపసంహరించుకుంది. దీంతో ఆయన పదవీ విరమణ తర్వాత లభించే ప్రయోజనాలు అన్నీ యథాతథంగా పొందే అవకాశం ఏర్పడింది. భద్రత పరికరాల కొను గోలులో అక్రమాలకు పాల్పడ్డారంటూ 2020 డిసెంబర్ నెలలో వెంకటేశ్వరరావును నాటి వైసీపీ సర్కార్ అభి యోగాలు నమోదు చేసింది. వాటిపై విచారణ అధికారిని నియమించింది. మొత్తం మూడు అభియోగాల్లో రెండు నిరూపిత మైనట్లు పేర్కొని ఆయనపై చర్యలకు కేంద్ర హోంశాఖకు లేఖ రాసింది. ఇంక్రిమెంట్లు నిలుపుదల చేసేలా అప్పట్లో కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు ఇవ్వగా, ఆయన్ను సర్వీసు నుంచి తొలగించాలంటూ వైసీపీ సర్కార్ లేఖ రాసింది. అయితే కేంద్రంనుంచి దానిపై ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఈ క్రమంలో ఏబీ వెంకటేశ్వరరావు హైకోర్టు, సుప్రీం కోర్టు, క్యాట్‌లో న్యాయపోరాటం చేయడంతో ఆయన పదవీ విరమణకు ఒక రోజు ముందు వైసీపీ ప్రభుత్వం ఆయనను ప్రింటింగ్ స్టేషనరీ విభాగం డీజీగా నియమించింది. దీంతో ఈఏడాది మేనెలలో ఆ బాధ్యతలు చేపట్టిన రోజే పదవీ విరమణ చేశారు.

# కేబినెట్ భేటీ

>> ఆర్‌టిసిలో ఉచిత బస్సు ప్రయాణం, పోలవరం, రాజధాని అమరావతి పనులు, తల్లికి వందనం, నూతన సిఎస్ గురించి చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 957873
2nd Prize Rs.7000/- 75839
3rd Prize Rs.3500/-
08216 09628 11841 23860 42224
46832 54399 55342 71143 89539
4th Prize Rs.200/-
0546 1825 1959 3092 4209
4978 5846 6585 7612 9697
5th Prize Rs.100/-
1771 2633 3693 3759 4591
4607 4865 6691 8688 9181
6th Prize Rs.50/-
0059 2060 3607 5186 6443 8345
0121 2221 3631 5208 6492 8366
0219 2243 3830 5346 6638 8400
0234 2352 3835 5370 6874 8625
0327 2360 3905 5408 6901 9024
0360 2510 4193 5606 7023 9158
0423 2729 4195 5801 7214 9489
0431 2784 4477 5868 7323 9623
0614 2793 4534 5954 7382 9688
0641 2829 4538 6020 7408 9771
0837 2834 4544 6038 7448 9838
0913 2982 4597 6052 7707 9872
0922 2989 4707 6105 7789 9878
1355 2998 4717 6288 7834 9923
1461 3052 4836 6299 7931 9958
1971 3209 5008 6352 8172
2005 3396 5051 6407 8300

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 388509
2nd Prize Rs.7000/- 28001
3rd Prize Rs.3500/-
03142 03652 19591 25568 36374
39651 41244 44051 66379 82515
4th Prize Rs.200/-
0640 3623 3899 5982 6401
6434 6581 7547 9609 9652
5th Prize Rs.100/-
1990 2597 2839 3194 4946
5109 5111 8533 9304 9450
6th Prize Rs.50/-
0065 2118 3467 4702 6864 8285
0176 2219 3540 4713 6899 8347
0401 2264 3615 4810 7061 8658
0525 2352 3805 4925 7083 8980
0597 2442 3861 4932 7127 9033
0705 2456 3896 4983 7265 9168
0799 2499 3904 5450 7356 9281
0881 2512 3991 5456 7363 9343
1017 2564 3997 5618 7412 9414
1043 2630 4019 6037 7414 9431
1045 2711 4168 6067 7464 9565
1191 2757 4169 6265 7484 9589
1475 3043 4223 6491 7548 9684
1510 3046 4485 6521 7602 9901
1918 3163 4502 6665 7616 9954
2068 3370 4620 6751 7778
2106 3431 4665 6792 7792

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 638919
2nd Prize Rs.7000/- 06511
3rd Prize Rs.3500/-
01924 22348 23828 26320 28480
33220 40103 46144 47084 71045
4th Prize Rs.200/-
0239 3449 3967 6181 6788
6844 7055 7261 7438 8432
5th Prize Rs.100/-
0234 4638 6715 6873 7441
7869 8101 8485 9072 9238
6th Prize Rs.50/-
0001 1772 3712 4773 6808 8464
0046 1832 3722 4947 6958 8491
0095 2112 3789 5089 7203 8492
0126 2135 3794 5309 7368 8493
0146 2324 3797 5323 7400 8619
0414 2360 3939 5388 7523 8758
0470 2472 3959 5483 7619 8868
0621 2496 4082 5551 7685 8882
0627 2594 4113 6019 7686 8932
0658 2648 4268 6117 7906 9197
0784 2693 4277 6118 7942 9199
0804 2796 4361 6145 7949 9414
1027 3253 4521 6241 7959 9769
1147 3269 4560 6302 8035 9792
1240 3533 4561 6491 8375 9907
1363 3551 4627 6503 8410
1506 3682 4738 6541 8449

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 473378
2nd Prize Rs.7000/- 09261
3rd Prize Rs.3500/-
04260 22394 37123 41788 56471
62095 68231 70787 74086 84996
4th Prize Rs.200/-
1250 2444 2493 2676 4284
5402 6018 6899 7774 8896
5th Prize Rs.100/-
0428 1043 1432 1817 2962
3311 4335 6579 7823 9125
6th Prize Rs.50/-
0001 1199 2775 3853 6945 8485
0016 1239 2788 3854 7028 8723
0065 1411 2790 4098 7088 8779
0396 1630 2892 4119 7124 8800
0434 1747 2903 4207 7188 8847
0464 1789 3030 4325 7461 8928
0542 1815 3048 4518 7584 8970
0573 1846 3103 4844 7600 8974
0652 2052 3297 4904 7656 9069
0688 2110 3354 4910 7786 9131
0760 2160 3437 5550 7816 9165
0765 2203 3527 6045 7820 9270
0797 2308 3601 6116 7905 9402
1053 2397 3633 6433 7944 9513
1079 2448 3721 6693 8070 9515
1087 2531 3730 6731 8090
1171 2655 3767 6906 8189

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 187261
2nd Prize Rs.7000/- 71888
3rd Prize Rs.3500/-
20091 28466 40985 45754 62166
63695 65524 71925 86319 98957
4th Prize Rs.200/-
0978 2355 2769 7406 7539
7727 7729 8178 8259 8337
5th Prize Rs.100/-
1429 1768 3279 4177 6602
7685 7782 9235 9443 9814
6th Prize Rs.50/-
0151 2267 3260 4751 6038 8319
0181 2273 3310 4898 6290 8470
0280 2434 3342 4962 6342 8540
0296 2448 3400 4963 6383 8625
0316 2489 3435 4998 6481 8719
0750 2506 3477 5089 6931 8802
0752 2525 3507 5281 7024 8835
0764 2532 3603 5380 7286 8874
0845 2553 3696 5504 7767 9006
0979 2698 3930 5521 7800 9166
1113 2712 4094 5538 7930 9310
1752 2723 4145 5598 7976 9397
1846 2749 4323 5661 7985 9422
1848 3096 4366 5695 7999 9694
1937 3143 4398 5708 8019 9766
2009 3223 4469 5789 8036
2119 3240 4722 5960 8112

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 359146
2nd Prize Rs.7000/- 70387
3rd Prize Rs.3500/-
00194 17162 31040 31430 38836
50385 65210 68765 92113 96993
4th Prize Rs.200/-
0099 2803 3157 3204 4061
4379 5923 6640 7718 8891
5th Prize Rs.100/-
0149 1327 1449 1483 2812
2989 3421 7200 8262 8541
6th Prize Rs.50/-
0109 1723 3910 5452 7441 9147
0174 1734 4295 5652 7468 9207
0199 2033 4342 5815 7587 9240
0207 2094 4352 5857 7645 9309
0212 2130 4380 6052 7650 9332
0440 2303 4424 6215 7817 9341
0491 2341 4556 6222 8133 9344
0589 2693 4640 6248 8252 9438
0594 2707 4673 6481 8299 9465
0694 2719 4738 6485 8381 9641
0856 3020 4868 6500 8543 9678
0999 3027 4951 6532 8548 9708
1064 3041 4958 6700 8592 9918
1230 3153 5270 6708 8867 9962
1257 3252 5272 6814 8964 9971
1272 3576 5306 7023 9122
1616 3827 5356 7126 9140

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 664542
2nd Prize Rs.7000/- 92472
3rd Prize Rs.3500/-
20585 26669 29198 45792 46996
49231 53138 67291 67610 94277
4th Prize Rs.200/-
0759 1592 2485 2723 3685
3974 5185 8881 9432 9619
5th Prize Rs.100/-
0245 3758 3971 5499 6832
7439 7677 7838 9368 9699
6th Prize Rs.50/-
0049 1499 3712 5562 6692 8173
0068 1583 3756 5588 6728 8442
0082 1731 4007 5628 6857 8738
0114 2014 4274 5762 6873 9240
0279 2037 4331 5966 6905 9330
0432 2147 4375 5990 6914 9407
0521 2565 4423 6052 7007 9571
0570 2590 4462 6222 7146 9613
0691 2651 4512 6233 7179 9711
0708 2815 4853 6249 7340 9726
0714 2868 4861 6348 7440 9769
0823 3012 4934 6431 7528 9861
0891 3048 5122 6488 7580 9864
0932 3602 5206 6521 7825 9882
1045 3687 5334 6572 7878 9902
1140 3702 5393 6608 7943
1285 3705 5444 6659 7981

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 133708
2nd Prize Rs.7000/- 95051
3rd Prize Rs.3500/-
15000 28320 35188 39881 40762
48653 60671 68268 87343 98369
4th Prize Rs.200/-
0478 1169 1623 2846 3194
3980 4469 6307 7450 7589
5th Prize Rs.100/-
0084 0282 2312 3047 5534
5560 7075 8484 9044 9920
6th Prize Rs.50/-
0066 1347 3606 5364 7069 8804
0090 1649 3775 5384 7135 9194
0144 1691 3846 5478 7187 9235
0342 1756 3916 5673 7222 9265
0399 1992 3940 5686 7365 9268
0587 2031 4032 5840 7663 9435
0777 2053 4063 5886 7723 9459
0780 2078 4073 5888 7807 9529
0797 2111 4162 5901 7949 9641
0860 2436 4380 5973 7957 9659
0866 2665 4597 5998 8000 9670
0872 3019 4832 6198 8010 9675
0957 3175 4861 6403 8623 9793
1156 3364 4890 6455 8625 9817
1168 3386 5017 6820 8718 9818
1265 3409 5278 6907 8730
1298 3489 5314 6930 8768

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 928172
2nd Prize Rs.7000/- 45249
3rd Prize Rs.3500/-
03931 14578 23617 23730 29733
32443 35049 42439 88160 88967
4th Prize Rs.200/-
0717 3326 3696 4479 5533
7722 7803 8075 8400 9735
5th Prize Rs.100/-
0123 4794 5879 5951 6028
7034 7600 8910 9184 9937
6th Prize Rs.50/-
0006 0946 2645 4122 6363 8481
0256 0958 2897 4235 6364 8531
0416 0960 2950 4242 6388 8580
0447 1246 2986 4259 6475 8802
0480 1346 3012 4438 6525 9417
0518 1651 3033 4471 6949 9422
0521 1691 3414 4616 7050 9563
0574 1795 3440 4642 7093 9588
0582 1874 3625 4761 7270 9749
0609 1984 3657 4947 7284 9755
0613 1986 3828 5115 7595 9792
0616 2057 3921 5313 7793 9856
0669 2315 3958 5444 7815 9918
0687 2339 3980 5572 8065 9960
0737 2504 4091 5636 8151 9978
0868 2520 4096 5794 8425
0930 2591 4102 6358 8461

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 543473
2nd Prize Rs.7000/- 52629
3rd Prize Rs.3500/-
01863 07403 33419 48718 54370
72211 73387 76461 77204 87967
4th Prize Rs.200/-
1731 2213 4533 4962 5399
6729 7183 9100 9157 9250
5th Prize Rs.100/-
0029 1717 2724 3441 5769
7047 7587 7771 8560 8704
6th Prize Rs.50/-
0099 1453 3643 5757 7241 8333
0221 1718 3670 5851 7284 8369
0255 2055 3709 5980 7365 8405
0298 2115 3995 5990 7393 8467
0476 2393 4127 6048 7498 8493
0522 2426 4131 6108 7510 8562
0586 2454 4132 6361 7576 8596
0749 2519 4212 6426 7642 8696
0806 2859 4223 6536 7738 8711
0942 2945 4437 6665 7760 8793
0973 3138 4445 6808 7932 8855
0974 3219 5061 6835 7959 9204
1176 3352 5090 6942 8059 9249
1267 3446 5124 7006 8113 9342
1277 3519 5333 7121 8246 9362
1329 3562 5592 7162 8300
1410 3568 5734 7190 8313

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 583619
2nd Prize Rs.7000/- 72471
3rd Prize Rs.3500/-
15278 15521 26295 37126 37682
48534 59258 61161 61607 94229
4th Prize Rs.200/-
0556 1784 1843 5734 6637
6775 6961 7191 8434 9795
5th Prize Rs.100/-
0725 0780 1714 5099 5892
6025 6741 6955 8837 9469
6th Prize Rs.50/-
0038 1729 3816 5411 7222 8551
0056 1896 3991 5424 7335 8587
0201 1997 4048 5682 7401 8630
0293 2265 4152 5973 7459 8798
0521 2329 4244 6011 7497 8922
0527 2473 4271 6012 7568 8945
0529 2790 4284 6015 7654 8953
0545 2856 4331 6030 7698 8967
0606 3125 4478 6033 7710 9067
0667 3156 4873 6360 7783 9144
0866 3169 5039 6418 7860 9220
1084 3428 5052 6497 8210 9407
1106 3452 5084 6544 8224 9493
1109 3640 5267 6682 8258 9841
1298 3707 5270 6994 8392 9870
1571 3751 5288 7100 8414
1627 3786 5354 7139 8538

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 836882
2nd Prize Rs.7000/- 93950
3rd Prize Rs.3500/-
14757 25443 36196 47393 58352
69508 71152 82684 82921 93494
4th Prize Rs.200/-
1311 3153 3506 4359 4883
5096 6599 7491 7716 9637
5th Prize Rs.100/-
0187 1134 2165 4611 6100
7502 7896 8620 8920 9074
6th Prize Rs.50/-
0048 1561 3107 4349 6037 7655
0122 1684 3165 4393 6107 7704
0264 1864 3288 4405 6118 7713
0354 2010 3346 4460 6186 7742
0502 2023 3371 4552 6353 7844
0596 2190 3387 4569 6406 8109
0750 2245 3524 4640 6603 8582
0823 2297 3639 4828 6854 8804
0892 2381 3831 5339 6866 9002
0944 2412 3833 5434 7018 9042
1038 2415 3861 5507 7064 9154
1178 2449 4014 5521 7167 9455
1182 2577 4127 5577 7322 9667
1290 2626 4136 5727 7348 9709
1299 2720 4235 5833 7385 9888
1387 2936 4241 5990 7507
1426 3084 4343 6023 7600

## వైఎస్సార్సీ సీనియర్ నేత పేర్ని నాని, ఆయన కొడుకు పేర్ని కిట్టుకు పోలీసుల నోటీసులు



**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి, వైఎస్సార్సీ సీనియర్ నేత పేర్ని నాని, ఆయన కొడుకు పేర్ని కిట్టు నిందితులుగా ఉన్న జేఎస్ గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం కేసులో దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఇవాళ (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల లోగా స్టేషన్‌కు రావాలంటూ కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయం నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందించేందుకు ఇంటికి వెళ్లగా... ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పోలీసులు తలుపులకు అంటించారు.
నిజానిజాలను చెప్పాలని నోటీసుల్లో పోలీసులు కోరారు. అందుబాటులో ఉన్న రికార్డులను అంది వ్వాలని పేర్కొన్నారు. కాగా ఈ కేసులో పేర్ని నాని భార్య జయసుధ, ఆమె వ్యక్తిగత కార్యదర్శి మానస తేజ కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో మానస తేజను ఏ2 ముద్దాయిగా చేర్చారు. పరారీలో ఉన్న మానస తేజ కోసం గాలిస్తున్నారు. కాగా, జేఎస్ గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం ఘటనలో ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులుగా పేర్ని నాని భార్య జయసుధ, ఆమె వ్యక్తిగత కార్యదర్శి మానస తేజ ఉన్నారు. కేసు దర్యాప్తునకు సహకరించాలని పోలీసులు నోటీసుల్లో కోరారు. మధ్యాహ్నం 2గంటల్లోపు స్టేషన్‌కు వచ్చి వాస్తవ విషయాలు చెప్పాలని, అందుబాటులో ఉన్న రికార్డులు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొ న్నారు. మరోపక్క ఈ కేసులో నిందితులుగా నాని సతీమణి జయసుధ ఉన్నారు. పీఏ మానస తేజ కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మానస తేజ కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిచి పోలీసులు విచారిస్తున్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపుపై 27న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

## పార్టీ కేంద్ర కార్యాలయంలో 'వైఎస్సార్సీ పోరుబాట' పోస్టర్ ఆవిష్కరణ

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు మెడలు వంచి విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు ఉద్యమిస్తామని వైకాంగ్రెస్ పార్టీ నేతలు వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్నది చంద్రబాబు పాలన కాదు. చంద్రబాదుడు పాలన అంటూ ఏద్దేవా చేసారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు మీడియా సమావేశంలో ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆరోపణలు చేసారు.రాష్ట్రంలో జరుగుతున్నది చంద్రబాబు పాలన కాదని... చంద్రబాదుడు పాలన అని వైకాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడ్డారు. విద్యుత్ చార్జీలపెంపు ద్వారా రాష్ట్ర ప్రజలపై ఏకంగా రూ.15,485 కోట్లు భారాన్ని మోపడం దుర్మార్గమని అన్నారు. దీనికి నిరసనగా వైయస్ఆర్ సిపి అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వైయస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు మేరుగు నాగార్జున, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఆ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు పాలనను ఎండగట్టారు.మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రజలకు అనేక హామీలు ఇచ్చాడు. దీనిలో భాగంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల పెంపుదల ఉండదు అని ప్రజలను నమ్మించాడు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారంను ప్రజలపై మోపుతున్నాడు. గతంలోనూ విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలను అనేక కష్టాలకు గురి చేసిన చరిత్ర చంద్రబాబుకు ఉంది. ఆనాడు విద్యుత్ చార్జీలతో నలిగిపోతున్న ప్రజలకు, రైతులకు అండగా స్వర్గీయ వైయస్ఆర్ పెద్ద ఎత్తున ఉద్యమించారు. చంద్రబాబు ఆ ఉద్యమాన్ని కర్కశంగా అణిచివేసేందుకు ఏకంగా రైతులపై పోలీసులతో కాల్పులు చేయించి, రక్తపాతానికి కారణమయ్యాడు. వైఎస్సార్సీ ఈనెల 27న తలపెట్టిన నిరసన కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపడంతోపాటు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని కోరుతున్నాం.మాజీ మంత్రి మేరుగునాగార్జున మాట్లాడుతూ ప్రజలపై చంద్రబాదుడు కార్యక్రమాన్ని వైఎస్సార్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడమే కాదు, వారి కష్టాలను కూడా చంద్రబాబు పట్టించుకోవడం లేదు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోయి, కొనేవారు లేక మద్దతుధర లభించక అల్లాడుతున్న రైతులకు అండగా వైయస్ జగన్ చేసిన ఆందోళనలతో ప్రభుత్వం కళ్ళు తెరిచింది. ఇప్పుడు కూడా పెద్ద ఎత్తున విద్యుత్ చార్జీలను పెంచడం, గతంలో వైయస్ జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్‌కు మంగళం పాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు సరైన గుణపాఠం నేర్పుతామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి సా.5.08
ఉత్తర ఉ.9.08
వర్జ్యం : సా.6.38-8.26
దు.మ.12.37-1.21,
2) మ.2.50-3.34
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు కాస్త ఊరటను కలిగిస్తాయి. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం.

**వృషభం:** వనులలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**మిథునం:** ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబంలో శుభకార్య ప్రస్తావన వుంటుంది.

**కర్కాటకం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** ఆలోచనలకు కార్యరూపాన్ని ఇచ్చి నూతన వ్యాపారాలను ప్రారంభించే సూచనలు ఉన్నాయి.

**కన్య :** నిష్కారణమైన అసూయా ద్వేషాలు బాధిస్తాయి. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి.

**తుల :** భూములకు సంబంధించిన అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఆర్థిక పరిస్థితి లాభిస్తుంది.

**వృశ్చికం:** ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లాభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు.

**ధనుస్సు:** వ్యవసాయదారులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగ యత్నాలు సాగిస్తారు.

**మకరం:** సాంకేతిక పరిశోధనా రంగాల వారికి అప్రయత్న కార్యసిద్ధి. కాంట్రాక్టులు కైవసం చేసుకుంటారు.

**కుంభం:** వృత్తి, ఉద్యోగాలపరంగా చెప్పుకోదగిన మార్పులు గోచరించడం లేదు. ప్రయాణాలు.

**మీనం :** గాడి తప్పుతున్నాయని భావించిన వ్యవహారాలను క్రమ పద్ధతిలో నడిపించడానికి కృషి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

23-12Pg3exHMNWJQE.qxd:23-12Pg3exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1



# ఒక్క రాకెట్ ప్రయోగం..24 పరిశోధనలు

### పిఎస్ఎల్వి-సి60 ద్వారా ఇస్రో సంచలనం

### 30వ తేదీ రాత్రి 9.48 గంటలకు ప్రయోగం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 22 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 30న ప్రయోగించనున్న పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా ఏకంగా 24 పరిశోధనలకు ఇస్రో సిద్ధమవుతోంది. ఒక్క రాకెట్ ద్వారా వంద ఉపగ్రహాలను గతంలో పంపించిన ఇస్రో ప్రస్తుతం రాకెట్‌లోని నాలుగవ దశతో విభిన్న పరిశోధనలకు శ్రీకారం చుడుతోంది. ఏకంగా 24 పరిశోధనలు ఈ పిఎస్-4 ద్వారా రాబట్టడానికి ఇస్రో కొన్ని ఉపకరణాలను ప్రవేశపెట్టనున్నట్లు ఆదివారం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా స్పేడెక్స్ ఉపగ్రహాలు కక్ష్యలోకి పంపిస్తున్నారు. వీటి ద్వారా ఇస్రోకు విలువైన సమాచారంతో పాటు భవిష్యత్‌లో జరిగే స్పేస్ స్టేషన్ నిర్మాణంలో కొన్ని పరిశోధనలను ఆశిస్తున్నారు. ఈ స్పేడెక్స్‌తో పాటు రాకెట్‌లోని నాలుగవ దశలో విభిన్న పరిశోధనలను చేపట్టడానికి ఇస్రో సిద్ధమైంది. ఇందులో 14 ఉపకరణాలు ఇస్రోవి కాగా, మరో 10 ఉపకరణాలు దేశంలోని వివిధ ప్రైవేటు స్టార్టప్ కంపెనీలు, విశ్వవిద్యాలయాల వారివి కావడం విశేషం. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్వి) ద్వారా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారంచుడుతూనే ఉన్నారు. శాస్త్రవేత్తలు ప్రస్తుతం షార్ నుంచి ప్రయోగిస్తున్న 99వ రాకెట్ పిఎస్ఎల్వి-సి60 ద్వారా కూడా ఇటువంటి కొత్త పరిశోధనలను లక్ష్యంగా చేసుకున్నారు. నాలుగవ దశను పిఒఇఎంగా పేర్కొంటూ ఇప్పటికే కొన్ని రాకెట్ల ద్వారా అంతరిక్ష సమాచారాలు సేకరించారు. ప్రస్తుతం ఏకంగా 24 పరిశోధనలు చేపట్టడం, ఇస్రో తాను అభివృద్ధి చేసుకున్న సాంకేతిక పరిజ్ఞానానికి నిదర్శనంగా పలువురు అంటున్నారు.



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్వి-సి60 రాకెట్

**30న రాకెట్ ప్రయోగం:** షార్ నుంచి ఈ నెల 30న రాత్రి 9.48 గంటలకు పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ప్రయోగం జరపాలని ప్రస్తుతానికి సమయం కేటాయించినట్లు తెలిసింది. అయితే రాకెట్ ప్రయోగానికి రెండురోజులు ముందు సమయం నిర్ధారణ చేసే అవకాశం ఉంది. షార్‌లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ఇప్పటికే పిఎస్ఎల్వి అనుసంధాన భవనంలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రయోగ వేదిక మీదికి రాకెట్‌ను చేర్చారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ప్రయోగానికి రెండు రోజులు ముందే షార్‌ను చేరుకొని అంతరిక్ష ప్రయోగాలపై సీనియర్ శాస్త్రవేత్తలతో సమావేశం కానున్నట్లు తెలిసింది. ఆయన ఆధ్వర్యంలోనే ఈ రాకెట్ ప్రయోగం జరగనుంది. పైగా, జనవరి 23న సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి భారత ప్రతిష్టాత్మక 100వ రాకెట్ జిఎస్ఎల్వి-ఎఫ్15 ప్రయోగించనున్నారు. ఆ ఏర్పాట్లు, అందుకు సంబంధించి వచ్చే అతి ముఖ్య నాయకుల పర్యటనల గురించి సైతం సోమనాథ్ షార్‌లో సమీక్షించే అవకాశం ఉంది.

# తిరుమల సమాచారం

## ఇతర ఆలయాలకు ఆదర్శంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి

### విజన్-2047 లక్ష్యాల అమలుకు తొలి అడుగులు

### చాట్ జిపిటి తరహాలో వాయిస్ ఆధారిత టిటిడి చాట్‌బాట్

### హెచ్‌డిపిపి కార్యక్రమాలపై ఆడిట్

### టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను దేశంలోని ఇతర ఆలయాలకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే లక్ష్యంగా నిర్దేశించిన స్వర్ణాంధ్ర విజన్ -2047కు అనుగుణంగా తిరుమల విజన్ -2047 కోసం ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నారు. తిరుమలను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయనున్న అంశాలపై టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో మీడియాప్రతినిధులకు వివరించారు. తిరుమలకు ఉన్న అలిపిరి ,శ్రీవారిమెట్టు నడకమార్గాలు మరింత అభివృద్ధి చేయడం, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్‌పార్కింగ్, నూతన లింకురోడ్డుల నిర్మాణం, సబ్‌వేల నిర్మాణం, రామ్‌భగీచ, బాలాజీ బస్టాండ్‌ల పునర్నిర్మాణం కార్యాచరణ ప్రణాళికలు తెలిపారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు, మెరుగైన వసతి కల్పన, మౌళిక సదుపాయాలు కల్పించడం ప్రధానమన్నారు. చాట్ జిపిటి తరహాలో వాయిస్ ఆధారిత టిటిడి చాట్‌బాట్ అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. గత ఆరునెలల్లో తిరుమలలో అనేక మార్పులు తీసుకువచ్చినట్లు ఇఒ శ్యామలరావు తెలిపారు. భక్తులకు మరింత నాణ్యతగా అన్నప్రసాదాలు, లడ్డూలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎన్‌డిడిబి విరాళంగా ఇచ్చిన 70లక్షల రూపాయలు పరికరాలతో టిటిడి సొంతంగా కల్తీపరీక్షల ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు ఇఒ తెలిపారు. తిరుమలలో సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి చక్కటి సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. తిరుమలలో క్యూలైన్ల నిర్వహణ, క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సమయం వేచి వుండకుండా అదనపు ఇఒ వెంకయ్యచౌదరి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఇఒ తెలిపారు. 45 అతిధిగృహాలకు త్వరలోనే ఆధ్యాత్మిక పేర్లు ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. 2019 తుడ మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా తిరుమల జోనల్ ప్లాన్‌ను తయారుచేయడం జరిగిందని వివరించారు. 2017 సంవత్సరం సమాచారం ఆధారంగా తయారుచేసిన ప్రతిపాదనలను ఆధునీకరించడం జరిగిందన్నారు. సుమారు 18 ప్రాజెక్టులకు ప్రణాళికల కోసం చేసేందుకు 9సంపూర్ణ నివేదికలను తయారు చేస్తు న్నామని ఇఒ,అదనపు ఇఒ స్పష్టం చేశారు.

**విజన్ 2047 లక్ష్యాలు:** తిరుమల నడకమార్గాల అభివృద్ధి, మెరుగైన పార్కింగ్ ,నూతన లింకు రోడ్డుల నిర్మాణం,బస్టాండ్‌ల అభివృద్ధి

రోజువారీగా వస్తున్న లక్షమందికిపైగా భక్తులకు వసతి కోసం అలిపిరి వద్ద 40 ఎకరాల్లో బేస్ క్యాంపు ఏర్పాటు, ఆద్మాత్మికత ప్రతిబింబించేలా తిరుమలలో భవనాల రూపకల్పన

టిటిడిలో ఉన్న 31మంది హిందూయేతర ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు పంపడం, విఆర్ఎస్ ఇవ్వాలని బోర్డు నిర్ణయం మేరకు చర్యలు

తిరుమలలో రోడ్డు ఆక్రమణచేస్తూ వ్యాపారులు, దుకాణాదారులు ,అనధికార హాకరుదారులపై కఠిన చర్యలు

ఆకాశగంగ,పాపవినాశనమ్ ప్రాంతాల మరింత అభివృద్ధి

ఇప్పటివరకు టిటిడి డిపిపి చేపట్టిన కార్యక్రమాలపై ఆడిట్ నిర్వహించి,మరింత మెరుగ్గా కార్యక్రమాలు

సాంకేతిక పరిజ్ఞానంతో భక్తులకు నిర్ణీత సమయంలో దర్శనం,వసతి అందించేలా చర్యలు చేపట్టడం,

టిటిడి ఆధ్వర్యంలో ఉన్న 61 ఆలయాలను ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవి, పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం

### గండికోట నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు కోసం ప్రభుత్వం దృష్టికి: రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

**జమ్మలమడుగు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రాష్ట్రాన్ని సస్యశ్యామలం, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం కొండాపురం మండలం గండికోట ప్రాజెక్టును జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి, జలవనరఉల శాఖాధికారులతో కలిసి రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగకక నిర్వీర్యం చేశారని, అన్ని రంగాలను అభివృద్ధి చేయక ముఖ్యంగా నీటి పారుదల శాఖను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. ఏపీ రాష్ట్ర విభజన జరిగిన పరిస్థితుల్లో ఆ రోజు 2014లో వ్యవసాయ క్రమమైన రాష్ట్రం అనేటటువంటి ఉద్దేశంతో ఇరిగేషన్ శాఖకు అత్యంత ప్రాధాన్యత 2014-19లో సీఎం నారా చంద్రబాబునాయుడు ఆ రోజు ఇచ్చిన పరిస్థితి మీ అందరికీ తెలుసన్నారు. మరి అటువంటలి స్థితి నుంచి 2019-24 గత ఐదు సంవత్సరాల పరిపాలన ఏపీలో ఉన్న దానిలో ఇరిగేషన్ కూడా మనందరికీ తెలుసన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టి ప్రతి ఆఖరి ఎకరా వరకు తీసుకెళ్లాలని, తాగునీరును అందించాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 95 శాతం రిజర్వాయర్లను నీటితో నింపడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని చెరువులను నీటితో నింపడం జరుగుతుందన్నారు. వాటర్ మేనేజ్‌మెంట్ ఫర్ఫెక్ట్‌గా చేయడం వల్లనే జిల్లాలో ఉన్న 250 చెరువులను నీటితో నింపడం సాధ్యమైందన్నారు. గండికోట నిర్వాసితులకు సంబంధించి నష్టపరిహారాలు, ఆర్అండ్ఆర్ తదితరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందని రతనాల సీమగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోయిందని, ప్రస్తుతం సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గండికోట నిర్వాసితులకు సంబంధించి ప్రభుత్వంతో చర్చలు జరిపి నష్టపరిహారాలను అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం గండికోట నిర్వాసితుల నుంచి రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అర్జీలు స్వీకరించి తమ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. తొలుత మంత్రి గండికోట ప్రాజెక్టును సందర్శించి జలవనరుల శాఖాధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సీఈ శ్రీనివాసులు, ఎస్ఈలు మల్లికార్జునరెడ్డి, వెంకటరామయ్య, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం గండికోట ప్రాజెక్టు వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

# పోలీసులు మెళకువలు నేర్చుకోవాలి : సిపి రాజశేఖరబాబు

### గంజాయి సమూలంగా నిర్మూలించాలంటే పోలీస్, ఎపిపిల పాత్ర కీలకం: రవికృష్ణ

### మాదకద్రవ్యాల నిరోధక చట్టంలో ప్రతి ప్రాసిక్యూటర్‌కు అవగాహన ఉండాలన్న 'బైరా'

**విజయవాడ క్రైం,డిసెంబరు 22,ప్రభాతవార్త:** గంజాయిని సమూలంగా నిర్మూలించడానికి పోలీసు అధికారుల దర్యాప్తు సక్రమంగా జరగడానికి విధి విధానాలను దర్యాప్తు ప్రక్రియ సరైన దిశలో వెళ్ళడానికి ఈ శిక్షణ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి సమూల నిర్మూలన కోసం,గంజాయి అక్రమంగా తరలించిన, కలిగి ఉన్న,విక్రయించిన నిందితులకు శిక్షలు పడటానికి సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని హెచ్‌ఒడి బిల్డింగ్ నందు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయనతో పాటు ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ ఎకె రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు అందరూ కూడ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకొని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల ద్వారా మెలుకువలు నేర్చుకొని మరింత సమర్ధవతంగా పనిచేయాలని పోలీసు అధికారులను కోరారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ గంజాయి సమూలంగా నిర్మూలన అనేది విజయవంతంగా జరగాలంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్,పోలీస్ అధికారుల పాత్ర కీలకంగా ఉందని, వీరిద్దరూ సమన్వయంతో కలిసికట్టుగా సాక్షా ్యలను కోర్టులో హాజ రుపరిస్తేనే గంజాయి కేసుల్లో శిక్షలు పడతాయని పేర్కొన్నారు. ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ ఏకె రవికృష్ణ మాట్లాడుతూ గంజాయి నిర్మూలన సమూలంగా జరగాలంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్,పోలీసు అధికారుల పాత్ర కీలకమన్నారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిరోధక చట్టంపై ప్రతి ప్రాసిక్యూటర్‌కు సమగ్ర అవగాహన ఉండా లని, కోర్టులో నిందితులకు కఠిన శిక్షలు పడాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ఉన్న అందరు పబ్లిక్ ప్రాసి క్యూటర్లకు అవగాహన కల్గించేందుకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 50 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు భౌతికంగాను,350 మంది ఆన్‌లైన్ ద్వారా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రతి ప్రాసిక్యూటర్‌కి మాదక ద్రవ్యాల నిరోధక చట్టంలో సమర్ధవంతంగా పని చేసేటట్లు నేటితో శిక్షణనివ్వడం పూర్తయ్యిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రాసిక్యూటర్‌లు పోలీసు అధికారులకు,దర్యాప్తు సమయంలో తగిన సలహాలు,సూచనలు వారి కోరిక మేరకు ఇచ్చి,న్యాయస్థానంలో సమర్థవంతంగా ప్రాసిక్యూషన్‌ను నిర్వహించి,నిందితులకు కఠిన శిక్షలు పడేటట్లు చేసి,నేర నిరోధానికి తగిన కృషి చేయాలని ఉద్బోటించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసుల్లో ఏ విధంగా విచారణ చేయాలని, చార్జిషీట్ వేసే విధానం, కోర్టులో సాక్షులను ఏ విధంగా ప్రవేశపెట్టిలి, సమర్థవంతమైన కేసుల దర్యాప్తు కోసం చేయాల్సిన అన్నివిషయాలపై కూలంకషంగా చర్చించి అనుమానాలను నివృత్తిచేశారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్‌ప్రాసిక్యూటర్స్ అసిస్టెంట్ ప్రాసి క్యూటర్స్,పోలీసుఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపి రాజశేఖరబాబు, తదితరులు



## భక్తులకు సకాలంలో వసతి సమాచారం

### 42 ఉప విచారణ కార్యాలయాల ఆధునీకరణ

**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు సకాలంలో వసతి సమాచారం, గదులు పొందడం, ఖాళీచేయడం వంటి సమాచారం ఎప్పటికప్పుడు అందించేందుకు వీలుగా ఉప విచారణ కార్యాలయాలు దోహదపడుతాయి. ఇందుకోసం తిరుమలలో 42 ఉప విచారణ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు ,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఆదివారం తిరుమలలో అత్యాధునికంగా ఆధునీకరించిన జిఎన్‌సి ఉప విచారణ కార్యాలయాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ,అదనపు ఇఒ మాట్లాడుతూ గదుల కరెంట్ బుకింగ్‌లో కేంద్రీయ విచారణ కార్యాలయంపై అధికబారం పడుతుండటంతో గదుల కేటాయింపు ప్రక్రియను వికేంద్రీకరించినట్లు చెప్పారు. ఉప విచారణ కార్యాలయాల వద్ద గదులు పొందడం,ఖాళీచేయడం సులభతర మవుతుందని తెలిపారు. సామాన్యభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ పాల్గొన్నారు.

## తరిగొండ లక్ష్మీనరసింహస్వామికి బంగారు కిరీటం విరాళం

**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుమందంగా ఉన్న అన్నమయ్యజిల్లా వాల్మీకిపురం సమీపంలోని తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం బంగారు కిరీటం విరాళంగా ఇచ్చారు. చెన్నైకి చెందిన వసంతలక్ష్మి, ఆమె కుమార్తె మాధవి, అల్లుడు మనోహర్ 27లక్షలు రూపాయలు విలువైన 341 గ్రాముల బంగారు కిరీటాన్ని స్వామికి కానుకగా సమర్పించారు. ఆలయ సూపరింటెండెంట్ మునిబాలకుమార్, ఆలయ ఇన్‌స్పెక్టర్ డి.కృష్ణమూర్తి, అసిస్టెంట్‌నాగరాజు, ఆలయ అర్చకులు గోపాలభట్టార్, కృష్ణప్రసాద్ భట్టార్ అనిల్ కుమార్ విరాళాన్ని అందుకున్నారు. అనంతరం దాతకు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవాణి ట్రస్ట్ పేరు మార్పుపై రేపు బోర్డులో కీలక చర్చ

**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం మరింత దగ్గరగా చేసుకునేందుకు వీలుగా నిర్వహిస్తున్న శ్రీవాణిట్రస్ట్ పేరును మార్పుచేసేందుకు టిటిడి తాజా బోర్డు నిర్ణయించిన విషయం విదితమే. గత నెల 18న తిరుమలలో బోర్డు ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నేతృత్వంలో జరిగిన బోర్డు సమావేశంలోనే శ్రీవాణిట్రస్ట్ పేరును మార్చాలని నిర్ణయించారు. అయితే శ్రీవాణి ట్రస్ట్ పేరును మార్పుచేస్తే కేంద్ర ప్రభుత్వానికి 40శాతం జిఎస్‌టి పన్ను రూపంలో చెల్లించాల్సి వస్తుందని టిటిడి చార్టెట్ అకౌంటెంట్లు నివేదిక ఇచ్చినట్లు సమాచారం. దీనిపై మంగళవారం జరిగే బోర్డు రెండవ సమావేశంలో ముందుకు వెళ్ళేందుకు కార్యాచరణ రూపొందించి చర్చించినున్నట్లు తెలుస్తోంది.

### మాధవరం కాటుమాయకుంట అటవీ ప్రాంతంలో

# తుపాకుల తూటాల కలకలం

### ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ, సిఐలు

**రాయచోటి,డిసెంబరు 22 ప్రభాతవార్త:** రాయచోటి మండలం మాధవరం కాటిమాయకుంట గ్రామాల మధ్యన ఉన్న అటవీ ప్రాం తంలో తుపాకి తూటాలు పూసలు,, చిక్కు వెంట్రుకల వ్యాపా రుల కడుపుల్లో దూసుకపోయాయి. సల్ల రమణ(30), నీలకంఠ హనుమంతు(45)లు ఈ తూటాల భారీనా పడ్డారు. తుటాలకు దెబ్బతిన్న నీలకంఠ హనుమంతు కడప ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ మృతి చెందగా, సల్ల రమణ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. సంబేపల్లి మండల కేంద్రంలో గుడారాలలో నివాసం ఉంటూ ఊరూరా తిరు గుతూ పూసలు అమ్ముకో వడం, చిక్కు వెంట్రు కలు సేకరించడం, డబ్బా రేకులతో తయారు చేసిన వస్తువులను విక్రయించుకోవడం వారి వృత్తిగా జీవనం సాగిస్తున్నారు. అలాగే వీరికి 40 మేకలు ఉన్నాయి. స్థానికంగా మేకలకు మేత లేకపోవడంతో రాయచోటి రూరల్ పరిధిలో ఉన్న కాటిమయకుంట గ్రామ సమీపంలో కుటుంబంలోని కొంతమంది సభ్యులతో కలిసి గుడారాలు వేసుకుని గ్రామాలలో తిరుగుతూ చిన్న వ్యాపారం, భిక్షాటన చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆది వారం తెల్లవారు జామున ఐదు గంటల ప్రాంతంలో సమీపంలో ఉన్న మాధవరం గ్రామం పరిధిలో మద్దిలకుంట గ్రామానికి ప్రయాణమయ్యారు. ఈ ప్రయా ణంలో రెండు గ్రామాల మధ్య కొంత అటవీ ప్రాంతం ఉంది. అటవీ ప్రాంతం మధ్యన వెళుతున్న వీరిద్దరిపై గుర్తుతెలియని వ్యక్తులు కొంతమంది తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పులను రమణకు రెండు భాగాలలో, హనుమంతుకు పొట్ట భాగంలో తుపాకీ తూటాలు దూసుకుపోయాయి. తూటాలకు గాయాలు పాలైన వారిద్దరూ గట్టిగా కేకలు వేస్తూ గుడారాల వద్దకు పరుగులు తీశారు. గుడారాలలో ఉన్న వారి కుటుంబ సభ్యులు విషయాన్ని గుర్తించి వారి ఇద్దరిని చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు గాయపడ్డ ఇద్దరిని పరిశీలించి ప్రాథమిక చికిత్సను అందించారు. ఇద్దరి కడుపులో తూటాలు ఉన్నాయన్న సమాచారంతో మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. కడప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హనుమంతు మృతి చెందగా, రమణకు చికిత్సను అందిస్తున్నారు. జరిగిన సంఘటనపై బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయచోటి అర్బన్ సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్, సీఐ చంద్రశేఖర్ తమ సిబ్బంది, జాగిలాలతో సంఘటన జరిగిన అటవీ ప్రాంత ప్రదేశాన్ని ఆదివారం ఉదయం పరిశీలించారు. రెండు బృందాలుగా ఏర్పడి జరిగిన సంఘటన పైన గాలింపు చర్యలు చేపట్టారు. తుపాకులతో కాల్చినవారు అడవి జంతువుల కోసం వచ్చారా, లేక మరేదైనా కుట్ర కోణం దాగి ఉందా అన్న అనుమానాల పైన కూడా విచారణ సాగిస్తున్నట్లు డీఎస్పీ వివరించారు.



బాధిత కుటుంబసభ్యులను విచారిస్తున్న పోలీసు అధికారులు

## ఆప్కాబ్, డిసిసిబిల్లో పర్సన్ ఇన్‌ఛార్జుల పాలన పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ (ఆప్కాబ్)లో ప్రత్యేక అధికారి (పర్సన్ ఇన్‌ఛార్జి) పాలన మరో ఆరు నెలలు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2025 జనవరి 18 నుంచి జులై 17 వరకూ పర్సన్ ఇన్‌ఛార్జి పాలన పొడిగించినట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి)ల్లో పర్సన్ ఇన్‌ఛార్జి పాలనను కూడా ప్రభుత్వం పొడిగించింది. ఇందుకు స్పెషల్ సిఎస్ శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. కృష్ణా, ప్రకాశం, కడప, చిత్తూరు, నెల్లూరు, గుంటూరు, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కర్నూలు, విశాఖపట్నం, విజయనగరం, అనంతపురం మొత్తం 13 జిల్లాల్లో ఉన్న డిసిసిబిల పర్సన్ ఇన్‌ఛార్జుల పాలనను ఎన్నికలు నిర్వహించి కొత్త పాలక వర్గాలు బాధ్యతలు చేపట్టే వరకూ పొడిగిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జనవరి 1 సెలవుగా ప్రకటించాలి

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎక్కువ మంది జనవరి 1న దేవాలయాలు, చర్చిలకు వెళ్తారని అందుకు ఆ రోజును పబ్లిక్ హాలిడేగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి కోరారు. బదులుగా ఫిబ్రవరి రెండో శనివారాన్ని పనిదినంగాపెట్టాలని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వార్త

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణుకువతో మెలగాలి.

-ఎమర్సన్

# అమెరికాను వీడిన షట్‌డౌన్ గ్రహణం!

వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేముందు దేశంలో తక్షణ అవసరాల కోసం వెచ్చించే అత్యవసర బడ్జెట్ బిల్లును ఆమోదించడంలో విఫలం కావడం వల్ల అమెరికా మరోసారి షట్‌డౌన్ పరిస్థితులను ఎదుర్కొంది. అయితే స్పీకర్ చొరవ వల్లనోఏమోకానీ ఎకాఏకీన బిల్లు ఆమోదంపొంది తక్షణ చెల్లింపులకు అవకాశం కలగడంతో ఈసారి షట్‌డౌన్ ముప్పు నుంచి అగ్రరాజ్యం బయటపడింది. నిజానికి షట్‌డౌన్ అంటూ జరిగితేవారానికి ఆరు బిలియన్ డాలర్లవరకూ అమెరికాకు ఆర్థికభారం పెరుగుతుంది. ఉద్యోగులు ఇళ్లకు వెళ్లాలి.పార్కులు, ఇతర వినోదరంగ సంస్థలు అన్నీ మూతపడతాయి.అత్యవసరం కాని శాఖల కార్యకలాపాలు నిలిచిపోతాయి. కేవలంరక్షణ రంగం, పౌరజీవనానికి సంబంధించిన శాఖలు మాత్రమే పనిచేస్తాయి. స్పీకర్ మైక్‌జాన్సన్ ప్రవేశపెట్టిన కొత్త ప్రణాళికకు ప్రతినిధుల సభనుంచి ఎట్టకేలకు ఆమోదం లభించింది. కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రస్తావించిన డిమాండ్లన్నీ కూడా ఈబిల్లు నుంచి తొలగించారు. ట్రంప్ ప్రకటించిన డోజ్ విభాగం రెండులక్షల కోట్లడాలర్లవ్యయాలను తగ్గించాలని వీటన్నింటినీ అనవసర వ్యయాలుగానే చూపించడంతో ఆ బిల్లును ప్రతినిధుల సభ తీవ్రంగా వ్యతిరేకించింది. 20వ తేదీతో గడువు ముగిసిపోవడంతో ఇక షట్‌డౌన్ తథ్యమని అందరూ భావించారు. అయితే స్పీకర్ చాకచక్యం వ్యూహాత్మక వైఖరితో కొందరు రిపబ్లికన్లు కూడా ఈ బిల్లుకు మద్దతుపలికి అమెరికాను షట్‌డౌన్ గండం నుంచి గట్టెక్కించారు. ప్రతినిధుల సభ ఆమోదించిన బిల్లును సెనేట్‌లో డెమొక్రాట్ల ప్రాబల్యమే ఎక్కువ ఉన్నందున సులువుగా ఆమోదం పొందుతుంది. తద్వారా అత్యవసర విధులకు జీతాల చెల్లింపులు వంటి వాటికి నిధులు సమకూర్చేందుకు వీలు కలుగుతుంది. బైడెన్ సర్కారు ప్రతిపాదించిన బిల్లును ముందు ట్రంప్ తిరస్కరించారు. సమాఖ్య ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు కేటాయింపుతోపాటు వివిధ ఆర్థిక బాధ్యతల కోసం ఈ బిల్లులో రెండేళ్లపాటు రుణాలపై పరిమితులు ఎత్తివేయాలన్నారు. దీనితో ట్రంప్ ప్రతిపాదనను చేర్చి స్పీకర్ ప్రవేశపెట్టిన కొత్త బిల్లును మెజార్టీ సభ్యులు తిరస్కరించారు. 38మంది రిపబ్లికన్ సభ్యులు సైతం ఈ బిల్లును వ్యతిరేకించారు. ఒకదశలో షట్‌డౌన్ వస్తే అధి కార మార్పిడికి సైతం విఘాతం కలుగుతుందని అందరూ భయపడ్డారు. దీనితో ట్రంప్ సైతం కొంత వెనక్కి తగ్గి బిల్లు పట్ల సానుకూలత ప్రదర్శించారు. ట్రంప్ చేసిన డిమాండ్లు తొలగించి ఆర్థిక కార్యకలాపాలకు నిధులు, విపత్తు సహకారం వంటి అంశాలతో కొత్త ప్యాకేజి బిల్లు ను గడువు చివరి రోజు స్పీకర్ ప్రవేశపెట్టి ఆమోదం సాధించారు. 336-34 మంది సభ్యుల మద్దతుతో ప్రతినిధుల సభ ఆమోదించింది. మెజార్టీ రిపబ్లికన్లు ఈ బిల్లుకు ఆమోదం తెలపడంతో ఇక సెనేట్‌లో కూడా ఈ బిల్లు ఆమోదానికి వస్తుంది. గతంలో కూడా ట్రంప్ హయాంలోనే సుమారు 35 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. కొత్త బడ్జెట్ వచ్చేలోపు జీతాలు ఇతరత్రా ప్రభుత్వ ఖర్చులకు గాను ప్రతిపాదించిన బిల్లును ఉభయ సభలు ఆమోదించాల్సి ఉంటుంది. ఈక్రమంలోనే రాజకీయాలు కూడా పెరుగుతాయి. కొన్ని బిల్లులను వ్యతిరేకించడం, అనవసర ఖర్చులు వద్దంటూ మరికొందరు ఇలా పెండింగ్‌లోకి వెళ్లే ముప్పును తెచ్చి పెడతారు. అలాంటి పరిస్థితుల్లో అనివార్యంగా షట్‌డౌన్ ప్రకటించాల్సి ఉం టుంది. అసలు అమెరికాకు షట్‌డౌన్లు కొత్తేమీ కాదు. 1981లోనే రెండుసార్లు షట్‌డౌన్ వచ్చింది. అత్యధికంగా 2018 డిసెంబరులో 35రోజులు 2013 సెప్టెంబరులో 16 రోజులు, 1995 డిసెంబరులో 21రోజులు అమెరికా ఆర్థిక వ్యవస్థ మొత్తం షట్‌డౌన్‌కు వెళ్లింది.మొత్తంగాచూస్తే 1981 నుంచి ఇప్పటివరకూ 18 సార్లు షట్‌డౌన్‌లోకి అగ్రరాజ్యం వెళ్లిమళ్లీ బయటపడింది. అత్యవసరంగా వయోజన సంక్షేమం, రక్షణరంగ వ్యయంతోపాటు సరిహద్దు భద్రత, ప్రయాణసేవలు, మెడికేర్ వంటివాటికి మాత్రమే వీటి నుంచి మినహాయింపు ఉంటుంది. మిగిలి నవన్నీ మూతపడతాయి. షట్‌డౌన్ ఎక్కువ రోజులు కొన సాగినట్లయితే 6.7కోట్లమంది సామాజిక భద్రత ప్రయోజ నాలు పొందుతున్న సీనియర్ సిటిజన్లకు ఆర్థికసాయం అందకుండాపోతుంది. ప్రభుత్వ పరంగా అన్ని లావాదేవీలు బంద్ అవుతాయి. ఇందుకోసమే మెజార్టీ ఉన్న పార్టీప్రతి నిధుల సభలో వయోజన సంక్షేమం, హెల్త్‌కేర్‌లకు మినహాయింపునిస్తుంటుంది. షట్‌డౌన్ అంటూ ప్రకటిస్తేఆహార తనిఖీలు, పర్యావరణ పరిరక్షణ,అమెరికా ఎఫ్‌డిఎవంటివి కూడా స్తంభనకు గురవుతాయి. ఉద్యోగుల జీతాలు నిలిచిపోతాయి. అత్యవసరం కాని వ్యవస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఇంటికి వెళ్లిపోతారు. వారందరికీ జీతాలు షట్‌డౌన్ సమస్య నుంచి బయటపడిన తర్వాతనే అందిస్తారు. కనీసం మొత్తంగా చూస్తే అధికారం చేపట్టేముందే డోలాయమాన ఆర్థిక పరిస్థితి ఎదురుకాకుండా ట్రంప్ ఆధ్వర్యంలోని రిపబ్లికన్లు కూడా కొంత వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో అగ్ర రాజ్యానికి షట్‌డౌన్ సమస్య తప్పింది. అసలు ఈ వారం ముగింపుతోనే గడువు ముగిసిపోతుంది. ఇరు పక్షాలు దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని మంకుపట్టు వీడకుండా పోవడంతో హేతుబద్ధం చేసిన ప్రతిపాదనలతో కూడిన బిల్లును స్పీకర్ తీసుకురావడం వల్ల మెజార్టీ సభ్యులు ఆమోదం తెలిపి షట్‌డౌన్ గండం తప్పించారు. భవిష్యత్తులో కూడా అత్యవసర నిధుల వెచ్చింపునకు సంబంధించిన బిల్లులు ఆమోదం పొందని పక్షంలో మళ్లీ షట్‌డౌన్ రాదని కూడా కచ్చితంగా చెప్పలేం. అయితే ఆ దిశగా ఈసారి వాణిజ్యవేత్తలతో ఏర్పాటు చేసిన 'డోజ్' సంస్థ ట్రంప్‌ను గట్టెక్కించవచ్చనే ఆశిద్దాం.

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.



మార్షల్

మాట్లాడటానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లినీ

## ప్రజావాక్కు



### ఎందుకీ విమర్శలు?

తెలంగాణ రాష్ట్రాన్నిపాలించమని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు.వారు ఇచ్చిన అవకాశాన్ని రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్‌పార్టీ సద్వినియోగపరుచుకోవాలని ప్రయత్నిస్తోంది.అధికారంలోకి వచ్చినయేడాదిలోనే ఎన్నో పథకాలను ప్రజలకు అందించి వారికి మేలు చేసింది. ముందు ముందు మరెన్నో పథకాలను ప్రవేశ పెడతానని రాష్ట్రాన్నిఅభివృద్ధి పథంతో నడిపిస్తాననిరేవంత్‌రెడ్డి చెబుతున్నారు. అందుకోసం ఎంతో కష్టపడుతున్నారు. అయితే ప్రజల తిరస్కారానికి గురైనపార్టీల వారు ఓర్వలేక పోతున్నారు. అధికారంలోకి రాలేకపోవడంతో రేవంత్ పనితీరు వారిని నిలువనీయడంలేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గవర్నమెంట్ హాస్పిటల్‌లలో చికిత్స పొందుతున్న రోగుల పట్ల ప్రత్యేకమైన దృష్టి సారించి మెరుగైన వైద్యం అందించాలి. శీతాకాలంలో చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది. దీంతో రోగులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. కావునా ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస వసతులు కల్పిస్తూ రోగుల సహాయకులకు చూడాలని వచ్చే బంధు,మిత్రులు,ఆత్మీయుల వారికిసేద తీరడానికి అదనపు షెడ్లు, త్రాగు నీరు, మూత్ర శాలలు వంటివి ఏర్పాటు చేసి ఆస్పత్రులుఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండేలాప్రభుత్వం చర్యలుతీసుకోవాలి.ప్రభుత్వఆస్పత్రుల అభివృద్ధికైకృషి చేయాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ఉపాధి కల్పించాలి

ఆర్థిక సర్వే చెపుతున్న అసలు నిజం ఏమిటంటే పని లేని గ్రామీణ ప్రజలకి ఉపాధి హామీ ఒక గొప్ప చేర్పును ఇస్తుంది.తెలంగాణ రాష్ట్రపు మొదటిప్రభుత్వంలో గొర్రెల పంపిణీ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి హామీని కల్పించాల్సిన అవసరం ఉన్న ఆ దిశగా ప్రయత్నం సాగలేదు. అయితే గొర్రెల పంపిణీ ద్వారా ఇతోధికంగా అభివృద్ధి సాధ్యం అయిన ఆదిశగా అడుగులు వేయడంలో రైతులు కు అవగాహన కల్పించడం ముఖ్యం. గోపాలం కార్యక్రమం ద్వారా ఆ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ చేపట్టాలి.

-భారత అవినాష్, జనగామ

### పోలీసు శాఖ పని తీరు మెరుగుపడాలి!

రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అనేక అక్రమాలకు, అరాచకాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లో పోలీసులు ఉదాసీనంగా ఉన్నారు.రాష్ట్ర హైకోర్టు పోలీసుల వైఫల్యాన్ని ఎత్తి చూపుతుండటం పాలకుల చేతకాని తనానికి అద్దం పడుతుంది? తప్పులు చేసిన వాళ్ల ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు అన్న ధీమాలో ఉన్నారు. ఈక్రమంలో ప్రభుత్వం అప్రతిష్ట పాలు అవుతున్న వైనాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలి. లేకుంటే ప్రజా విశ్వాసం కోల్పోవడం ఖాయం!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

### రక్తదానం పై అవగాహన అవసరం

సకాలంలో రక్తం అందక చనిపోతున్నవారు ఎందరో వున్నారు. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది. రోడ్డు ప్రమాద బాధితులు, కాలిన గాయాలు, రక్తహీనత,తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, రక్త క్యాన్సర్లు వివిధరకాల శస్త్రచికిత్స,వైద్య,ప్రసూతి అత్యవసర పరిస్థితులకు చికిత్సచేయడానికి రక్తంఅవసరం. అయినప్పటికీ, రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నేడు దేశంలో నెలకొన్నాయి. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరోకరికి ప్రాణదానం చేసినవారవుతారు.

- సి.హెచ్. ప్రతాప్, కోటివీధి, శ్రీకాకుళం

### ట్రాఫిక్ సమస్యలను అధిగమించాలి

చాలాఏళ్ల కిందట ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి తార్నాక కూడలి వద్ద ఒక సన్న ఫ్లైఓవర్ కట్టింది. ఇది మెట్టుగూడా నుండి హబ్సిగూడ వెళ్లే బళ్లు కూడలి దగ్గర ఆగకుండా వెళ్లడానికి అవకాశం వుంది. దీని వల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లాలాపేట వెళ్లే బళ్లు ఫ్లైఓవర్ కిందనుంచి నేరుగా వెళ్ళచ్చు. కానీ ఈ బళ్ళని తిన్నగా వెళ్లనివ్వట్లేదు. ఉస్మానియా నుంచి లలాపేట వెళ్ళే బళ్లు మెట్టుగూడ వైపు వెళ్లి మెట్రో స్టేషన్ తరువాత గీ టర్న్ తీసుకుని తిరిగి కూడలి వద్దకు వచ్చి లాలపేట వెళ్ళాలి. దీనితో టర్నింగ్ పాయింట్ వద్ద ట్రాఫిక్ జామ్‌తోపాటు పెట్రోల్ వృధా అవుతుంది.

-నరసింహ, లాలాపేట

మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# ప్రజల కోసమేకదా పోలీసులు

**డెబ్భై సంవత్సరాల తర్వాత కూడా మన పోలీసు వ్యవస్థలో నిర్మాణాత్మక సంస్కరణలు తేలేకపోయాం ఎవరిని తప్పుపట్టగలం. ఒకే ఒక సూత్రం పోలీసు చట్టానికి బాధ్యుడు అని ప్రభుత్వాలు ఎందుకు చెప్పలేకపోతున్నాయి. పోలీసులు పారదర్శకతతో, నిజాయితీతో ప్రజల అవసరాల పట్ల సానుభూతితో మెలగాలని ఎందుకు చెప్పలేకపోతున్నాం. క్రమశిక్షణ మాటల్లో కాదు చేతల్లో చూపాలి అని ఎందుకు నిర్దేశించలేకపోతున్నాం. పాలకులు పోలీసులను చట్టాల అమలు కోసం నేర పరిశోధనల కోసం, శాంతి భద్రతల నిర్వహణ కోసం వినియోగించుకోవాలి. స్టేటస్ సింబల్‌గా గన్‌మన్‌గా వాడుకోవడానికి కాదు. పాలకులే కాదు పోలీసులూ వారి విధి నిర్వహణలో నిమగ్నులయితే ప్రజలు సంతోషిస్తారు.**



రావులపాటి సీతారాంరావు

ప్రాథమిక విధులను పోలీసులు ఎన్నడూ విస్మరించకూడదు. సినిమాలలో అసహజంగా, అసంబద్ధంగా పోలీసులు హీరోయిజం ప్రదర్శిస్తే ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు.విధి నిర్వహణ వారి నిజ జీవితంలో అలా ఉండదు. చికాకుతో కూడిన నిర్లక్ష్యంతోనే విధిగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. విధులు అలాంటివికాబట్టి! అలసట,చిరాకుతనం లేకుండా ఏవ్యక్తీ తలకుమించిన భారాన్ని ఎత్తలేడు. పోలీసూ అంతే. కానీ వేరే ఉద్యోగి చిరాకును, అలసటనూ వ్యక్తపరిచినా ఎవరూ పెద్దగా ఏమీ అనుకోరు.పోలీసు వారు నోసలు చిట్లిస్తే ఎదుటి వ్యక్తి కనుబొమ్మలు అనుకోకుండానే పైకి వెళ్తాయి. పోలీసు తప్పు చేయకూడదని సమాజం అభిప్రాయపడుతుంది, అభిలషిస్తుంది. చట్టం అమలు చేసే బాధ్యత రాజ్యాంగం పోలీసులకు ఇచ్చింది కాబట్టి తమ్ముడు తనవాడైనా ధర్మం తప్పితే పోలీసువాడు వృత్తిధర్మంచేయక తప్పదు. సమాజం భూతద్దంతో పోలీసును చూడకతప్పదు. కాలంతోపాటు సమాజపరంగా ఇతర ఉద్యోగస్తులకు చిన్నపాటి నియమ నిబంధనలు, నిర్లక్ష్యం వెసులుబాటును కొంతవరకు కలిగిస్తాయి. ఇతర ఉద్యోగస్తుల పట్ల వాటిని ప్రజలు పట్టించుకోకపోవడానికి కారణం ప్రత్యక్షంగా నష్టం కనపడేటట్లు జరగకపోవడం వల్ల సమిష్టి నష్టం. వ్యక్తి నష్టం కొలబద్దలుగా తీసుకున్నప్పుడు ఇతర ఉద్యోగాలలో వ్యక్తి నష్టం జరుగుతే ప్రజలు ఊరుకోరు. సమిష్టి నష్టం తెలిసేసరికి కాలం గడిచిపోతుంది. అదే పోలీసు వల్ల వ్యక్తి నష్టం సమిష్టి నష్టం రెండూ క్షమించరాని నేరాలుగా సమాజం భావిస్తుంది. అందులో తప్పులేదు. ప్రజలు అభిమానాన్ని గౌరవాన్ని పోలీసులు ఎన్ని గిమ్మిక్కులు చేసినా పొందటం కష్టం. నిజానికి ఇతర దేశాల్లో పోలీసులను గౌరవిస్తారు. అందుకు కారణం వారు చట్టాన్ని పాటించడానికి అలవాటుపడ్డారు. మనదేశంలో అలాంటి అభిప్రాయానికి రాకపోవడానికి కారణాలు అనేకం. బ్రిటిష్ వారు కావాలనే పోలీసులను క్రూరంగా ఉండేట్లు తర్ఫీదు ఇచ్చారని కుంటిసాకు చెప్పుకోవటం యిహ చెల్లదు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా పోలీసు వ్యవస్థ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే లాగానే ఉండటానికి కారణం ఒక విధంగా మన రాష్ట్రాల, కేంద్ర ప్రభుత్వాలని చెప్పకతప్పదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసులలో మార్పును, పైకి ఎన్ని మాటలు చెప్పినా కోరుకోవటం లేదేమో అన్న అనుమానం మేధావులకూ ప్రజాస్వామ్య వాదులకూ కలగటం ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల పాత్రనే ప్రజాస్వామ్యంలో పోషించాలి. అంతేకాని కర్రపెత్తనం ఎం.ఎల్.ఏగా ఎన్నుకోబడ్డ నాకు ఉందని ప్రతిఎమ్మెల్యే భావిస్తూ పోలీసు స్టేషన్లల్లో కూర్చొని శాంతి భద్రతలు పదిలంగా ఉంటాయని కాలర్లు ఎత్తటం సాగిస్తే వారు ప్రజాప్రతినిధుల ముసుగులోంచి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా రూపాంతరం చెందినట్లే. రాజ్యాంగం ఎవరు ఏం చేయాలో, ప్రజాస్వామ్య గమనం ఏమిటో స్పష్టంగా లిఖిత రూపంలో పెట్టినప్పుడు సొంత రాజ్యాంగాలను అమలు చేసుకుంటాం అని తాపత్రయపడటం అవివేకం. పోలీసులు ఈ మధ్య కాలంలో రాజ్యాంగాన్ని, చట్టాలను బూటు కాళ్ల కిందపడేసి ఎంత ఘోరంగా దుర్నీతిపరులయ్యారో ఇప్పటికే చాలాసార్లు చర్చించడం జరిగింది. ఆ అంశం కాదు ఇప్పుడు విశ్లేషిస్తున్నది. అసలు సిసలు పోలీసు ఈ విధంగా ఉంటే ప్రజాస్వామ్యం దేశంలో మూడు పువ్వులు ఆరు ఫలాలుగా నిలద్రొక్కుకుంటుందని ఈ విధంగా ఉంటే ఏవిధంగా ఉండాలో అర్థమయ్యేటట్లు సులభంగా చెప్పటానికే ప్రయత్నం. పోలీ



సులు మొదట మర్యాద నేర్చుకోవాలి! మర్యాద రామన్నలుగా ఉండాలని కాదు. మర్యాద మాటల్లో, చేతల్లో చూపించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆ చిన్నపాటి కోరికను తీర్చలేరా? రెండు ఉదాహరణలు ఈ సందర్భంగా చెప్పుకోక తప్పదు. చాలా సంవత్సరాల కిందట ప్రజాప్రతినిధులు రూపాంతరం చెందని రోజుల్లో ఒక పోలీసు అధికారి అధికార నివాసానికి వస్తానని కబురు చేయడంతో ఆ అధికారి కంగుతిన్నాడు. అంతకుముందే మంత్రిగా వచ్చిన ఆ ప్రజాప్రతినిధిని వసతి గృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని తను ఇంటికి తిరిగి రాగానే ఈ పిలుపేమిటా అని కొంచెం కలవరపడిన మాట నిజమే! మంత్రిగారికి ప్రొటోకాల్‌పరంగా (ప్రొటోకాల్ గొడవలు అప్పట్లో ఉండకపోయేవి) ఏమైనా లోపాలు జరిగాయా అని ఆలోచిస్తున్న తరుణంలో ఆయన వచ్చారు. చిన్నపటి అతిథి సత్కారాలు చేసిన అధికారి 'సార్! మీరు కబురు పంపుతే నేనే వచ్చే వాడినిగా! అయినా అర్థగంట కిందటే మిమ్మల్ని కలిసాను కదా! అప్పుడైనా ఏదైనా విషయం ఉంటే చెపుతే సరిపోయేదిగా! మా ఇంటికి మీరు రావటం నాకు గర్వకారణం. కానీ ఇంత శ్రమ ఎందుకు తీసుకున్నారు సార్! అని అడిగాడు. మంత్రిగారు అధికారి ఇచ్చిన చల్లటి మజ్జిగ సేవిస్తూ ఏంలేదండి! అప్పుడు వసతి గృహానికి మీరు వచ్చినప్పుడు నేను మంత్రిని, మీరు అధికారి! అది అఫిషియల్! ఇప్పుడు నేను మీ ఆఫీస్ కమ్ రెసిడెన్సుకు వచ్చింది మంత్రిగా కాదు. పిటిషనర్‌గా! నా స్వవిషయం పిటిషన్ రూపంలో మీకు దఖలు చేయడానికి వచ్చాను. అది అక్కడ ఇస్తే హోదాను ప్రదర్శించిమీతో పని చేయించుకోవడం అవుతుంది. ఇక్కడ పిటిషనర్‌హోదాలో ఇస్తే నా విన్నపం న్యాయ సమ్మతం అయితే చేస్తారు లేకపోతే లేదు! అదీ సంగతి అని హుందాగా అసలు విషయాన్ని చెప్పారు. మంత్రిగా ఉన్నా ఆయన ప్రజాస్వామ్య రక్షకుడిగా చూపిన మార్గదర్శకత్వం ఆ అధికారి రిటైర్ అయ్యేంతవరకూ మరిచిపోలేదు. ప్రజాప్రతినిధులు ఆ రోజుల్లో ఆ విధంగా ఉండేవారని చెప్పేందుకే ఈ ఘటన ఉదహరించటం. ఒక జిల్లాకు ఆ రోజుల్లో హోంమంత్రిగారు పర్యటన నిమిత్తం వచ్చారు. జిల్లా యస్.పి గారితో మాట్లాడుతూ రేపు క్రైం మీటింగ్ పిలవండి. నేను జిల్లా అధికారులతో కూర్చొని క్రయిం రెవ్యూ చేస్తాను అని అధికార స్వరంతో చెప్పారు. రెండు నిముషాలు నిశ్శబ్దంగా ఉన్న తర్వాత ఆ ఎస్.పి సుతిమెత్తగా మంత్రి గారికి చెప్పారు. 'సార్! మీ అభిప్రాయం నాకు అర్థం అయింది. జిల్లాలో నేర పరిస్థితి తెలుసుకోవాలనుకోవటాన్ని నేను జిల్లా యస్.పిగా స్వాగతిస్తున్నాను. కానీ మీరు క్రయిం మీటింగ్ అన్నారు. ఆ మీటింగ్ జిల్లా అధికారిగా నేను పెట్టాల్సిన ప్రక్రియ, మీరు శాఖకు మంత్రులు. పోలీసుపరంగా నిర్ణయాలు తీసుకొని పాలసీలు ప్రభుత్వపరంగా రూపొందించుకొని మాకు అందచేయండి. అమలు చేయకపోతే జిల్లా ఎస్.పిగా నా మీద చర్య తీసుకోండి. నా కింది అధికారులు ప్రభుత్వ పాలసీలు అమలు చేయకపోతే వారిపై చర్య తీసుకోవడం నా విధి, బాధ్యత. జిల్లాకు సంబంధించిన శాంతి భద్రతలు నేరాల విషయంలో మీకు నేను ఒక రిపోర్టు తయారు చేసి తీసుకొని వచ్చాను. దయచేసి అదిచూసి నాకు ఆదేశాలుఇవ్వండి అని సున్నితంగా చెప్పటంతో కొత్తగా మంత్రి అయినఆయన సహృదయంతో పరిస్థితీ, పరిధి అర్థం చేసుకున్నారు. మన దేశ పోలీసు అధికారుల బృందం లండన్ పర్యటనలో ఉన్నప్పుడు అక్కడి పోలీసుల ప్రవర్తన,నియమావళి చూసి ఆశ్చర్యపడిన ఆ బృందంలోని ఒక అధికారి 'మీరు ఇంత పటిష్టమైన వ్యవస్థ నియమించుకొని పని చేస్తున్నారు. మాదేశాన్ని పాలించినప్పుడు అంత దరిద్ర వ్యవస్థ మాకు ఎందుకు అంటగట్టారు' అని అడిగారు. బ్రిటిష్ పోలీసు వ్యవస్థ గురించి చెప్తున్న అధికారి ఒక్క క్షణం తర్వాత ఇప్పుడు ఎవరు మార్చుకోవద్దంటున్నారు? మీరేగా దేశాన్ని పాలిస్తున్నది' అని సుతిమెత్తగా సూటిగా అడిగాడు.ఇండియన్ పోలీసు బృందానికి జవాబు కరువయింది. డెబ్భై సంవత్సరాల తర్వాత కూడా మన పోలీసు వ్యవస్థలో నిర్మాణాత్మక సంస్కరణలు తేలేకపోయాం ఎవరిని తప్పుపట్టగలం. ఒకే ఒక సూత్రం పోలీసు చట్టానికి బాధ్యుడు అని ప్రభుత్వాలు ఎందుకు చెప్పలేకపోతున్నాయి. పోలీసులు పారదర్శకతతో, నిజాయితీతో ప్రజల అవసరాల పట్ల సానుభూతితో మెలగాలని ఎందుకు చెప్పలేకపోతున్నాం. క్రమశిక్షణ మాటల్లో కాదు చేతల్లో చూపాలి అని ఎందుకు నిర్దేశించలేకపోతున్నాం. పాలకులు పోలీసులను చట్టాల అమలు కోసం నేర పరిశోధనల కోసం, శాంతి భద్రతల నిర్వహణ కోసం వినియోగించుకోవాలి. స్టేటస్ సింబల్‌గా గన్‌మన్‌గా వాడుకోవడానికి కాదు. పాలకులే కాదు పోలీసులూ వారి విధి నిర్వహణలో నిమగ్నులయితే ప్రజలు సంతోషిస్తారు. ●

# వాతావరణంలో మార్పు మానవాళికి పెనుశాపం

బుగ్గన మధుసూదనరెడ్డి

ఏదేమి కాల కర్మమో గాని,ప్రతికూల పరిస్థితులో గాని ఇదివరకటి చలికాలాలు మనల్ని గజగజ వణికించేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి, చలికాలాలు మనుషులను వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరుచెమటలు పట్టిస్తున్నాయి అనేమాట సత్యదూరం కాదు. ఈ దెబ్బకు చలికాలంలో స్వెటర్లు,మఫ్లర్లు,శాలువాలు అమ్మే దుకాణాలు సైతం గిరాకీల్లేక వెలవెలబోతున్నాయి అంటే పరిస్థితులు ఎలా తయారు అయ్యాయో మనం ఇట్టే ఊహించుకోవొచ్చు. ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలితీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది.ఒక విధంగా చెప్పాలంటే ఇలాంటి ప్రతికూల వాతావరణ గందరగోళ పరిస్థితులు ఏర్పడటానికి గల ప్రధాన కారణాలను గురించి ఒక్కసారి మనం విశ్లేషించాల్సివస్తే జనాభా పెరుగుదల,పారిశ్రామిక విప్లవంఫలితంగా అడవుల నరికివేత, వ్యవసాయంతోసహా రకరకాల అవసరాల కోసం పశుపోషణ పెరుగుదల,మోటారు వాహనాల ఉత్పత్తి వినియోగం పెరగడం, పెట్రోఉత్పత్తుల్లో పెరుగుదల,ఇలా వీటన్నింటి ఫలితంగానే వాతావరణలో కర్బాన ఉద్గారాల పెరుగుదల భూతాపాన్ని గణనీయంగా పెంచుతున్నాయి. అదేవిధంగా వెచ్చని చలికాలం వరుసగా వస్తుంటే వ్యవసాయానికి చాలా తీవ్ర స్థాయిలో కూడా నష్టాలు తప్పవు. పంట దిగుబడుల్లో దాదాపు 25శాతం పైగా నష్టంవాటిల్లే అవకాశాలుంటాయని బ్రిటన్‌కు చెందిన జాన్ ఇనిస్‌సెంటర్ శాస్త్రవేత్తలు తమ పరిశోధనల్లో తేల్చిచెప్పారు.ఎందుకంటే ప్రతికూల వాతావరణం మూలాన పొలాల్లో నాటినమొక్కలు చురుకుదనాన్ని కోల్పోతాయి. ఫలితంగా వ్యవసాయ పంటలదిగుబడి చేతికి రావాల్సిన కాలం పెరుగుతుంది. పంటలకు చీడ పురుగులబెడద ఎక్కువవుతుంది. ఈ అగమ్యగోచర పరిస్థితులు రైతుల, వ్యవసాయ కార్మికులతోపాటు పాడి పశువుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అదేవిధంగా వెచ్చని చలికాలాల వల్ల కార్చిచ్చుల ముప్పు పెరిగి పంట భూములకు, గడ్డి భూములకు తీరని నష్టం వాటిల్లుతుంది. ఇంకా చెప్పుకుంటూపోతే ఇలా చలికాలాలు వెచ్చబడటం మూలాన హిమాలయాలతో సహా ప్రపంచంలోని పలు మంచుపర్వతాలపై పేరుకునే మంచు మందం తగ్గిపోతుంది. ఒక విధంగాచెప్పాలంటే పర్వతాలపై మందంగా పేరుకునే మంచు వేసవి కాలంలో నదుల్లోని నీటికి ఆధారం. ఆ విధంగా మంచు మందం తగ్గిపోవడం వల్ల నదుల్లోకి నీటిప్రవాహం కూడా ఆ మేరకు తగ్గుతుంది. తత్ఫలితంగా పలు ప్రాంతాల్లో తాగునీటికి, సాగునీటికి కటకట ఏర్పడి, కరువు కాటకాలు తలెత్తుతాయి.నేలలోని తేమ ఇంకిపోయి సున్నితమైన పలు వృక్షజాతులు అంతరించిపోతాయి. ఏదిఏమైన ఇప్పటికైనా ఎలాగైనా భూతాపాన్ని అరికట్టేందుకు మన పాలకులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోతే మాత్రం 2050-2100 మధ్య కాలానికి పరిస్థితులు మరింతగా దిగజారి, వేసవి బాధలు మూడురేట్లు పెరగడమే కాదు,తద్వారా అత్యంత విపత్కర పరిస్థితులు తప్పవని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు అంటేమనమంతా అత్యంత ప్రమాదకర పరిస్థితుల అంచుల్లో ప్రయాణం, జీవనం సాగిస్తున్నాం అన్నమాట.అంతేకాదు ఇలాంటి ప్రతికూల వాతావరణ మార్పులు శరవేగంగా చోటు చేసుకుంటున్న దేశాల్లో చైనా,అమెరికావంటి దేశాలు మొదటి రెండు స్థానాల్లో నిలిస్తే,మన భారతదేశం మూడవ స్థానంలోఉంది. ●

# అన్నదాతల జీవితాలకు భరోసా ఏది?



డాక్టర్ మోటె చిరంజీవి

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక గ్రామీణ శ్రేయస్సుకుగణనీయమైన సహకారి రైతులు. సమాజానికి చేసిన కృషికి బాధ్యతవహించే రైతులందరినీ గౌరవించడం, ప్రశంసించడం కోసం, ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈరోజున కడుపు నిండా అన్నంతింటున్నామంటే అది రైతు చలువే. అలాంటి రైతు పగలు,రాత్రి శ్రమించి పంట పండించినా అది చేతికి అందుతుందనే నమ్మకం లేదు. అయినా సరే రైతులు మాత్రం కుంగిపోకుండా ఈ ఏడు కాకపోతే వచ్చే ఏడాది ప్రకృతి కరుణించకపోతుందా, పంట చేతికందక పోతుందా అనే ఒక చిన్నఆశతో జీవనం సాగిస్తున్నారు. అందుకే ఆ రైతు కోసం ప్రతి ఏటా డిసెంబర్ 23వ తేదీని దేశవ్యాప్తంగా రైతు దినోత్సవాన్ని జరుపుకుంటారు. తాను నమ్ముకున్న మట్టి మోసం చేయదని, శరీరాన్నితాకట్టుపెట్టి, మనసుని బందీ చేసి, ఆత్మని పొలంలోనే పాతిపెట్టే రైతన్న ఈ రోజున వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేసే దుస్థితి నెలకొంది. ఓవైపు అతివృష్టి, మరోవైపు అనావృష్టి అనునిత్యం వెంటాడుతూనే ఉన్నాయి. అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి. ఒకవేళ ప్రకృతి కరుణించి దిగుబడిబాగున్నా, పండిన పంటకు సరైన ధరలేక నిస్సాహయుడిగా మిగిలిపోయే పరిస్థితి. దేశాన్ని రక్షి ంచే జవాన్‌లకు ఎంత ప్రాముఖ్యత ఉందో అన్నం పెట్టే రైతన్నకు అంతే ప్రాముఖ్యత ఉంది. అందుకే జై జవాన్,జై కిసాన్ అనే నినాదంయావత్ భారత దేశంలో వినిపిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం ఒక జూదంగా మారింది. ఒక రోజు వర్షాల కోసం, ఇంకోరోజు విత్తనాల కోసం, మరో రోజు ఎరువుల కోసం, బ్యాంకు రుణాల కోసం ఇలా ప్రతి విషయంలోనూ ఒత్తిళ్లకు గురి కావాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతోంది. భారత ఐదో ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చేసిన పలు ఉద్యమాల ఫలితంగా జమీందారీ చట్టం రద్దయి, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంకు ఋణాలు అందించే విధానం ప్రవేశపెట్టారు.రైతుల గురించి, వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి చరణ్ సింగ్ కృషి చేశారు. దీంతో చరణ్ సింగ్ రైతు బంధుగా గుర్తింపు తెచ్చుకున్నారు.భారతదేశానికి ప్రణాళికాబద్ధంగా వ్యవసాయాన్ని కేంద్రంగా ఉంచేందుకు ఆయన నిరంతర కృషి చేశారు. పార్లమెంట్‌ని ఎదుర్కొలేక పోయి తాత్కాలిక ప్రధానిగానే 1980 లోనే ఆయన పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. చరణ్ సింగ్ రైతు నాయకుడిగానే 1987 మే 29న కన్నుమూశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చరణ్ సింగ్,రైతులకు చేసిన సేవలకుగుర్తుగా ఆయన జన్మదినం డిసెంబర్ 23న కిసాన్ దివస్ జాతీయ రైతు దినోత్సవంగా భారత దేశంలో జరుపుకొంటారు.చరణ్ సింగ్ సమాధిని కిసాన్ ఘాట్ అని పిలుస్తారు.రైతు లేనిదే



ఈరోజు మనిషి లేడు.రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మన కంచంలోకి అన్నం రాదు. ఈరోజు దేశమంతా ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటుంది అంటే అది రైతు వల్లే. అలాంటి రైతు ఆరునెలలు కష్టపడినా, శ్రమ అంతా చేతికి దక్కుతుందనే నమ్మకం లేదు. అయినా సరే రైతులు మాత్రం అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం సాగిస్తున్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం, కరోనా మహమ్మారి నుండి భయపడి ఎవరు తమ విధులు నిర్వర్తించకుండా ఒక రైతు మాత్రమే తన విధులు నిర్వర్తిస్తూ, వ్యవసాయం చేస్తూ, పంటలు పండించి ప్రజలకు అందించడం జరిగింది. భారతదేశం వ్యవసాయ మిగులు దేశంగా ప్రసిద్ధి చెందింది. అలాగే,దాదాపు 50శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశంలోని గ్రామీణ జనాభాలో ఎక్కువ మంది ఉన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు, డిబేట్లు, సెమినార్లు, క్విజ్ పోటీలు,చర్చలు,వర్క్‌షాప్‌లు,ఎగ్జిబిషన్‌లు, వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుంది. ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయం పుంజుకోలేకపోవడం ఆందోళన కలిగించే అంశం.రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. వ్యవసాయాన్ని కష్టంతో కాకుండా ఇష్టంగా చేసే పరిస్థితులు కల్పించినప్పుడు మాత్రమే రైతు ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా నిలదొక్కుకొని వ్యవసాయం చేస్తాడు. చైనా, అమెరికా కంటే మన దేశంలోనే వ్యవసాయ భూమి విస్తీర్ణం ఎక్కువగా ఉంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలి. అప్పుడే భారత ఆర్థికవ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. వ్యవసాయంతో పాటు శ్వేత విప్లవం, నీలి విప్లవంకూడా ముఖ్యం. గతంలో మనపెద్దవారు ఇంట్లో కొన్ని రకాల జంతువులను పెంచుకునే వారు.ప్రతి ఇంట్లో ఒక ఆవు, ఒక గేదె,మేకలు, గొర్రెలు, కోళ్లుపెంచుకునేవారు. వాటితో వారు కొంతమేరకు ఆర్థికంగా ఎదిగేవారు. ఇప్పుడు కూడా చాలావరకు బ్యాంకులు పశువుల పెంపకం కోసం, డైరీల నిర్వహణ కోసం రైతులకు సబ్సిడీ ఇచ్చి, ప్రోత్సహిస్తున్నారు. కానీ అలా పనిచేసేటు వంటి రైతులు 10 శాతం కూడా ఉండడంలేదు.రైతులు కొన్నిరకాల పెరటి కోళ్ల పెంపకం ద్వారా,చేపల పెంపకం ద్వారా, మేకలు, గొర్రెల పెంపకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. వ్యవసాయం అంటే పంటలు పండించడమేకాకుండా ఇలాంటివి చేసినప్పుడు మాత్రమే రైతు ఆర్థికంగా బలపడ గలుగుతాడు. ప్రభుత్వాలు రైతులు పండించినటువంటి పంటలకు సరైన గిట్టుబాటు ధరను కేటాయించి,వాటిని కొనుగోలు చేసినప్పుడే సుభిక్షంగా ఉండగలుగుతాడు. లేకపోతే వ్యవసాయం చేస్తే అప్పులు కూడా తీరక, పంటలు సరిగా పండక, ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసు కుంటున్నారు. పెట్టుబడికి చేసిన అప్పుకు వడ్డీ కూడా చెల్లించకపోవడంవల్ల క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకుం టున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. రైతు పచ్చగా ఉంటేనే మన దేశం పచ్చగా ఉంటుంది. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ వంటి ప్రభుత్వ పథకాలు ఎన్ని ప్రవేశపెట్టిన, రైతు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర రాన ప్పుడు రైతు నిరాశ, నిస్పృహలకు లోనవుతాడు. రైతుఎంతో కష్టపడి పంటను పండిస్తేనే అది ఆహారం అవుతుంది.ఆ ఆహారాన్ని వృధా చేస్తే రైతు శ్రమను వృథా చేయడమే అవుతుందని మర్చిపోవద్దు. ●

23-12Pg5exN.qxd:23-12Pg5exN.qxd 1/1/02 6:33 AM Page 1



# ఇసి సమగ్రతను దెబ్బతీస్తున్న కేంద్రం

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



న్యూఢిల్లీ, డిసెంబరు 22: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే కేంద్రప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఎన్నికలకు సంబంధించిన ఎల్రక్టానిక్ రికార్డులను తనిఖీచేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం మార్పులు చేయడాన్ని తప్పుపట్టారు. ఈసీ సమగ్రతను నాశనంచేయడానికి కేంద్రప్రభుత్వం పన్నిన కుట్రలో ఇదో భాగమని ఆరోపించారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యంపై మోదీ ప్రభుత్వంచేస్తున్న దాడికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్‌ను నిర్వీర్యం చేయడానికి మోదీ ఇంతకుముందు ఎన్నికల కమిషనర్లను నియమించే సెలక్షన్ ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారు. ఇపుడు వారు చేసే కుట్రలు బయటకు రాకుండా ఉండేందుకు మార్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల పేర్లు తొలగింపు ఈవీఎంలలో పారదర్శకతలేకపోవడం వంటి అక్రమాల గురించి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఈసీ స్పందించలేదని ఇపుడు కేంద్రం చేస్తున్న కుట్రలు బయటకు రాకుండా చేసేందుకు పోలింగ్‌కు సంబంధించిన సిసిటివి ఫుటేజ్‌ను అభ్యర్థులకు వెల్లడి చేయకుండా నిషేధం విధించిందని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే ఈసీ తన స్వతంత్రతను కోల్పోతోందని స్పష్టం అవుతోందన్నారు. లోక్‌సభ ఎంపి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రభుత్వానికి అనుకూలంగా చర్యలు చేపడుతోందని ఆరోపించారు. ఈ సవరణను న్యాయపరంగా సవాలు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఇప్పటికే స్పష్టం చేసారు. కోర్టు తీర్పును పాటించాల్సిన ఈసీ అందుకు విరుద్ధంగా నిబంధనలను సవరణచేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు 1961లోని రూల్ 93(2)(ఎ)ను కేంద్రన్యాయ శాఖ సవరించింది. పోలింగ్ బూత్‌లలోని సిసిటివి కేమెరాల తనిఖీ వల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని అందుకే నిషేధం విధించామని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా నకిలీ వీడియోలను తయారుచేస్తున్నారని తెలిపాయి. రూల్93కి సవరణ తర్వాత అభ్యర్థులకు ఎల్రక్టానిక్ రికార్డులు అందుబాటులో ఉంటాయని కానీ ఇతరులు తనిఖీ చేయడానికి అనుమతి ఉండదని వివరించాయి.

# కేంద్ర మంత్రి జైశంకర్‌కు ఎమినెన్స్ అవార్డు



న్యూఢిల్లీ, డిసెంబరు 22: కేంద్ర విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ చంద్రశేఖరేంద్ర సరస్వతి నేషనల్ ఎమినెన్స్ అవార్డును అందుకున్నారు. పబ్లిక్ లీడర్‌షిప్ విభాగంలో దక్షిణాది ఎడ్యుకేషన్ సొసైటీ ఆయనకు ఈ పురస్కారం ప్రధానం చేసింది. ప్రజానాయకత్వంలో జైశంకర్ చేసిన కృషికి ఈ అవార్డు ఇస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈసందర్భంలో జైశంకర్ మాట్లాడుతూ దేశంలోని పురాతన విద్యా సంఘాల్లో ఒకటైన ఎస్ఐఇఎస్ తనకు ఈ అవార్డు బహూకరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ వేదికలు మహా పెరియవర్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. పెరియవర్ ప్రపంచవేదికపై మనదేశ గొప్పదనాన్ని నిలబెట్టారని అన్నారు. 1966లో ఐక్యరాజ్య సమితిలో డా.ఎంఎస్ సుబ్బులక్ష్మి ఆలపించిన సార్వత్రిక సామరస్యగీతం మైత్రీమ్ భజతను ఆయనే రచించారని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం భారత ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ స్వతంత్ర శక్తిగా స్థిరపడుతోందని పేర్కొన్నారు. ప్రపంచదేశాల్లో శాంతిస్థాపనకు కృషి చేస్తోందని అన్నారు. ఇందులోభాగంగా శ్రీ అన్నను పునరుజ్జీవింపచేయడం యోగాను ప్రపంచదేశాల్లో ప్రాచుర్యంలోకి తీసుకురావడం వంటిచర్యలుచేపడుతున్నామన్నారు. మన ఆలోచనలు, సామర్థ్యాలపై విశ్వాసంతో ముందుకు వెళ్లినపుడే దేశం అభివృద్ధిచెందుతుందని ఆయన అన్నారు. పబ్లిక్ లీడర్‌షిప్, హ్యూమన్ ఎండీవర్, సోషల్ లీడర్‌షిప్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో విశిష్టసేవలు అందించినవారికి సౌత్ ఇండియన్ ఎడ్యుకేషన్ సొసైటీ కంచి కామకోటి పీఠాధిపతి పూర్వపు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి పేరుమీద ప్రధానంచేస్తుంటుంది.

# పూరీ జగన్నాథుడి దర్శనానికి వినూత్న విధానం

## జనవరి 1 నుంచి అమలులోకి..



భువనేశ్వర్, డిసెంబరు 22: ప్రముఖ క్షేత్రమైన పూరీ జగన్నాథ ఆలయంలో భక్తులకు దర్శనం కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఒడిశా ప్రభుత్వం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టబోతున్నది. ఈ కొత్త విధానాన్ని జనవరి ఒకటి నుంచి ప్రారభించనున్నట్లు న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ ఆదివారం తెలిపారు. ఆలయ నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొత్త విధానానికి సంబంధించిన ఏర్పాటు ఈ నెల 27, 28 తేదీల్లోగా పూర్తవుతాయన్నారు. ఈ నెల 30, 31 తేదీల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నామన్నారు. జనవరి ఒకటి నుంచి కొత్త దర్శన విధానం పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువస్తామన్నారు. ఈ కొత్త విధానంలో ఆలయానికి వచ్చే మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కొత్త విధానంలో భక్తులు ప్రస్తుతం ఉన్న ద్వారం (సత్పహచ) నుంచి జగన్నాథ ఆలయంలోకి ప్రవేశిస్తారు. అయితే, బయటకు వెళ్లేందుకు రెండు వేర్వేరు దారులుంటాయి. జగన్నాథ ఆలయ ప్రధాన కార్యనిర్వహణాధికారి (ఎస్‌జెటిఎ) అరబింద పాడి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో కొత్త విధానం అమలుకు సంబంధించిన పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల రద్దీ కారణంగా గర్భగుడిలో కొలువైన దేవతామూర్తులను దర్శించుకోవడానికి తరచుగా ఇబ్బందులు ఎదురవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొత్త విధానంలో నాట్య మండపంలో ఆరు వరుసల్లో ప్రత్యేకంగా బారికేడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ పనుల కోసం ఒడిశా బ్రిడ్జి అండ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను నియమించి యేడాది చివరికల్లా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రత్నా భండార్ పునరుద్ధరణ పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.



## కాంగో నదిలో పడవ మునక 100 మందికి పైగా గల్లంతు

కిన్‌షాసా, డిసెంబరు 22: కాంగోలోని బుసిరా నదిలో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. పడవ బోల్తాపడి 38 మంది మృతిచెందారు. ఈ ఘటనలో 100 మందికిపైగా గల్లంతయినట్లు అధికారులు తెలిపారు. పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తుండటంతోనే ఈప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఫెర్రీలో 400 మందికిపైగా ప్రయాణీకులున్నట్లు స్థానికులు వెల్లడించారు. వారంతా క్రిస్మస్ వేడుకలకోసం సొంతూళ్లకు వస్తుండగా ఈప్రమాదం చోటుచేసుకుంది. గల్లంతైనవారిలో ఇప్పటివరకూ 20 మందిని రక్షించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. ఫెర్రీ సిబ్బంది సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందనిఅధికారవర్గాలు తెలిపాయి. నాలుగురోజులక్రితం కూడా ఒక నదిలో పడవ బోల్తాపడి 25 మంది మృతిచెందారు. ఈ క్రమంలోనే మరో ఘటన చోటుచేసుకుంది. సామర్థ్యానికి మించి ప్రయాణీకులను తరలించవద్దని అక్కడి అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీచేస్తున్నారు. అయినప్పటికీ కొందరు వాటిని పట్టించుకోవడంలేదు. దీనితో ప్రయాణీకులను తరలించే పడవలు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నాయి.

# కొత్త యేడాదిలోనే చైనాలో పర్యటిస్తున్న దిస్సనాయకే



న్యూఢిల్లీ డిసెంబరు 22: భారత్‌లో పర్యటించిన శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే ఇపుడు తాజాగా తమకు పెట్టుబడులు, గ్రాంట్లు ఆశచూపిస్తున్న చైనాలోపర్యటనకు వెళుతున్నారు. జనవరిలో ఈపర్యటన ఉంటుందని తేలింది. విదేశీరుణ పునర్వ్యవస్థీకరణ కోసం ఆయన చైనాకు వెళ్లి చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. 2022 ఆర్థిక సంక్షోభంలో కొలంబోలో విదేశీ నిధులు పూర్తిగా అడుగంటిపోయాయి. నిత్యావసరాలయిన ఆహారం, ఇంధనం, మందులు కూడా దిగుమతులు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. క్రమేపీ ఆర్థిక వ్యవస్థ రికవరీ అవుతున్న తరుణంలోనే పాలకవర్గాలు మారి ఎన్నికలు జరిగి కొత్త అధ్యక్షుడు ఎన్నికయ్యారు. ఇపుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు దిస్సనాయకే అత్యధికప్రాధాన్యం ఇస్తున్నారు. అవినీతిపై పోరాటంచేస్తానని చెపుతున్న దిస్సనాయకే చైనాకు వచ్చేనెల మధ్యస్తంలో వెళతానని చెప్పారు. మొట్టమొదటి విదేశీ పర్యటనగా భారత్‌కు వచ్చిన దిస్సనాయకేకు ప్రధానిమోడీ ఆధ్వర్యంలో రెడ్‌కార్పట్ స్వాగతం లభించింది. మధ్యప్రాచర్యంతోపాటు తూర్పు ఆసియాను లింక్‌చేస్తూ హిందూ మహాసముద్రం మధ్యస్తంలో శ్రీలంక ఉంది. దీనితో శ్రీలంక సముద్రజలాలపై చైనా కన్నేసిన సంగతి తెలిసిందే.అందుకోసమే అంబన్‌తొట్టె ఓడరేవును 99 ఏళ్లకు లీజుకు తీసుకున్న చైనా సముద్రజలాల్లో తమ నిఘా నౌకలతో తిష్టవేసింది. భారత్ తీవ్ర అభ్యంతరం చెప్పడంతో అక్కడి నుంచి కదిలింది. అప్పటినుంచి శ్రీలంకలో అధికార మార్పిడికి ముందు చైనావైపు మొగ్గుచూపిన పాలకవర్గం భారత్ అందించినసాయంతోప్రజల్లో నిరసన ఎదురవుతుందని గ్రహించి మిన్నకుండిపోయింది. అయినప్పటికీ కూడా చైనా చూపిస్తున్న ప్రలోభాలకు ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కాదనలేని పరిస్థితి నెలకొంది. తమ ఆర్థికవ్యవస్థ బలపడేందుకు అగ్రరాజ్యాలన్నింటితోనూ సత్సంబంధాలు కొనసాగించడం మా ముందున్న తక్షణ కర్తవ్యమని దిస్సనాయకే చెపుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన చైనాకు వెళుతున్నట్లు తెలుస్తోంది. చైనా ఇచ్చిన రుణాన్ని పునర్వ్యవస్థీకరించుకోవడం ఇపుడు శ్రీలంక ముందున్న అత్యవసర విధి అని ఆయన అన్నారు.

# మరింతగా పడిపోయిన ఢిల్లీ వాయునాణ్యత

## దట్టమైన మంచుతో రాకపోకలకు తీవ్ర అంతరాయం



న్యూఢిల్లీ, డిసెంబరు 22: ఢిల్లీలో వాయునాణ్యత మరింత పడిపోయింది. ఆదివారం ఉదయం నుంచి దట్టమైన మంచుకమ్ము కోవడంతో వాహానాల రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు 7.3 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది. ఈ సీజన్ సగటు కంటే రెండు పాయింట్లు తక్కువగానే ఉంది. ఇక వాయు నాణ్యత సూచీ 370నుంచి 393కి చేరింది. అత్యంత అధ్వాన్నంగా ఉందన్న కేటగిరీలో చేర్చారు.ఇక తేమ శాతం కూడా 97శాతంగా ఉంది. ఉదయం 8.30 గంటలకు కూడా మంచు వీడని నగరంగా మారింది. గరిష్ట ఉష్ణోగ్రత కేవలం 24 డిగ్రీలవరకూ మాత్రమే వచ్చింది. గ్రాప్ నాలుగోదశ కార్యాచరణ ప్రస్తుతం అమలవుతోంది. నాలుగోదశ గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) కార్యాచరణను వెంటనే అమలుచేసినప్పటికీ పరిస్థితుల్లో మార్పురాకపోవడం ప్రకృతిలో ఏర్పడుతున్న మార్పులేనని వాతావరణనిపుణులు పేర్కొంటున్నారు. శీతాకాలాల్లో గ్రాప్ కేటగిరీలో నాలుగుదశల్లో ఉంటాయి. కొటో దశలో ఎక్యూపై 201-300 గాను, రెండోదశలో 301నుంచి 400 గాను, మూడోదశలో 401-450గాను, తీవ్రస్థాయిలో ఉన్నపుడు 450 ఆపైబడిన స్థాయిల్లోను ఉంటాయని తేలింది. కాగా దట్టమైన మంచుప్రభావంతో మహానగరంలో రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. మంచుతోపాటు పొగను కూడా కమ్ముకుంటున్నాయని అధికారులు చెపుతున్నారు. ఈ ప్రభావం వల్ల వాహానాల రాకపోకలకు సమస్యలు తలెత్తుతున్నాయి. 15ఏళ్లకుపైబడిన వాహానాలను ఇప్పటికే అనుమతించడంలేదు. సరిబేసి ప్రవేశపెడదామన్నా అసలురాకపోకలకే తీవ్ర అంతరాయం కలుగుతున్నట్లు యంత్రాంగం భావిస్తోంది.



## మొహాలిలో కూలిన మూడంతస్తుల భవనం యువతి మృతి, మరికొందరికి గాయాలు

చండీగఢ్, డిసెంబరు 22: పంజాబ్‌లోని మొహాలిలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈఘటనలో 20 ఏళ్ల యువతి మరణించింది. ఆమెను హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన దృష్టివర్మగా గుర్తించారు. మొహాలి జిల్లాలో ఒక భవనంలో బేస్‌మెంట్‌కోసం తవ్వకాలు జరుగుతుండగా పక్కనే ఉన్న మూడంతస్తులభవనం శనివారం సాయంత్రం కుప్పకూలింది. దీనితో రంగంలోకి దిగిన ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నం అయ్యాయి. ఇప్పటివరకూ ఓ యువతి మృతదేహాన్ని వెలికి తీసామని భవనం శిథిలాల కింద పదిమంది వరకూ చిక్కుకుని ఉంటారని అధికారులు తెలిపారు. ఇప్పటికే పలువురిని రక్షించామని అత్యవసర చికిత్సనిమితం వారిని దవాఖానకు తరలించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం సహాయకచర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. కూలిపోయిన బిల్డింగ్‌జిమ్ కూడా నడుస్తున్నట్లు చెప్పారు. కాగా ఈ ఘటనపై బిఎన్ఎస్ 105 సెక్షన్ కింద భవన యజమానులు పర్వీందర్‌సింగ్, గగన్‌దీప్‌సింగ్‌లపై పోలీసులు కేసులు నమోదుచేసారు. భవనం కూలిపోవడంపై పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విచారం వ్యక్తంచేసారు. బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

# తుర్కియేలో ఆస్పత్రి భవనాన్ని ఢీకొన్న హెలికాప్టర్

## ఇద్దరు పైలట్లు సహా నలుగురు దుర్మరణం

అంకారా, డిసెంబరు 22: తుర్కియేలో విషాదం చోటుచేసుకుంది. వైద్యులతో బయలుదేరిన ఓ అంబులెన్స్ హెలికాప్టర్ ప్రమాదానికి గుయ్యింది. ఆస్పత్రి భవనాన్ని ఢీకొట్టి కుప్పకూలింది ఈ ప్రమాద ఘటనలో ఇద్దరు పైలట్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. తుర్కియేలోని అంతల్యా ప్రావిన్సులో ఉన్న ఓ రోగిని ఆస్పత్రికి తీసుకువచ్చేందుకు ముగ్లా ట్రైనింగళ్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్ వైద్య బృందం హెలికాప్టర్‌లో బయలుదేరింది. ఇద్దరు పైలట్లు, ఓ వైద్యుడు, మరో వైద్య సహాయకుడు అందులో ఉన్నారు. హెలికాప్టర్ టేకాఫ్ అవుతున్న క్రమంలో ఆస్పత్రి నాలుగో అంతస్తును ఢీకొట్టి నేలకూలింది. దాంతో అందులో ఉన్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.



దట్టమైన పొగమంచు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తు తేలినట్లు సమాచారం. ఆస్పత్రి భవనం బయట హెలికాప్టర్ శకలాలు చెల్లాచెదురుగా పడిపోయాయి.

# వైరల్ అయిన రాజ్-ఉద్ధవ్‌థాకరేల భేటీ



ముంబయి, డిసెంబరు 22: రాజకీయ శతృత్వం ఉన్న సోదరులైన రాజ్ ధాకరే ఉద్ధవ్ థాకరేలు ఒక వేడుకలో కలుసుకున్నారు. వేడుకలో ఆప్యాయంగా ఇద్దరూ పలకరించుకుని కాసేపు మాట్లాడుకున్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన అధ్యక్షుడు రాజ్‌థాకరే సోదరి కుమారుడి వివాహం ముంబైలోని దాదర్‌లో జరిగింది. రాజ్ థాకరేతోపాటు శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్‌థాకరే తమ కుటుంబాలతోకలిసి ఈపెళ్లికి హాజరయానయరు. వారిదనదరూ కలిసి వరుడైన మేనల్లుడు వధువుపై అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజ్, ఉద్ధవ్‌థాకరేలు పరస్పరం మాట్లాడుకున్నారు. ఈ విడియోక్లిప్ సోషల్‌మీడి యాలో వైరల్ అయింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రాజ్ థాకరే ఉద్ధవ్‌థాకరే నేతృత్వంలోని పార్టీల నేతల మా టలు దాడికి పాల్పడ్డారు. అయితే ఆ ఎన్నికల్లో సత్తాచాటలేకపోయారు. ఎంఎన్ఎస్ ఒక్కసీటు కూడా గెలవలేకపోయింది. ముంబయిలోని మాహింమ్ స్థానంనుంచి పోటీచేసిన రాజ్‌థాక్రే కుమారుడు అమిత్‌థాకరే కూడా ఓడిపోయారు. ఇక శివసేన యూబిటి కూడా కేవలం 20 సీట్లు మాత్రమే గెలిచింది. అయితే ఉద్ధవ్‌థాకరే కు మారుడు మాజీ మంత్రి ఆదిత్యథాక్రే తిరిగి వర్లీ సీటునుంచి పోటీచేసి విజయం సాధించారు. శివ సేనకు చెందిన మురళీ దేవరాపై గట్టిపోరులో తన స్థానం నిలబెట్టుకున్నారు.

# బ్రెజిల్‌లో రోడ్డుప్రమాదం: 38 మంది మృతి



బెసీలియా, డిసెంబరు 22: బ్రెజిల్ దేశంలో ఘోర రోడ్డుప్రమాదఘటన చోటుచేసుకుంది. హైవేపై బస్సును ట్రక్కు ఢీకొన్న ఘటనలో సుమారు 38 మంది మృతిచెందగా మరికొందరు గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. బ్రెజిల్‌లోని మినాస్‌గైరస్ నగరంలో ఘోరరోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. హైవేపై ట్రక్కును బస్సు ఢీకొన్న ఘటనలో 38 మంది మృతి చెందారు. బస్సు ప్రయాణంలో ఉండగా టైర్ ఊడి పోవడంతో ఈప్రమాదం జరిగినట్లు బ్రెజిల్ దేశ మీడియా తెలిపింది. అయితే టైర్ ఊడి పోవడంతో డ్రైవర్ బస్సును కంట్రోల్ చేసే సమ యంలో వేగంగా ట్రక్కుఢీకొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో మరో 13మందిగాయపడటంతో వారినిఆసుపత్రికితరలించి చికిత్స అందిస్తున్నారు.

# గాజాపై ఆగని ఇజ్రాయెల్ దాడులు, 20 మంది మృతి

డీర్‌అల్ బాలాహ్, డిసెంబరు 22: ఇజ్రాయెల్ గాజాస్ట్రిప్‌పై జరిపిన దాడుల్లో కనీసం 20 మంది చనిపోయారు. వారిలో ఐదుగురు చిన్నారులు కూడా ఉన్నట్లు పాలస్తీనా వైద్య అధికారులు తెలిపారు. ఆదివారం ఇజ్రాయెల్ ఆకస్మికంగా దాడులు చేసిందని ఆరోపించారు. అయితే కార్డినల్ పీర్‌బాటిస్టా పిజ్జాబల్లాను మాత్రం అనుమతించారు. ప్రీక్రిస్మస్ వేడుకలు జరుపుకునేందుకు వీరికి అనుమతిచ్చినట్లు ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. గాజా సిటీలో స్కూలు భవనంపై జరిపిన దాడుల్లో కనీసం ఎనిమిది మంది చనిపోయారు. హమాస్ నడుపుతున్న ప్రభుత్వంపై ఇజ్రాయెల్ తన దాడులను మరింత ముమ్మరం చేసింది. హమాస్ మిలిటెంట్లు అక్కడ తలదాచుకున్నారన్న స్పష్టమైన సమాచారంతో దాడులు చేసామని ఇజ్రాయెల్ సైనిక అధికారులు ప్రకటించారు. డీర్ ఆల్ బలాహ్ నగరంలో ముందురోజు జరిగిన ఈ దాడిలో కనీసం ఎనిమిది మంది చనిపోయారని, వారిలో ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నట్లు తెలిపారు. అల్‌అక్సా మార్టిర్స్ ఆసుపత్రి వివరాల ప్రకారం ఖాన్‌యూనిస్ నగరంలో కూడా భార్య భర్తలు ఇరువురు చనిపోయారని తెలిపింది. గడచిన 14 నెలలుగా ఇజ్రాయెల్ గాజాపై నిరంతర



దాడులకు పాల్పడుతున్నది. మిలిటెంట్లు పౌరుల మధ్య జీవిస్తున్నారని అందువల్లనే వారిని గుర్తించి దాడులు చేస్తున్నట్లు తెలిపారు.


# పరీక్షల వాయిదా కోసం స్కూళ్లకు బాంబు బెదరింపులు



న్యూఢిల్లీ, డిసెంబరు 22: దేశ రాజధాని ఢిల్లీ నగరంలో వరుస బాంబు బెదిరింపులు తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ బెదిరింపులకు సంబంధించి పోలీసులు చేపట్టిన విస్తృత దర్యాప్తుల్లో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు బాంబు బెదిరింపులు విద్యార్థులు చేసినట్లుగా గుర్తించారు. పరీక్షల వాయిదా కోసమే తాము ఈ పని చేసినట్లు విద్యార్థులు విచారణలో తెలిపారు. అధికారులు తెలిపిన వివరాలప్రకారం ఇటీవల రోహిణిలోని రెండు పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అదే పాఠశాలకు చెందిన విద్యార్థులు వేరువేరుగా బెదిరింపు ఈమెయిల్‌లు పంపించారు. విద్యార్థులు ఇద్దరూ పరీక్షకు సిద్ధం కానం దున దాన్ని వాయిదావేయించేందుకే ఈపని చేసామని విచారణలో తెలిపారు. మరో పాఠశాలకు వచ్చిన బెదిరింపు సైతం ఇలాంటిదే. స్కూలుకువెళ్లడం ఇష్టంలేక ఒక విదార్థి ఇలా చేసినట్లు తెలుస్తోంది. అధికారులు విద్యార్థులతోసహా వారి తల్లితండ్రులకుకౌన్సె లింగ్ ఇచ్చి పంపించారు. ఈ ఏడాదిప్రారంభంనుంచి ఢిల్లీఇతరపరిసరాల్లోని స్కూళ్లకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే.

డిసెంబరు 9న 40కి పైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులు వచ్చా యి. పాఠశాల ఆవరణల్లో పేలుడు పదార్థాలను అమర్చామని వాటిని పేల్చకుండా ఉండాలంటే 30వేల డాలర్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించారు. అయితే అది నకిలీదని ఆ తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

# ఉగాండాలో వింత వ్యాధి.. డింగా డింగా!



కంపాలా, డిసెంబరు 22: ఆఫ్రికాదేశం ఉగాండాలో వింత వ్యాధి ప్రజలను వణికించేస్తోంది. ఈ వ్యాధిపేరు డింగా డింగా ఫీవర్ ఈ వ్యాధిపేరు ఎ ంత వెరైటీగా ఉందో లక్షణాలు కూడా అంతే వింతగా ఉన్నాయి. కట్టడిచేయలేని వణుకు ఉంటుంది. దాంతో వారు డ్యాన్స్ చేస్తున్నట్లుగా కనిపిస్తారు. స్థానిక భాషలో డింగా డింగా అంటే కదులుతూ నృత్యం చేయడం అనిఅర్థం అని చెపుతున్నారు. దేశంలోని బుండిబుగ్యో జిల్లాలో ఈ వ్యాధి వేగంగా విస్తరిస్తోంది. ప్రధానంగా మహిళలు బాలికల్లోనే ఎక్కువగా వ్యాప్తి చెందడం స్థానికులను అధికారులను టెన్షన్ పెడుతోంది. స్థానిక నివేదికల ప్రకారం ఇప్పటివరకూ 400 మందికిపైగా ఈ వ్యాధి బారినపడ్డారు. అయితే వ్యాధికారణంగా ఇప్పటివరకూ ఎటువంటి మరణాలు సంభవించలేదు. వేగంగా వ్యాప్తిచెందుతున్నదని ఆరోగ్యశాఖ అధికారులు చెపుతున్నారు. ఇదే సమయంలో వ్యాధి రావడానికి గల కారణాలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. నడవడానికి కూడా ఇబ్బందిపడుతూ నిరంతరం వణికిపోతుండటం ఈ వ్యాధి లక్షణం. దూరంనుంచి చూస్తే డ్యాన్స్‌చేస్తున్నట్లు ఉంటుంది. వణికిపోతున్న చేతులు కాళ్ల కారణంగా డ్యాన్స్ మాదిరిగా కనపడటం విశేషం. ఇక 2023 ప్రారంబంలో మొదటిసారిగా ఈ వ్యాధిని గుర్తించారని ఆరోగ్యశాఖ అధికారులు చెపుతున్నారు. డింగాడింగాపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. నమూనాలను ఉగాండా ఆరోగ్య మంత్రిత్వశాఖ సేకరించి పరీక్షలకు పంపించామని తెలిపింది. ఈ వ్యాధి వ్యాప్తిని 1518లో ఫ్రాన్స్‌లోని స్ట్రాస్ బర్గ్‌లో డ్యాన్సింగ్ ప్లేగు వ్యాధితో పోలుస్తున్నారు. అప్పుడు ఫ్రాన్స్‌లో ఈ వ్యాధి ప్రభలిన సమయంలోకూడా బాధితులు అనియంత్రితంగా రోజుల తరబడి ఉన్నారని తెలిపారు. అలాగే ఇది మరణాలకు కూడా దారితీసినట్లు చెప్పారు. ఈవ్యాధినుంచి కోలుకున్న 18 ఏళ్ల బాధితురాలు మాట్లాడుతూ చాలా బలహీనంగా ఉన్నానని, నడవడానికి కూడా పట్టుతప్పుతోందని కాళ్లచేతులు వణికిపోతున్నాయని చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు.

వారం రోజులకుపైగా వ్యాధికారణం గానే ఆసుపత్రిలోనే ఉన్నానన్నారు. ప్రస్తుం బాగానే ఉన్నానని చెప్పారు. జ్వరం, తలనొప్పి, దగ్గు,ముక్కు కారడం, శరీరనొప్పులు, నిరంతరం వణుకు ఈ వ్యాధి లక్షణాలని తేల్చారు.

## అక్రమ కట్టడాలపై మంత్రి మండిపల్లి కొరడా



**రాయచోటి డిసెంబరు 22 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటిలో అక్రమ కట్టడాలపై రాష్ట్ర క్రీడా యువజన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొరడా ఝులిపిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయంలో అక్రమ కట్టడాలకు చోటు బాగా ఉండేదని ప్రస్తుతం టిడిపి పాలనలో అలాంటివేమీ కొనసాగవని ఇప్పటికే పలుమార్లు మంత్రి హెచ్చరికలు కూడా జారీ చేయడం జరిగింది. అంతేకాకుండా గత కొన్ని రోజుల క్రితం జరిగిన మున్సిపల్ సమావేశంలో కూడా కొందరు అక్రమ కట్టడాలపై మంత్రి దృష్టికి తేవడంతో మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఏది ఏమైనా రాయచోటిలో మంత్రి ఇలాకాలో అక్రమ కట్టడాలు వాలాకరకు ఆగాయని నియోజక వర్గ ప్రజలు చెప్పడంలో ఎలాంటి సందిగ్ధం లేదని చెప్పవచ్చు.

## భూ సమస్య పరిష్కారం కాలేదని టవర్ ఎక్కిన రైతు

### హామీ ఇచ్చి కిందికి దింపిన పోలీసులు



**రాయచోటి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి పరిధిలోని ఎగువ అబ్బవరం గ్రామం కొత్త కురవపల్లి కు చెందిన గోవిందు రామమోహన్ అనే రైతు ఆదివారం సాయంత్రం సెల్ టవర్ ఎక్కి కలకలం సృష్టించాడు. ఈ విషయం తెలుసుకున్న చుట్టుపక్కల ఉన్న జనం, పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అటు ప్రజలు ఇటు పోలీసులు ఎవరు ఎన్ని విధాలుగా చెప్పినా రామమోహన్ టవర్ దిగలేదు. తనకు ఎన్నో ఏళ్లుగా భూ సమస్య ఉందని, తన భూమి తనకు చెందకుండా గొనిపల్లి ఆంజనేయులు అనే వ్యక్తి అడ్డుపడుతున్నారని, పలుమార్లు దాడి చేసి తనను కొట్టించారని బాధితుడు టవర్ పైనుంచి కేకలు పెడుతూ చెప్పాడు. అర్బన్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు కల్పించుకొని భూ సమస్య పరిష్కారానికి మేము సహకారం పరిష్కారం అయ్యేలా చూస్తామని బాధితుడిని కింది నుంచి తెలిపారు. మా మాట విని క్రిందికి దిగి వస్తే మేము దగ్గర ఉండి మీ సమస్య పరిష్కరిస్తామని పోలీసులు రామమోహన్‌కు హామీ ఇచ్చారు. మీపై నమ్మకంతో దిగుతున్నానంటూ పరిష్కారం కాకుంటే ఆత్మహత్య చేసుకుంటా అని చెప్పి టవర్ నుంచి బాధితుడు రామ్మోహన్ కిందికి దిగి వచ్చాడు. వెంటనే పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.

## చలనచిత్రాల్లో స్మగ్లింగ్‌ను గౌరవంగా చూపిస్తున్నారు

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**వాడ,డిసెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** స్మగ్లర్స్ వ్యవస్థకు, ముఖ్యంగా ఎర్రచందనం స్మగ్లింగ్ లాంటి క్రూరమయిన దొంగ వ్యాపారాన్ని గౌరవంగా చూపిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ ఆరోపించారు. హింసాయుత నేర ప్రవృత్తిని తగ్గేది లేదు అని డైలాగులు కొడుతూ ప్రోత్సహించి, హీరో వర్షిప్‌ను యువకులలో కల్పించేవిధంగా పుష్ప సినిమా ను తీశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా విజయవాడ ఆయన మీడియాతో మాట్లాడుతూ అ బడుద్ధాయి సినిమాకు రాయతీలు ప్రకటించి ప్రజలపై భారం మోపడానికి నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం అసలు మొదటి ముద్దాయి అని అన్నారు. ఏదైనా సందేశాత్మక చిత్రానికి రాయితీలివ్వవచ్చునని ఎందుకంటీ ఈ అమాయక ప్రజలు అలాంటి సినిమాలకు ఆదరణ యివ్వరని అన్నారు. సినిమాకు పెట్టుబడి ఎక్కువయిందని కోట్లకు పడగ లెత్తే పెత్తందారులు, పెట్టుబడిదారులు మోరను ఆలకిస్తారా.. పుష్పా సినిమాను సభ్యతతో కూడిన కుటుంబాలు కలసి థియేటర్‌లో కూర్చొని చూడగలమా లేస్తే ఒకసారి , కూరుచుంటి ఒకసారి అనే వ్యంగ్య సంభాషణలు ఏ కళకు నిదర్శనమని నారాయణ ప్రశ్నించారు. ప్రముఖ సినిమా ఆదర్శ నటులు అల్లు తరం వారు ఇటువంటి సినిమాలు తీసి ప్రోత్సహించడమా.. అని నిలదీశారు. బాధితకుటుంబానికి పుష్ప యాజమాన్యం యిచ్చే ముదనష్టపు ఆర్థికసాయాన్ని తిరస్కరించాలని సూచించారు. ప్రభుత్వం, సభ్యసమాజం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని, త్వరలో మావంతు సహాయం ప్రకటిస్తానుని నారాయణ స్పష్టం చేశారు.

## సనాతన ధర్మానికి అర్థం తెలియని రాహుల్

### బిజెపి అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ



**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగమన్నా,సనాతనధర్మమన్న అర్థం తెలియని స్థితిలో లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఉన్నారని బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఎప్పుడూ చూడనటువంటి దారుణాలను పార్లమెంట్‌లో చూశామన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వీడియో పేరుతో బీజేపీని బూచిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని యామిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా మాటలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. సనతాన ధర్మం అంటే రాహుల్ గాంధీకి అర్థం తెలుసా?, రాజ్యాంగ వ్యతిరేకులుగా గాంధీ కుటుంబం తయారైందని యామిని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ అంబేడ్కర్, పేదల పథకాలకు గాంధీ కుటుంబం వ్యతిరేకమంటూ ఆమె మండిపడ్డారు. దేశ విద్రోహశక్తులుగా రాహుల్, ప్రియాంక గాంధీ తయారయ్యారని యామిని ధ్వజమెత్తారు.

## ఐటీ శాఖలో పలువురికి ఇన్‌చార్జ్ బాధ్యతలు

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాచార సాంకేతికశాఖ(ఐటి)లోని పలువురు అధికారులకు వివిధ ఇన్‌చార్జ్ బాధ్యతలను కేటాయిస్తూ ఆశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్‌వర్మను ఏపీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ ఏజెన్సీ ఇన్‌చార్జ్ సీఈవోగా నియమించారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అధికారి జి.గణేష్‌కు మార్‌కు ఏపీ ఐటీ అకాడమీ సీఈవో బాధ్యతలు అప్పగించారు. ఆర్టీజీఎస్ సీఈవో దినేష్‌కుమార్ ను ఇ-ప్రగతి అథారిటీ సీఈవోగా, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్‌ను తిరుపతిలోని ఐఐడీటీ డీజీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏపీటీఎస్ ఎండీ ఎం.రమణారెడ్డి శాప్‌నెట్ సీఈవో ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో పోస్టులు కేటాయించారు.

ఆయా అధికారులకు అప్పగించిన ఇన్‌చార్జ్ బాధ్యతలు వెంటనే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఏడుగురు డిఎంహెచ్‌ఒల బదలీ

**విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుగురు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. వారిలో ఐదుగురికి ఉత్తరాంధ్రలోనే పోస్టింగులు ఇచ్చారు.

వైకాపా ప్రభుత్వ హయాం నుంచి తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వ్యవహరిస్తూ వివాదాస్పద వ్యక్తిగా విమర్శలు ఎదుర్కొన్న డాక్టర్ యు.శ్రీహరిని విశాఖ కేజీహెచ్‌లో సీఎస్‌ఆర్‌ఎంఒగా నియమించారు. చిత్తూరు, నెల్లూరు డీఎంహెచ్‌ఒలు ప్రభావతీదేవి, పెంచలయ్యలను అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, రంపచోడవరానికి అదనపు డీఎంహెచ్‌ఒలుగా బదిలీ చేశారు. ఏలూరు డీఎం హెచ్‌ఒ శర్మిష్ఠను కృష్ణా జిల్లా డీఎంహెచ్‌ఒగా, ఇక్కడ పనిచేసే గీతాబాయిని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రధాన వైద్య అధికా రిగా, విజయనగరం డీఎంహెచ్‌ఒ భాస్కరరావును అదే హోదాలో మన్యం జిల్లాకు బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లా అధికారి మీనాక్షిని విశాఖకు బదిలీ చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులిచ్చింది. డిప్యూటీ సివిల్ సర్జన్లు పది మందికీ సివిల్ సర్జన్లుగా పదోన్నతి కల్పిస్తూ శ్రీకాకుళం శ్రీసత్యసాయి విజయనగరం, నెల్లూరు, చిత్తూరు, ఏలూరు, తిరుపతి, కర్నూలు, అనకాపల్లి ప్రకాశం జిల్లాల డీఎంహెచ్‌ఒలుగా నియమించారు.

## బీఎండబ్ల్యూ కారును అటవీ శాఖకు అప్పగించిన సీఎస్

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎర్రచందనం స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న రెండు ఖరీదైన బీఎండబ్ల్యూ కార్లలో ఒకదాన్ని వినియోగించుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్. ఇటీవల అటవీ శాఖాధికారులకు తిరిగి ఇచ్చేశారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పరిధిలో నమోదైన కేసులో ఓ ఎర్రచందనం స్మగ్లర్ నుంచి స్వాధీనం చేసు కున్న బీఎండబ్ల్యూకారునుఅటవీ శాఖ ముఖ్య కార్యదర్శి పోస్టులో ఉన్న వారి వినియోగం కోసం 2017 నవంబరులో ఆశాఖ కేటాయించింది. అప్పట్లో ఆ పోస్టులో అనంతరాము ఉన్నారు. ఆ తర్వాత ఆ స్థానంలోకి వచ్చిన నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు ఆ కారును అప్పగించారు. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న ఆయన ఇటీవల ఆ కారును అటవీ శాఖకు తిరిగి ఇచ్చేశారు.

2015 ఫిబ్రవరిలో అప్పటి అటవీ శాఖ మంత్రిఅదనపు ప్రైవేటు కార్యదర్శికి కేటాయించిన బీఎండబ్ల్యూకారుతో పాటు ఇన్నోవా వాహనాలు ఎక్కడున్నాయో ఇంకా తేలలేదు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చీరాల-1 టౌన్, కారంచేడు పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన సౌత్ కోస్టల్ రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి



**చీరాల, డిసెంబరు 22, ప్రభాతవార్త:** కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం వలన నేరాలను నియంత్రించవచ్చని సౌత్ కోస్టల్ రేంజ్ డీఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాటి తెలిపారు. ఆదివారం జిల్లాలోని చీరాల-1 టౌన్, కారంచేడు పోలీసు స్టేషన్‌లను ఐజీ ఆకస్మిక తనిఖీ చేసి శాంతి భద్రతల పరిస్థితులు, ట్రాఫిక్‌సమస్యల గురించి, ఎక్కువగా చోటుచేసుకునే నేరాల గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. నేరం నియంత్రణలో పోలీసు అధికారులు తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ కోస్టల్ రేంజ్ ఐజీ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా బాపట్ల జిల్లాలోని చీరాల -1టౌన్, కారంచేడు పోలీసు స్టేషన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి, శాంతి భద్రతపరిరక్షణ, పెండింగ్ కేసులు త్వరితగతిన చేధించడం గురించి, ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా అప్రమత్తం చేయు విధానం గురించి పోలీసు అధికారులతో చర్చించి అనేక సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న డిజిటల్ అరెస్టుల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వాట్సప్ ద్వారా కాల్స్ చేసి కస్టమ్స్, సీఐడీ, విజిలెన్స్ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులమని బెదిరింపులు వచ్చినప్పుడు మనోధైర్యం కోల్పోకుండా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఒక వేళ ఏదైనా సైబర్ మోసం వలన డబ్బులు కోల్పోతే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు. పోలీసు అధికారులు సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చైతన్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ నేర నియంత్రణ కొరకు కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం వలన మెరుగైన సేవలను ప్రజలకు అందించవచ్చని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఐసీ చీరాల వన్ టౌన్ పోలీసు స్టేషన్, రామాపురం బీచ్ ప్రాంతాలలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటుకు సాధ్యసాధ్యాలను పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే చీరాల పట్టణ, రూరల్, సముద్ర తీర ప్రాంతాలలో విస్తృతంగా సీసీ కెమెరాలను, మైకులను ఏర్పాటు చేసి వాటన్నింటిని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. తద్వారా అనుమానస్పద పరిస్థితులు ఉంటే మైక్ ద్వారా స్థానిక విధుల్లో ఉన్న సిబ్బందిని(లేక) ప్రజలను అప్రమత్తం చేయడానికి అవకాశం ఉంటుందని ఈ విషయం గురించి ఐజీ చర్చించినట్లు త్వరలోనే దీని కార్యచరణకు ముందడుగులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజీతో పాటుగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, చీరాల డీఎస్పీ మొయిన్, స్థానిక సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలి: రాజిందర్ చౌదరి



యువజన బృందానికి కొండపల్లి బొమ్మలు,యోగ్యత పత్రాలు అందిస్తున్న ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) సహాయ సంచాలకులు రాజిందర్ చౌదరి

**విజయవాడ: డిసెంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** కాలానుగుణ మార్పులు,అభివృద్ధి స్వయం వీక్షణం భవిష్యత్ ప్రపంచ దార్శినీకతకు ప్రయోజనకరంగా ఉంటాయని విజయవాడ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) సహయ సంచాలకులు రాజిందర్ చౌదరి అన్నారు.ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలి, స్వయం వీక్షణతో సంగ్రహించే అంశాలు మరపుకు అవకాశం ఇవ్వవు. చారిత్రకు ఆనవాళ్ళుగా నిలుస్తాయన్నారు. 2024 మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సెక్టార్‌లో ఉద్యోగాల కల్పనతో పాటు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సామర్థ్యాలకు గొప్ప అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువ సంగం ప్రతినిధులతో బేటీ అయిన చౌదరి పలు అంశాలపై వారితో సంభాషించారు.ఆయా విషయాలకు సంబంధించి విశ్లేషణాత్మక విషయాలు ప్రస్తావించారు. ప్రభుత్వం వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్2025 (వేవ్స్ 2025)ని నిర్వహిస్తోందని, ఇది క్రియేటివ్ మైండ్‌ల(సృజనాత్మక మేధావుల)కు కొత్త సత్యాన్వేషణకు అవకాశం కల్పింపిస్తుందన్నారు. విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ (ఇబిఎస్‌బి) కార్యక్రమంలో భారత ప్రభుత్వం చొరవతో దేశంలోని వివిధ రాష్ట్రాలకు యువతకు ఎక్స్‌పోజర్ టూర్‌లో భాగంగా యువ సంగమ్ లో యువజన సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు.నిపుణులతో కూడిన యువకులు ఉత్తరప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందినవారు, EBSB కోసం ఆంధ్ర ప్రదేశ్‌తో జతకట్టే రాష్ట్రంగా ఉన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 5 నుండి 9 వరకు న్యూఢిల్లీలో జరగనున్న WAVES-2025లో యువ సంగంలో అతను ప్రదర్శన ఇచ్చాడు. వినోద రంగంలో 2.60 ట్రిలియన్ డాలర్ల విలువైన మార్కెట్‌లో ఉద్యోగ మరియు వ్యవస్థాపక అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా వేవ్స్ ఒక అడుగు అని చౌదరి అన్నారు. ఎక్‌భారత్ శ్రేష్ట విజయవాడకు చెందిన రిజిస్ట్రార్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డాక్టర్ అయోన్ కె తరఫ్దర్ మాట్లాడుతూ యువ సంగం అనుభవంతో విభిన్న సంస్కృతులపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. యువ సంగం కార్యక్రమంలో డీన్ (విద్యార్థి వ్యవహారాలు) ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట కృష్ణ కుమార్ సాధు, విజయవాడ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ లీ భాను చిత్ర మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ చంద్ర కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు కొండపల్లికి చెందిన చెక్క హస్తకళలు మరియు సర్టిఫికేట్ అందజేస్తారు.

## పారదర్శక పత్తి కొనుగోళ్లకు సీసీ కెమెరాలు తప్పనిసరి

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** పత్తి కొనుగోలు చేసే మార్కెట్ కమిటీ కేంద్రాలు జిన్నింగ్ మిల్లులు/సీసీఐ కొనుగోలు కేంద్రాలు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల మోసాలను అవినీతిని అరికట్టవచ్చని హైకోర్టు పేర్కొంది. పారదర్శక పత్తి కొనుగోళ్లకు సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని తేల్చిచెప్పింది. తద్వారా రైతులు ఉత్పత్తి చేసిన పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని తెలిపింది. జిన్నింగ్ మిల్లులతో అనుసంధానం చేస్తూ వారంలో సీసీ కెయెరాలను ఏర్పాటు చేయాలని గుంటూరు మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఈ మేరకు కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. పత్తిలో తేమ శాతం ఎక్కువ ఉందని, నాణ్యత సక్రమంగా లేదని, తూకాలను తారుమారు చేస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను దోపిడీ చేస్తున్నారంటూ గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన బి.అశోక్ సీసీఐ మాజీ మేనేజర్ జి.సాయి ఆదిత్య హైకోర్టులో వ్యాజ్యం వేశారు. మోసాలను అరికట్టేందుకు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గుంటూరు కలెక్టర్ ఆదేశాలిచ్చినా అమలు కావడం లేదన్నారు. పిటిషనర్ల వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని పేర్కొన్నారు.

## అదాని ముడుపుల కేసుపై పిఎం, సిఎం, డి.సిఎం ఎందుకు మాట్లాడటం లేదు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు



సీపీఎం నగర మహాసభలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్ బాబురావు

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** అదానీ ముడుపుల కేసుపై మోడీ, చంద్రబాబు, పవన్ ఎందుకు మాట్లాడటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు అన్నారు. సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ 23వ మహాసభలు ఆదివారం ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా పైపులు రోడ్డు సెంటర్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. నగర కార్యదర్శి రమణారావు అధ్యక్షత నిర్వహించిన ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. అవినీతి చేసిన అదాని లాభాలు కోసం ప్రజలపై కరెంటు ఛార్జీల భారాలను వేస్తున్నారని మండిపడ్డారు.కాకినాడ పోర్టులో పట్టుకున్న 40వేల కోట్ల రూపాయల బియ్యం ఏమైందని ప్రశ్నించారు. అక్రమ బియ్యాన్ని అరికట్టేందుకు రేషన్ డిపోల్లో నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎమ్మెల్యేలు వరద సమయంలో కనిపించలేదని తెలిపారు. కానీ సిపిఎం శ్రేణులు 15కేంద్రాల్లో లక్షలాది బాధితులకు భోజనాలు అందించామని తెలిపారు. పవన్ కళ్యాణ్‌ను బిజెపి పావుగా వాడుకొని మతోన్మాదాన్ని రాష్ట్రంలో ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అనంతరం మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు వెల్లంకి కృష్ణ మోహన్ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి నాయకులు, కార్యకర్తలు పూలతో నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి కాశినాథ్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం కార్యకర్తలు, ప్రజలు, వివిధ వర్గాల కార్మికులు పాల్గొన్నారు.

## నిలిచిన ఇ-ఆఫీస్ సేవలు

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ సేవలు సాయంత్రం నుంచి నిలిచి పోయాయి. ఈ నెల 26వ తేదీ ఉదయం మళ్లీ ఇ-ఆఫీస్‌ని పునర్దురించనున్నారు. ప్రస్తుతం ఇ-ఆఫీసులో 6.2 వెర్షన్‌ను వినియోగిస్తున్నారు. దాన్ని 7.0కి అప్‌గ్రేడ్ చేస్తున్నారు.దీని వలన ఇ- ఆఫీస్ సేవలు మరింత వేగంగా, నాణ్యంగా అందుబాటులోకి వస్తాయి.

# క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు మెండు

### ప్రారంభమైన రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్ బాల్ పోటీలు




సమావేశంలో మాట్లాడుతున్న ప్రాంతీయ వ్యాయామ విద్యా పర్యవేక్షకులు మహబూబ్ బాషా

**కోవూరు,(నెల్లూరు) డిసెంబరు 22 ప్రభాతవార్త :** క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా, ఉద్యోగావకాశాల్లో ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ కోటాను రెండు నుంచి మూడు శాతంకు పెంచిందని ప్రాంతీయ వ్యాయామ విద్యా పర్యవేక్షకులు మహబూబ్ బాషా తెలిపారు. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం 53వ రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్ బాల్ పోటీల ప్రారంభం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో క్రీడా రంగంలో మరిన్ని ప్రోత్సాహాలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఒలంపిక్స్‌లో మెడల్ సాధిస్తే 7 కోట్ల రూపాయలు సంబంధిత క్రీడాకారులకు నగదు నజరానా ఉంటుందని ప్రకటించిందన్నారు. దీంతో క్రీడాకారులు మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలోని 16 జిల్లాల నుంచి ఈ హ్యాండ్ బాల్ పోటీల్లో క్రీడాకారులకు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర జట్టుకు వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఎంపికైన ఈ రాష్ట్ర జట్టు త్వరలో బీహార్‌లో జరగనున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు క్రీడాభివృద్ధి ప్రభుత్వ పాఠశాలల్లో మరింత ప్రోత్సహించేందుకు గానూ రాష్ట్రంలో ఉన్న 40 వేల పాఠశాలలకు 13 కోట్ల మేర క్రీడా పరిక రాలకు నిధులు మంజూరు చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ విద్యా సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రభా కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీదేవి, జిల్లా హ్యాండ్ బాల్ కమిటీ కన్వీనర్ విక్టర్, ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. రామాంజనేయులు పలు విషయాలను క్రీడా కారులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పా టూరు గ్రామ నాయకులు శ్రీధర్‌రెడ్డి, రవీం ద్రరెడ్డి, మురళి, మధు, సుకుమార్, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వెంకటేశ్వర్లు నాయుడు, 16 జిల్లాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యా యులు ఉన్నారు.

## శ్రీతేజ్‌ను పరామర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్


**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 22, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్ వ్యవహారంలో రాజకీయ నేతలు కూడా రెండు పక్షాలుగా విడిపోయారు. అధికార కాంగ్రెస్ ఒకవైపు, విపక్షాలు మరోవైపు నిలిచాయి. తాజాగా, కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ హీరో అల్లు అర్జున్‌కు మద్దతు పలికారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలపాలైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం సదరు బాలుడు కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ బాలుడిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శ్రీతేజ్ తండ్రి, కుటుంబ సభ్యులతో మాట్లాడిన బండి సంజయ్, సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, స్థానిక బీజేపీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన బండి సంజయ్శ్రీ తేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచిన బండి సంజయ్ పరస్పర రాజకీయ విమర్శలను బంద్ చేయాలని కోరారు.

# కాళహస్తీశ్వరాలయంలో కొత్త కౌంటర్లు

### ప్రణాళికలను పరిశీలించిన ఇఓ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబరు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణల్లో భాగంగా పలుమార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇఓ టి.బాపిరెడ్డి ఆదివారం తెలిపారు.ఆయన ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ కిషోర్‌లు రూపొందించిన ప్లాన్లపై సుదీర్ఘంగా చర్చించారు.మహాశివరాత్రి లోపల సన్నిధివీధిలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా కొత్త రోడ్లను నిర్మించాలని ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.ఈ మేరకు ఆదివారం మండల సర్వేయర్‌తో స్వర్ణముఖి నదీ ఒడ్డున ఉన్న ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక సర్వే జరిపినట్లు వివరించారు. ఆలయం వద్ద రద్దీని క్రమబద్ధీకరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కాగా జలవినాయక ఆలయం సమీపం నుంచి టూరిస్టు బస్టాండ్ వరకు స్వర్ణముఖి నదీ కరకట్టపైనే రోడ్డు వస్తుంది. కాగా మరో రోడ్డు బిక్షాల గాలిగోపురం నుంచి రాముల వారి మందిరం వరకు నిర్మాణం జరుగుతుంది. రెండు రోడ్లతో ట్రాఫిక్ సునాయాసంగా కదలి వెళ్ళు అవకాశం ఉంది. ప్రస్తుతం అభిషేకం టిక్కెట్ల కౌంటర్ దక్షిణ గోపురం వద్ద ఉన్నాయి. అలాగే రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు జారి కౌంటర్లు అక్కడక్కడా విసిరేసినట్లు పాతాళ వినాయక ఆలయం,దక్షిణ గోపురం వద్ద ఉన్నాయి. అయితే ఈ టిక్కెట్లను కొనుగోలు చేయటానికి భక్తులు తిప్పలు పడుతున్నారు. ఇఓగా బాపిరెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు.ఎప్పటికప్పుడు భక్తులకు అందించే సదుపాయాల గురించి ఇఓ బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డితో ముందడుగు వేస్తున్నారు. గతంలో రూపొందించిన మాస్టర్‌ప్లాన్ మేరకు రాబోవు వేసవి కాలంలో వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా కౌంటర్లనుమార్చుతున్నారని ఇఓ బాపిరెడ్డి వివరించారు. కొత్త కౌంటర్లలో టిక్కెట్లు కొనుగోలు చేసినవారు 2వ గోపురం నుంచి క్యూలైన్లలోనే మండపాలకు వెళ్ళే విధంగా రూపొందించామన్నారు.





విశాఖ రైల్వే స్టేషన్‌లో హైటెన్షన్ విద్యుత్తు వైర్లను

# ఈడ్చుకెళ్లిన రైలు

## తప్పిన పెను ప్రమాదం

- వార్త 8లో..



# జీవీఎంసీకి పిఆర్ఎస్ఐ జాతీయ స్థాయి పురస్కారం


## ఉత్తమ ప్రజా అవగాహన కార్యక్రమం కేటగిరిలో ప్రథమ స్థానం - జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.




**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా 2024 జాతీయ స్థాయి పురస్కారం "ఉత్తమ ప్రజా అవగాహన కార్యక్రమం" కేటగిరిలో గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థకు నగరపాలక సంస్థకు ప్రథమ స్థానం లభించింది. ఈ పురస్కారం విశాఖ నగర ప్రజల సంపూర్ణ సహకారంతోనే లభించిందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. 2024 డిసెంబర్ 20 నుండి 22వ తేదీ వరకు ఛత్తీస్గఢ్ రాష్ట్రం రాయపూర్ లో జరిగిన 46 వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ చతిస్గడ్ ఉప ముఖ్యమంత్రి విజయ శర్మ ప్రారంభోత్సవం చేయగా ఈ జాతీయ స్థాయి అవార్డును 21వ తేదీ శనివారం ఈ కాన్ఫరెన్స్ లో ఫార్మర్ నేషనల్ ఎస్టీ కమిషన్ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ నందకుమార్ సాయి, పిఆర్ఎస్ఐ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ అజిత్ పాఠక్, నేషనల్ జనరల్ సెక్రెటరీ, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి నుండి జీవీఎంసీకి దక్కిన ఈ జాతీయ స్థాయి అవార్డును జీవీఎంసీ తరఫున అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎన్.నాగేశ్వరరావు ఆదివారం స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, పర్యావరణహితమైన, సుందర నగరంగా విశాఖ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ అనేక కార్యక్రమాలను చేపడుతోందని, అందులో భాగంగా 2023 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు జీవీఎంసీ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలైన ఎకో-వైజాగ్ , స్వచ్ఛ సర్వేక్షన్ , సీజనల్ వ్యాధుల నియంత్రణ, వ్యర్థాల విభజన,హోమ్ కంపోస్టింగ్,కమ్యూనిటీ గార్డెనింగ్, నీటి పొదుపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలన తదితర అంశాలపై విశాఖ నగర ప్రజలను చైతన్యపరుస్తూ, పలు అవగాహన కార్యక్రమాలలో పాల్గొనేలా వారిని భాగస్వామ్యం చేస్తూ నిత్యం వారికి అవగాహన పరిచినందుకుగానూ జివిఎంసి కు 'ఉత్తమ ప్రజా అవగాహన కార్యక్రమం'కేటగిరిలో ప్రథమ స్థానంగా పిఆర్ఎస్ఐ గుర్తించి ఈ జాతీయ స్థాయి పురస్కారం లభించిందని అన్నారు. ఈ

- తరువాయి 8లో..








# కిటకిటలాడిన ఆర్కే బీచ్

8 లో

## అరకులో వెలవెలబోతున్న సందర్శిత ప్రాంతాలు

తుఫాన్ ప్రభావంతో అరకులోయ కు తగ్గిన పర్యాటకులు

# రెండు లక్షల మంది రైతులకు రూ.59 కోట్లు బోనస్ పంపిణీ చేసిన విశాఖ డెయిరీ

## మాడుగుల అభివృద్ధికి సహకరించండి





- ఎమ్మెల్యే బండారు
- విశాఖ డెయిరీకి అందరి సహకారం ఉండాలి
- నిరంతరం రైతు సేవలోనే .. చైర్మన్ ఆనంద్ కుమార్

**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

విశాఖ డైయిరీ తన పరిధిలో గల రెండు లక్షల పదివేల మంది పాడి రైతులకు 59 కోట్ల 17 లక్షల ఒక వెయ్యి 177 రూపాయల బోనసును చెక్కులు రూపంలో అందజేశారు. ఆదివారం మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గల తులసీ కళ్యాణ మండపంలో జరిగిన పాడి రైతుల సమావేశంలో డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, డైయిరీ డైరెక్టర్ పిల్ల రామాకుమారి చేతుల మీదుగా చెక్కులను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘాల వారిగా రైతులకు చెక్కులను అందజేసి

- తరువాయి 8లో..

# ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ ఆదివారం నగరంలో కొత్తగా వచ్చిన నాలుగు బస్సులను ప్రారంభించారు. స్థానిక మద్దిలపాలెం డిపోలో ఈ కార్యక్రమం జరిగింది. ఒక సూపర్ లగ్జరీ, మూడు ఎక్స్ప్రెస్ బస్సులను మంత్రి సందర్భంగా ప్రారంభించారు. ఈ బస్సులు విశాఖ నుంచి పాడేరు, విజయనగరం, అమలాపురం రూట్లో ప్రయాణిస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో మరికొన్ని కొత్త బస్సులు వస్తాయని వీటితో పాటు రాష్ట్రానికి రెండు వేల ఇ.వి. బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలియజేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలోనే నెరవేరాల చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి అవార్డులు అందజేశారు.

# మంగళపాలెంలో డా.విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించిన ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

కొత్తవలస మండలం మంగళపాలెంలో డా.విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రిని ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. ఈ ఆసుపత్రి 100 పడకలతో కూడిన మల్టీ-స్పెషాలిటీ సౌకర్యాలను కలిగి ఉంది. ఉప్పలపాటి వెంకటపతి రాజు తన సతీమణి డా. విజయశ్రీ ఉప్పలపాటి స్మారకార్థం ఉప్పలపాటి ఫౌండేషన్ ద్వారా రూ. 15 కోట్ల విరాళంతో ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ తిరుపతి రాజు దాతృత్వానికి అభినందనలు తెలియజేశారు. ఈ ప్రాంతంలో ప్యాలియేటివ్ కేర్ సౌకర్యాలతో కూడిన మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రి స్థాపన, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తుల జీవితాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఉత్తమ కనెక్టివిటీ, రోగి-కేంద్రిత సేవలపై నిబద్ధత, కార్యాచరణ సమర్థతపై దృష్టి సారించడం ద్వారా, ఈ ఆసుపత్రి భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నానని ఎంపీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ ముకుందం శర్మ, జస్టిస్ అమర్నాథ్ గౌడ్, శ్రీ కె.వి. చౌదరి పాల్గొన్నారు



# దేవిన్సీ థాయి స్పా సెంటర్ గుట్టురట్టు

**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

నగరం నడిబొడ్డున గల విఐపి రోడ్డు టైకూన్ రెస్టారెంట్ దగ్గరలో ఒక బిల్డింగ్ లో ఐదో అంతస్తులో నిర్వహిస్తున్న దేవిన్సీ థాయి స్పా సెంటర్ లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈ స్పా యజమాని సుతారి వంశీధర్ డబ్బుకు ఆశపడి ఈ స్పా సెంటర్ కు వచ్చిన కస్టమర్లకు అందమైన అమ్మాయిలకు డబ్బుఆశ చూపించి వారితో మసాజ్ చేయించడమే కాకుండా వ్యభిచారం కూడా చేయిస్తున్నట్టు సమాచారం అందుకున్న మూడవ పట్టణ పోలీస్ దృష్టికి వచ్చింది. దాంతో పోలీసులు ఈ స్పా సెంటర్ పై రైడ్ చేసి నలుగురు ఖాతాదారులతో పాటు, నలుగురు అమ్మాయిలను అదుపులోకి తీసుకున్నారు . ఈ స్పా సెంటర్ యజమాని సుతారి వంశీధర్ మరో నలుగురను అరెస్టు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్ కు పంపించారు. అలాగే బాధిత మహిళలును శక్తి సదన్ హోమ్ నకు తరలించారు.



## పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రాక నేడు

**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు సోమవారం విశాఖ నగరానికి రానున్నారు. స్థానిక కైలాసపురం లోని సాగరమాల కన్వెన్షన్ హాల్లో జరగనున్న రెండవ దశ రోజ్గార్ మేళాలో ఆయన పాల్గొననున్నారు.



తలారివానిపాలెం గుండం చెరువును

# పరిరక్షించి అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు.

8 లో..

# కిటకిటలాడిన ఆర్కే బీచ్




**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలతో జనం అంతా ఇళ్ళకే పరిమితమయ్యారు. శని, ఆదివారాలు సెలవులు రావడంతో జనం మళ్ళీ ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. దీంతో ఆదివారం విశాఖ ఆర్కే బీచ్ అంతా జనసంద్రమైంది. ఆర్కే బీచ్ లో కోతకు గురైన తీర ప్రాంతాన్ని చూసేందుకు చాలామంది వచ్చారు. అలాగే కురుసుర మ్యూజియంతో పాటు, వివిధ మ్యూజియంలు తిలకించేందుకు జనం క్యూ కట్టారు. ఇది ఇలా ఉండగా ఇది పర్యాటక సీజన్ కావడంతో ఛత్తీస్గఢ్ పశ్చిమబెంగాల్, ఒడిస్సా ప్రాంతాలకు చెందినవారు ఆర్కే బీచ్ లో ఎక్కువగా కనిపించారు.న

# అరకులో వెలవెలబోతున్న సందర్శిత ప్రాంతాలు

## తుఫాన్ ప్రభావంతో అరకులోయ కు తగ్గిన పర్యాటకులు



**అరకులోయ,డిసెంబర్, 22, ప్రభాతవార్త**

తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అరకులోయ లో పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గింది. గతవారం వీకెండ్ శని, ఆదివారాల్లో అరకులోయకు వేలాదిగా తరలివచ్చిన సందర్శకులు ప్రస్తుతం వందల సంఖ్యలో ఇక్కడి అందాలను తిలకించడానికి విచ్చేస్తున్నారు. దీంతో అరకులోయ లోని ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్, రణజిల్లెడ జలపాతా లు పర్యాటకులు లేక వెలవల బోతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలు వలన పొగమంచు కూడా తక్కువగా ఉండడం కూడా పర్యాటకలు సంఖ్య తగ్గడానికి ఓ కారణంగా చెప్పవచ్చు. నవంబర్, డిసెంబర్ నెలలో పర్యాటకులతో రద్దీగా ఉండే అరకులోయ సందర్శిత ప్రాంతాలు ప్రస్తుతం పర్యాటకు లేక వేలవేల బోతున్నాయి. కొద్ది రోజుల క్రితం అరకలోయ లో ఐదు డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదు కాగా, నేడు 14 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతల నమోదు అవుతున్నాయి. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల వలన ఇక్కడికి వచ్చే పర్యాటకల సంఖ్య లో కూడా మార్పులు వస్తున్నాయి. దీంతో పర్యాటకం పై ఆధారపడి జీవిస్తున్న అనేక నిరుపేద కుటుంబాలు పర్యాటకుల రాక కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాదిలో అల్పపీడన ప్రభావం కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఎక్కువగా వర్షాలు కురిసాయి . రాబోయే రోజుల్లో గత వైభవాన్ని తలపించేలా వాతావరణం ఉంటే ఇక్కడకు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# జీవీఎంసీకి పిఆర్ఎస్ఐ జాతీయస్థాయి పురస్కారం

(మొదటి పేజీ నుంచి)

విషయమై జీవీఎంసీ ప్రజా అవగాహన కార్యక్రమాలపై అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి కాన్ఫరెన్స్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఎకో–వైజాగ్ కప్పులను అతిథులకు నిర్వాహకులకు అందజేశారు. జీవీఎంసీ నిత్యం చేపడుతున్న పలు అభివృద్ధి , ప్రజా అవగాహన కార్యక్రమాలకు ముఖ్యంగా విశాఖ నగర ప్రజలు , విశాఖ నగర మేయర్ , వార్డు కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లు, నివాసిత సంక్షేమ సంఘాలు,ఫిలిం సెలబ్రిటీలు, స్పోర్ట్స్ సెలబ్రిటీలు, ఎస్.హెచ్.జి మహిళలు, ఆర్పీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ–ప్రైవేటు సంస్థలు , విద్య సంస్థలు , ఎన్జీవో సంస్థలు సహకారం వలనే జీవీఎంసీ కి ఈ జాతీయ స్థాయి పురస్కారం లభించిందని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పురస్కార ప్రదానోత్సవంలో పి.ఆర్.ఎస్.ఐ. నేషనల్ సౌత్ వైస్ ప్రెసిడెంట్ యు. ఎస్.శర్మ, రాయపూర్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ సాహిద్ అలీ, వైజాగ్ చాప్టర్ చైర్మన్ ఎం కె వి ఎల్ నరసింహ ( కాళీ) తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల మంది రైతులకు

# రూ.59 కోట్లు బోనస్ పంపిణీ చేసిన విశాఖ డెయిరీ

## మాడుగుల అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ నుంచి)

అభినందించారు. అనంతరం జరిగిన సభలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి విశాఖ డైరీ రైతులు సేవలో నిమగ్నమై ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రైతులకు పాడి అభివృద్ధి పాటు విద్యా వైద్యం రంగాల్లో కూడా ఎంతో ప్రాధాన్యత గెలిపిస్తూ దేశంలోనే ఉత్తమ డైయిరీ గా నిలిచిందన్నారు. అయితే పరిస్థితులు కారణంగా కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ మరల నిలదొక్కుకునే విధంగా కృషి జరుగుతుందని చెప్పారు. గత ప్రభుత్వం డైరీని దెబ్బ కొట్టాలనే ఉద్దేశంతో అమూల్ డైరీకి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వపరంగా అడుగులు వేసిందని, కానీ విశాఖ డైరీ మాత్రం రైతుల మధ్య పుట్టిందని కాబట్టి ఎన్ని కంపెనీలు వచ్చిన ఇబ్బందు ఉండదని చెప్పారు. రైతు సంక్షేమానికి విశేష కృషి చేస్తున్న విశాఖ డైరీ వెనుకబడ్డ మాడుగుల నియోజవర్గ అభివృద్ధికి తగు సహకారం అందించాలని కోరారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతి కానీ, రహదారులు విస్తరణ కానీ, విద్యారంగ అభివృద్ధి కానీ , ఉపాధి కల్పన అవకాశాలు కానీ లేవన్నారు. కాబట్టి డైరీ వారు పెద్ద మనసుతో ఆలోచన చేసి ఏదో ఒక అవకాశాన్ని ఈ ప్రాంతంలో కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భవిష్యత్తులో పూర్వ మాదిరిగానే తమతో కలిసి రావాలని చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ బాబు మాట్లాడుతూ తన తండ్రి తులసి రావు డైయిరీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, చివరి నిమిషం వరకు రైతుల సంక్షేమం కోసమే ఆలోచన చేశారని చెప్పారు. నేను బాధ్యత చేపట్టిన తర్వాత ఏడాది కాలంలో కూడా తన తండ్రి ప్రవేశపెట్టిన పథకాలను మరింత మెరుగుపరిచి రైతులకు మేలైన సంక్షేమాన్ని అందించాలని మన తపనని చెప్పారు. మార్కెట్లోకి అనేక ప్రైవేట్ సంస్థలు వచ్చాయని ఇప్పటికే కొన్ని సంస్థలు మూతపడ్డాయి అన్నారు కానీ నాణ్యతతో కూడిన సేవలందిస్తున్న విశాఖ డైరీ మాత్రం ఎప్పుడు చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు అందుకు ప్రతి రైతు సంఘాల ద్వారా నాణ్యమైన పాలను అందజేయాలని కోరారు. తద్వారా మార్కెట్లోకి నాణ్యతమైన పాలు పదార్థాలు అందజేయడం ద్వారా సంస్థకు అధిక ఆదాయం రైతులకు ప్రతిఫలాలు అందుతాయి అన్నారు. ఎమ్మెల్యే కోరినట్టుగా మాడుగుల నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా సొసైటీలు ఇబ్బందుల్లో ఉన్న దృష్ట్యా సంక్షేమ నిధి వసూలు చేయలేదని, అయినప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. విశాఖ డైరీ సేవలో రాష్ట్రంలో ప్రతి జిల్లాకు అందించాలని అందుకు రైతులందరూ సహకారం అందించాలని కోరారు. మాడుగుల నియోజవర్గంలో ఇప్పటికే తన తండ్రి హయాంలో కోట్ల ఐదు రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియచేసారు .ఈ సందర్భంగా డైరీ డైరెక్టర్ పిల్ల రమాకుమారి కూడా డైయిరీ అభివృద్ధికి రైతులు మరింత సహకారం అందించాలని చెబుతూ డైయిరీ అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారును చైర్మన్ ఘనంగా సత్కరించారు. అలాగే చైర్మన్ ఆనంద్ కుమార్ ను పలు రైతులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, డైయిరీ డైరెక్టర్ సీరం రెడ్డి సూర్యనారాయణ తో పాటు డైరెక్టర్లు అందరూ, డైయిరీ అధికారులు,అన్ని సొసైటీ ల అధ్యక్షులు సిబ్బంది పాల్గొన్నారు.

# తలారివానిపాలెం గుండం చెరువును పరిరక్షించి అభివృద్ధి చేస్తాం

## ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు.

**అగనంపూడి, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

జీవీఎంసీ 85వ వార్డులో చేరిన తలారివానిపాలెం, దిబ్బపాలెం, శనివాడ, పెద్ది నాయుడుపాలెం, శనివాడ ఎస్సీ కోలనలో వివిధ కమిటీల సభ్యులు, గ్రామ ప్రజలు, బీసీ కాలనీ సమస్యలపై జనసేన పార్టీ జీవీఎంసీ 85వ వార్డు అధ్యక్షులు గవర సోమశేఖర్ రావు కలిసి తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే శ పల్లా శ్రీనివాసరావుని కలిసి తలారివానిపాలెం సర్వే నెం 28లో చేరిన సుమారు 06–43 ఎకరాల ప్రభుత్వ గుండం చెరువును పరిరక్షించమని విజ్ఞప్తి చేశారు దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పరిసర గ్రామ ప్రజల కోరిక మేరకు గుండం చెరువును అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించి ఈ ప్రాంత ప్రజల భావితరాల అవసరార్థం అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీరంశెట్టి బాబ్జీ తలారి రమణ ఈగల నరసింహారావు ,గవర మహాలక్ష్మి నాయుడు తలారి శ్రీను కల్లుబంటి సుధాకర్ కొండలరావు బలిరెడ్డి సోమనాయుడు బలిరెడ్డి కుమార్, సుందరపు శ్రీను,తలారి కృష్ణ,కర్రి రాజు ఈగల పోలి నాయుడు, పొన్నగంటి వెంకటరమణ,ఉరుకూటి రామునాయుడ, ఉరుకూటి రాజు, ఎలమంచిలి వీం అప్పారావు, ఈగల కన్నారావు, చట్టి నాగరాజు, సీరం శెట్టి వెంకటరావు, బుదిరెడ్డి బాబ్జి సీరంశెట్టి హర్ష, సీరంశెట్టి జగదీష్, ఇల్లపు రమణ, తలారి యశ్వంత్ , తలారి తేజ, తలారి దుర్గారావ, తలారి రాము, శ్రీ జెర్రిపోతుల రమణ, డొప్పా శ్రీనివాస్, విందులు పాపారావు, తలారి వాసు, అయినంపూడి వాసు, ఇందుకూరి సిరి, కొర్రాయి జగదీష్,పామల వసంత్ కుమార్, దిలీప్, భవాని ప్రసాద్, వివిధ గ్రామాల ప్రజలు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, పార్టీ శ్రేణులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే స్టేషన్‌లో హైటెన్షన్

# విద్యుత్తు వైర్లను ఈడ్చుకెళ్లిన రైలు

## తప్పిన పెను ప్రమాదం



**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ఆదివారం అత్యంత ప్రమాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. తమిళనాడు నుంచి పశ్చిమ బెంగాల్ వెళ్తున్న రైలు ఆదివారం తెల్లవారుజామున విశాఖపట్నం స్టేషన్ కి చేరుకుంది. రైళ్లకు విద్యుత్ సరఫరా సరఫరా చేసే హైటెన్షన్ విద్యుత్ వైర్లను తెగిపోవడంతో ఈ రైలు ఇంజన్ ఆ వైర్లను కొంతదూరం ఈడ్చుకుంటూ వెళ్లింది. ఇది గమనించిన ప్రయాణికులు భయంతో పరుగులు తీశారు. అయితే రైల్వే శాఖలోని విద్యుత్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై విద్యుత్తు సరఫరాను నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. రైల్వే అధికారుల కథనం ప్రకారం.. తమిళనాడులోని తిరునెల్వేలి నుంచి పశ్చిమ బెంగాల్‌లోని పురులియాకు వెళ్తున్న రైలు (22606) ఉదయం 5.20 గంటల సమయంలో విశాఖపట్నం చేరుకుంది. కోల్‌కతా వైపు వెళ్లేందుకు రైలు ఇంజిన్ మారుస్తున్న క్రమంలో తొలగించిన ఇంజిన్ ముందుకు వెళ్తూ పైన ఉన్న విద్యుత్తు తీగలను కొంతదూరం ఈడ్చుకెళ్లింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం రంగంలోకి దిగిన సిబ్బంది విద్యుత్తును పునరుద్ధరించడంతో రైళ్ల రాకపోకలు ప్రారంభమయ్యాయి.

# వాయుగుండం పోయింది..రైతుల కష్టాలు మొదలయ్యాయి.

**పద్మనాభం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**




ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం పోయింది. కాని రైతుల కష్టాలు మొదలయ్యాయి.గత మూడు రోజుల నుండి కురిసిన వర్షాలకు ఇటు వరిపంట అటు మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పలు గ్రామాలలో మడులలో ఉన్న వరిపంట పనలు, గాలికుప్పలు సగ బాగం వరకు మునిగి పోయాయి.దీంతో గింజలు, గడ్డి దెబ్బతింటాయని రైతులు తెలిపారు. అలాగే రబీసీజనులో వర్షాలకు మూడు రోజుల ముందుగా వేసిన మొక్కజొన్న విత్తనాలు మడులలో నీరు చేరడం వల్ల మొలకెత్తవని రైతులు లబోదిబోమంటున్నారు. కృష్ణాపురం, పద్మనాభం, విలాసఖానపాలెం, మద్దిగ్రామాలలో సుమారు రెండు వందల ఎకరాలలో మొక్కజొన్న విత్తనాలు దెబ్బతిన్నాయని రైతులు తెలిపారు. రైతు సేవాకేంద్రాలలో ఇటీవల మొక్కజొన్న విత్తనాలు లేక అధిక ధరలకు పట్టణాల నుండి తీసుకొచ్చి వేసారని రైతు మొకర శ్రీను చెప్పారు. అలాగే దాళ్వా నారు కూడా వర్షాలకు దెబ్బతింది.ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి మొక్కజొన్న,వరి విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలని, వరిపంటకు నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

# నీటి ముంపులోనే వరి పనలు

## మొలకెత్తుతున్న ధాన్యం




**ఆనందపురం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పొలాలన్నీ జలమయం కావడంతో కోసిన వరి పనలు ఇంకా నీటిలోనే నానుతున్నాయి. దీంతో రైతులు బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఐదు రోజులగా వరి పనలు నీటిలో నానుతుండడంతో ధాన్యం గింజలు మొలకెత్తుతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు సూచనల మేరకు వరి పనలపై ఉప్పునీటి ద్రావకాన్ని పిచికారీ చేసినా ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంట నీటి పాలవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. అధికారులు పొలాల్లో పర్యటించి పంట నష్టాలను అంచనా వేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# శంకర్ ఫౌండేషన్ కు ‘ఉత్తమ అధ్యాపక’ పురస్కారం ప్రదానం

**మధురవాడ, డిసెంబర్, 22, ప్రభాతవార్త**




అసోసియేషన్ ఆఫ్ నేషనల్ బోర్డ్ అక్రెడిటెడ్ ఇన్ స్టిట్యూషన్స్ (ఏఎన్ బీఏఐ) మెడికల్ టీచర్స్ డే ఈవెంట్ 2024 కాన్ఫరెన్స్ లో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి మరియు ఇన్ స్టిట్యూట్ యొక్క ప్రొఫెసర్ డాక్టర్ పల్లెం కృష్ణ ప్రసాద్ కు “ప్రముఖ ఉత్తమ బోధనా అధ్యాపకులు”గా ప్రతిష్టాత్మక పురస్కారం నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్బీఈఎంఎస్ ) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మిను బాజ్పాయ్ విశాఖపట్నంలో 21 డిసెంబర్ 2024 శనివారం రాత్రి ప్రదానం చేసారు. డా.డీ.ఎస్వీ.ఎల్. నరసింహం వైస్ ఛాన్సలర్ డా.ఎన్.టి.ఆర్.ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం, డాక్టర్ తిరుమల్ ప్రసాద్ ఏఎన్ బీఏఐ ఆంధ్ర ప్రదేశ్ అండ్ తెలంగాణ రాష్ట్ర (ఏపీ & టీఎస్ ) ప్రెసిడెంట్ డా.ఖుబ్ చంద్ జనరల్ సెక్రటరీ ఏఎన్ బీఏఐ ,ఏపీ అండ్ టీఎస్ సమక్షంలో ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ప్రదానం చేసారు . ఈ సదస్సులో దేశంలోని వివిధ మెడికల్ ఎడ్యుకేషన్ సంస్థల 189 ప్రతినిధులు పాల్గొన్నారు. శంకర్ ఫౌండేషన్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పల్లెం కృష్ణ ప్రసాద్ ను శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఎ.కృష్ణకుమార్, జీఎం రాధాకృష్ణన్ ప్రశంసించారు. డాక్టర్ పల్లెం కృష్ణ ప్రసాద్‌ని శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ డాక్టర్స్, పారామెడికల్ సిబ్బంది, మేనేజర్లు , సహాయక సిబ్బంది అభినందించారు.

# జాతీయ చౌకీ బాల్ పోటీలకు పాలవలస విద్యార్థులు




**ఆనందపురం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

జాతీయ స్థాయి చౌకీబాల్ పోటీలకు ఆనందపురం మండలంలోని పాలవలస విద్యార్థులు ఎంపికయ్యారని చౌకీ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకరరావు తెలిపారు.విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో రాష్ట్ర చౌకీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన జట్ల ఎంపికలో అసెంట్ స్కూల్ కు చెందిన సిహెచ్ పార్థు, రాంచరణ్,వి.ఉమామహేశ్వరావు, టి జగన్ ఎంపికయ్యారని చెప్పారు. వారు ఈ నెల 23 నుంచి 25 వరకు హైదరాబాద్ లో జరగనున్న జాతీయ చౌకీబాల్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారని సుధాకర్ రావు ఈ సందర్భంగా తెలిపారు.

# ఐదు లక్షల విలువగల చోరీ సొత్తు స్వాధీనం

**పెందుర్తి, డిసెంబర్, 22, ప్రభాతవార్త**



డి సి పి ఉత్తర్వుల మేరకు ఏసిపి లక్ష్మణరావు పర్యవేక్షణలో సిఐ శ్రీనివాస్ రావు పెందుర్తి క్రైమ్ ఎస్సై డి సూరిబాబు పలు కేసులను శోధించి దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి ఐదు లక్షల విలువ గల సొత్తు స్వాధీనం చేసుకున్నారు, కేసుల వివరాలు పెందుర్తి నరవ ఏరియాలో రెండు ఇల్లలలో చోరీ చేసిన వెండి వస్తువులు, గ్యాస్ సిలిండర్లు మరియు కోడిపుంజులు, నరవ వెళ్లే రోడ్డులో గల వెల్డింగ్ షాపు నందు వెల్డింగ్ మిషన్ లు మరియు గోపాల్ పట్నం పరిధిలో రెండు గ్యాస్ సిలిండర్లను ఎయిర్పోర్ట్ దగ్గరలో విమాన నగర్ ఏరియాలో ఎలక్ట్రికల్ మిషన్లు ఎలక్ట్రికల్ వైర్లు దొంగలించి నారు, ఈ దొంగతనాలలో పాల్గొన్న ఇద్దరు ముద్దాయిల వివరాలు సుశాంత్ సాహూ మరియు జగన్నాథ్ సాహూ, అలాగే పెందుర్తి మండలంలో గల అక్కిరెడ్డిపాలెం ఏరియాలో 10 కోళ్లను దొంగలించినరావుల రవణ, నాగలూరి నాగరాజు దొడ్ల జగదీశ్వరరావు అనే ముద్దాయిలను పట్టుకున్నారు, అలాగే పెందుర్తి మండలంలో గల సుజాతనగర్లో వర్ధమాన్ మార్బుల్ షాప్ ఎదురుగా ఉంచిన స్టీల్ జ్యూస్ కౌంటర్ దొంగలించిన ముద్దాయి కోసూరు రవిశంకర్ ను అరెస్టు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు, పై కేసులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది పెందుర్తి క్రైమ్ ఎస్సై బి సూరిబాబు ఏ ఎస్ ఐ రాజబాబు హెడ్ కానిస్టేబుల్ జి నాగరాజు ఎం ఎస్ నాయుడు శ్రీరామ్ భవాని కానిస్టేబుల్ టి శివ ప్రసాద్ బి దేముడు నాయుడు ఎల్ ఎస్ నాయుడు పైడిరాజును ఉన్నతాధికారులు అభినందించారు

## కేంద్ర న్యాయశాఖ సహాయమంత్రి

# అర్జున్ రామ్ మేగ్వాల్‌కి ఘనంగా వీడ్కోలు

**గాజువాక, డిసెంబర్, 22, ప్రభాతవార్త**



కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేగ్వాల్ కి విశాఖ విమానాశ్రయంలో ఆదివారం గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తదితరులు ఘణంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖ వచ్చిన కేంద్ర న్యాయ శాఖ సహాయమంత్రి అర్జున్ రామ్ మేగ్వాల్ ని మర్యాదపూర్వకంగా కలసి గాజువాక నియోజకవర్గం, విశాఖపట్నం జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను వివరించామని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విశాఖ జిల్లా రెండు లక్షలకు పైగా సభ్యత్వం చేసి మొదటి స్థానంలో నిలిచామని ఆయనకి చెప్పారు. గాజువాక నియోజకవర్గంలో నలభై వేలకు పైగా సభ్యత్వం చేసి రాష్ట్రంలో ఏడవ స్థానంలో నిలిచామని అన్నారు. బూత్ కమిటీలను కూడా అరవై శాతం పూర్తి చేశామని ఆయనకు తెలిపారు. దీనిపై హర్షం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి జిల్లా,గాజువాక నాయకులకు అభినందనలు తెలిపారని కేఎన్ఆర్ చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శర్మ,బొత్స జగదీష్,ఒమ్మి రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జెర్రిపోతులపాలెంలో రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు



**పెందుర్తి, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

పెందుర్తి మండలం లో జెర్రిపోతుల పాలెం గ్రామంలో 10 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన రహదారులు, కాలువాలను ప్రారంభించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు, అలాగే సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి పలువురు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై

# పోలీసుల ఉక్కు పాదం

## సిగ్నల్స్ వద్ద ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలు ఏర్పాటు

## ఆటోమేటిక్ గా జరిమానాలు విధింపు




**ఆనందపురం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తూ అడ్డదిడ్డంగా ప్రయాణించే వాహన చోధకులకు ముకుతాడు వేయడానికి నగర పోలీస్ కమిషనరేట్ యంత్రాంగం నడుం బిగించింది. ఈ మేరకు అధునాతన యంత్రాలు సాయంతో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారిపై వెను వెంటనే చర్యలు తీసుకోవడానికి ఉపక్రమిస్తుంది. పోలీసులు తీసుకోబోయే చర్యల వలన ఇకనుంచి నిబంధనలు అతిక్రమించిన వారికి పోలీసుల ప్రమేయం లేకుండానే యంత్రం సాయంతో ఆటోమేటిగ్గా జరిమానా విధించడంతోపాటు చలానాలు కూడా జారీ అవుతాయి. తగరపువలస నుంచి కూర్మన్నపాలెం వరకు సుమారు 37 కిలోమీటర్ల పొడవునా జాతీయ రహదారి ఉండగా సుమారు 30 చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయి. ఆ సిగ్నల్స్ వద్ద ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. అక్కడ హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిని, ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిని, సిగ్నల్స్ జంప్ చేసే వారిని ఆటోమేటిగ్గా గుర్తిస్తుంది. అనంతరం ఫోటో క్యాప్చర్ చేసి ఆ వ్యక్తిని గుర్తిస్తుంది. జరిమానాకు సంభందించిన ఈ – చలనా ఆటోమేటిగ్గా సంబంధిత వ్యక్తికి జారీ అవుతుంది. ఇంతవరకు పోలీసులు నిబంధన అతిక్రమించిన వారిని వాహనంతో పాటు ఫోటో తీసి అప్ లోడ్ చేసి జరిమానాలు విధించేవారు. ప్రస్తుతం పోలీసుల ప్రమేయం లేకుండానే అన్నీ జరిగిపోనున్నాయి. అలా నిబంధనలను పలుమార్లు అతిక్రమించిన వారి లైసెన్సులు కూడా ఆటోమేటిగ్గా రద్దయ్యే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రతా బాగ్చీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు

# విశాఖలో ఘనంగా ‘లుడిపాస్ సికాసా స్టూడెంట్స్ ఫెస్ట్ 2024’

## -మహిళలపై జరుగుతున్న దాడులపై సీఏ డి.ఉజ్వల స్కిట్

**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**




‘ది విశాఖపట్నం బ్రాంచ్ ఆఫ్ ది సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ (ఎస్ఐఆర్సీ) ఆఫ్ ఐసీఏఐ’ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ‘లుడిపాస్ సికాసా స్టూడెంట్స్ ఫెస్ట్–2024’ అదిరింది. అల్లూరి విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన చార్టెర్డ్ అకౌంటెంట్లు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బ్రాంచి చైర్మన్ సీఏ అనిర్బన్ పాల్‌తో పాటు సికాసా చైర్మన్ సీఏ పి.లోకేష్ తదితరులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో తీసుకోవాల్సిన నిర్ణయాలు, రాణించాల్సిన అంశాలపై ఉత్తేజపరిచారు. సీఏ పి.లోకేష్ మాట్లాడుతూ కార్యక్రమ ముఖ్యోద్దేశ్యాన్ని వివరించారు. అపజయాలతోనే విజయాల్ని సాధించే విషయాన్ని తెలియజేశారు. నిరంతర సాధనతోనే అది సాధ్యమవుతుందన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతుల్ని అలరించాయి. డ్యాన్స్, పాటలు, డీజే తదితర ప్రదర్శనలు చూపుతిప్పుకోనివ్వలేదు. విజయాలు సాధించిన విద్యార్థుల మనోభావాలు ఈ ఫెస్ట్ ద్వారా ఇతరుల్లో స్ఫూర్తిని నింపిందనడంలో సందేహం లేదు. సికాసా గవర్నెన్స్ హెడ్ సీఏ డి.ఉజ్వల చేపట్టిన స్కిట్ ఆకట్టుకుంది. మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న దాడులపై అందరిలోనూ అవగాహన కల్పించేలా ఈ ప్రదర్శన ఉందని అతిథులు ఆమెను కొనియాడారు. సికాసా మేనేజింగ్ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో సీఏ అనిర్బన్ పాల్ (బ్రాంచి చైర్మన్), విద్యార్థి విభాగ చైర్మన్ సీఏ పి.లోకేష్, గవర్నెన్స్ హెడ్ సీఏ డి.ఉజ్వల, కోశాధికారి బి.డిరపుల్ స్నేహిత, ఎడిటర్–మెంబర్ జి.ఉజ్వల్, సభ్యులు కె.పుష్పక్, సంపత్, ఇషిక పాల్గొన్నారు.

# సైన్స్ ఫేర్ ను తిలకించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ




**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**

స్థానిక 33 వ వార్డులో నీలమ్మవేపచెట్టు ఏరియాలో గల ప్రియాంక విద్యోదయ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ లో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సైన్స్ ఫేర్ లో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్స్ ను ఎమ్మెల్యే చూసి వాటి పనితీరు అడిగి తెలుసుకొని వారిని అభినందించారు. భవిష్యత్తులో దేశానికీ ఉపయోగపడే సైంటిస్ట్స్ గా ఎదగాలని వంశీకృష్ణ ఆకాంక్షించారు..ఈ కార్యక్రమం లో 33 వ వార్డ్ జనసేన కార్పొరేటర్ బిశెట్టి వసంత లక్ష్మి,, వార్డ్ అధ్యక్షులు ఆకుల రాజు, జనసేన నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**విశాఖపట్నం, డిసెంబర్, 22, ప్రభాతవార్త**



స్థానిక జనసేన నగర కార్యాలయంలో తమిళనాడు రాష్ట్రం పోలచ్చిలో 62 వ జాతీయ క్రీడలులో రోలర్ స్కెటింగులో మెడల్స్ సాధించిన సబ్బవరపు శంకర, బి. కార్తీక శరణ్య, లోహిత్ రెడ్డి, విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ ఆదివారం అభినందించారు. అంతర్జాతీయ ఛాంపియన్ షీప్ పోటీలకు సబ్బవరపు శంకర, బి. కార్తీక శరణ్య ఎంపిక అయి అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షిచారు. ఈ సందర్భంగా స్కెటింగ్ కోచ్ లు పి. సత్యనారాయణ,ఇండియన్ కోచ్, చిట్టిబాబు ఆంధ్రప్రదేశ్ కోచ్ లకు శు భాకాంక్షలు తెలియచేసారు,

# ఏమైనట్టు.. ఎక్కడున్నట్టు..?



## వీడని విద్యార్థి అదృశ్య మిస్టరీ..ఏచోట విన్నా ఇదే స్టోరీ..!

కొయ్యూరు, డిసెంబర్, 22, ప్రభాతవార్త

సుమారు రెండు వారాల క్రితం అదృశ్యమైన కొయ్యూరు గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థి వంతల మనోజ్ తేజ్ (14) ఆచూకీ నేటికీ తెలియకపోవడం వీడని మిస్టరీగా మారింది. ప్రస్తుతం మండలంలోనూ, నియోజకవర్గంలోనూ ఎక్కడ విన్నా ఇదే స్టోరీ వినబడుతోంది. విద్యార్థి అదృశ్యమైన నాటినుండి ఒకవైపు పాఠశాల యాజమాన్యం, మరోవైపు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థి ఆచూకీకై తీవ్రంగా గాలిస్తున్నారు. విద్యార్థి స్నేహితులు, బంధువులు, విద్యార్థి అలవాట్లు, అభిరుచులు తదితర వివరాలను సేకరిస్తూ వాటి ఆధారంగా నిరంతరం తిండి నిద్ర మానుకొని గాలిస్తూ, శ్రమిస్తున్నప్పటికీ నేటికీ విద్యార్థి ఆచూకీ కనీసం తెలియకపోవడం విడ్డూరంగా మారింది. విద్యార్థి పలానా గ్రామంలో కనిపించాడని తెలియగానే పాఠశాల యాజమాన్యం హుటాహుటిన ఆ ప్రాంతాన్ని చుట్టుముడుతున్నప్పటికీ విద్యార్థి వంతల మనోజ్ తేజ్ మాత్రం ఇంకా దొరకలేదు. అసలు ఏమై ఉంటాడు? ఎక్కడికి వెళ్లి ఉంటాడు? అనే విషయం కనీసం అంతు చిక్కక, అంచనా దొరకక ఇటు పాఠశాల యాజమాన్యం, అటు విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులు తీవ్ర అయోమయానికి, గందరగోళానికి గురవుతున్నారు. దీనికితోడు కొయ్యూరు పోలీసులు కూడా తమదైన శైలిలో విద్యార్థి ఆచూకీకై ఆరా తీస్తున్నారు.

**అప్రమత్తమైన 'ఆశ్రమ' పాఠశాలల యాజమాన్యాలు..!**

ఇదిలా ఉండగా కొయ్యూరు గురుకుల పాఠశాల విద్యార్థి వంతల మనోజ్ తేజ్ అదృశ్యమై రెండు వారాలుగా జాడ తెలియకపోవడంతో ఈ విషయం దావాలంలా వ్యాపించడంతో మండలంలోని, నియోజకవర్గంలోని పలు ఆశ్రమపాఠశాలలు, ఇతర వసతిగృహాలకు చెందిన యాజమాన్యాలు అప్రమత్తమయ్యారు. తమ పాఠశాలల్లోని, వసతి గృహాల్లోని విద్యార్థులపట్ల, వారి కదలికల పట్ల ప్రత్యేక దృష్టి సారించి, ఏ ఒక్క విద్యార్థి కాంపౌండ్ విడిచిపోకుండా జాగ్రత్తలు వహిస్తున్నారు.




## డిసెంబర్ 24న పీసా దినోత్సవ వేడుకలు

### నిర్వహణకు పంచాయతీకి పది వేలు మంజూరు:
### డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ .కుమార్ వెల్లడి:

పాడేరు, డిసెంబర్, 22, ప్రభాతవార్త



షెడ్యూల్డ్ ప్రాంతాలలో నివసించే ప్రజల కోసం సాంప్రదాయ గ్రామసభల ద్వారా స్వయం పాలనను నిర్ధారించడానికి వీలుగా రాజ్యాంగంలోని విభాగం-5 లోని నిబంధనలను కొన్ని మినహాయింపులు మరియు సవరణలతో భారత ప్రభుత్వం రూపొందించిన "షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయితీ విస్తరణ పేసా చట్టం 1996 వ సంవత్సర%శీ% డిసెంబర్ 24వ తేదీన అమలులోకి వచ్చిందనీ డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ .కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 24 వ తేదీ న షెడ్యూలు ప్రాంత పంచాయతీలలో " పీసా దినోత్సవ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. సదరు పీసా వేడుకల నిమిత్తం ప్రతీ గ్రామపంచాయతీకు పదివేలు మంజూరు చేసారనీ డీ ఎల్ పి ఓ వెల్లడించారు. కావున డివిజన్ లో ఉన్న ప్రతి సర్పంచ్,, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి విస్తరణాధికారులు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ సూచనల మేరకు పీసా దినోత్సవ వేడుకలు మరియు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలను అయన ఆదేశించారు. వేడుకలలో పెసాచట్టంపై అవగాహన కల్పించడంతో పాటు , షెడ్యూలు ప్రాంతాలలో గ్రామసభలను బలోపేతం చేయడం,అటవీ ఉత్పత్తులు సేకరణ,ఖనిజ సంపద. ,రుణాలపై నియంత్రణ.,)భూ బదలాయింపు.మాదకద్రవ్యాల నియంత్రణ తదితర అంశాలపై చర్చించాలన్నారు. వేడుకలకు పీసా చట్టం అమలుకు నిర్దేశించిన అటవీ, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్,గిరిజన సంక్షేమ శాఖ,న్యాయశాఖ తదితర శాఖల సిబ్బంది హాజరుకావాలని అయన ఆదేశించారు. కావున అల్లూరి జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీలలో 24 తేదీన విధిగా పీసా వేడుకలు నిర్వహించాలని సిబ్బందికి డీ ఎల్ పి ఓ పీ.ఎస్ కుమార్ సూచించారు.

## ఆదివాసీ మాతృ భాష ఉపాధ్యాయ సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

పాడేరు, డిసెంబర్, 22, ప్రభాతవార్త



ఆదివాసీ మాతృ భాష ఉపాద్యాయ సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడుగా సవర.ఆనంద రావు (సీతంపేట ),రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మగ్రి.చిట్టిబాబు(పాడేరు). ఉపాధ్యక్షులు గా పాంగి. శ్రీను( పాడేరు) ,కుంజ .నవీన్ (కె అర్.పురం) ,సవర.డొంబు (సితం పేట) ,.సీదరి.సత్తిబాబు (పాడేరు ) పాంగి. కుమారి (డుంబ్రిగూడ ), కె. కుస్మకుమారి (పోలవరం) ,బి.వెంకటేష్ (కురుపం ) , బి.గౌరి (కురుపం) ,కుంబిడి.రమేష్ (అరకు) ,సీదరి.జగన్ (పాడేరు) సహాయ కార్యదర్శి లుగా ఎస్. సాగర్ (కె అర్.పురం) ఎ.గంగరావు(జి. ఎల్. పురం) పెద్దింటి సుందరవు ( కొత్తూరు) .ఎం. భారతి (సీతంపేట) కిల్లో.వీరయ్య (పెద్దబయలు) సమరెడ్డి.దేవి ( పూట్) రాష్ట్ర కమిటీ సభ్యులుగా 19 మంది నీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మాతృ భాష ఉపాద్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాంగీ శ్రీను,ప్రధాన కార్యదర్శి సవర ధోంబు పాలల్గొన్నారు.

## ఆదివాసీ మాతృ భాష ఉపాధ్యాయులకు ఉద్యోగ భధ్రత కల్పించాలి

పాడేరు, డిసెంబర్, 22, ప్రభాతవార్త

ఆదివాసీ మాతృ భాష ఉపాద్యాయ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పల నరస ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశాఖ లో ఈ నెల 19 తేదీ నుండి 21వరకు విశాఖపట్నం నందూరి ప్రసాదరావు భవనం లో మూడు రోజులు పార్టీ ఆదివాసీ మాతృ భాష ఉపాద్యాయ సంఘం రాష్ట్ర కమిటీ ప్లినం సమావేశం లో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పల నరస ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ తెగలు ఉన్నత వంతులుగా మార్చడానికి స్థానిక ఆదివాసీ మాతృ భాష ఉపాద్యాయ లు రెగ్యులర్ ఉపాధ్యాలతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారని, కానీ కనీస వేతనం కూడా పెంచడం లేదని ఆరోపించారు.2003 లో ప్రారంభించిన ఆదివాసీ మాతృ భాష విద్య బోధన వల్ల రాష్ట్రంలో 45శాతం నుండి 49శాతానికి ఆదివాసీ అక్షరాస్యత పెరిగిందని అన్నారు.సుమారు 20 ఏళ్లలగా విధులు నిర్వహిస్తున్న ఆదివాసీ మాతృ భాష ఉపాద్యాయ లకు 2017 నుండి కేవలం 5 వేల రూపాయలు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, టైం స్కేల్ అమలు చేయాలని కోరారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 5 వ తరగతి వరకు ఆదివాసీ మాతృ భాష విద్య బోధన అందించాలని,అన్ని ఆదివాసీ గ్రామాలకు మాతృ భాష విద్య బోధన వ్యవస్థ విస్తరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మాతృ భాష ఉపాద్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాంగీ శ్రీను,ప్రధాన కార్యదర్శి సవర ధోంబు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రామానుజన్ జయంతి

పాడేరు, డిసెంబర్, 22, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి ఆదేశాల మేరకు గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో నూట ముప్పై ఏడవ శ్రీనివాస రామానుజన్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల సిబ్బంది శ్రీనివాస్ రామానుజన్ ఫోటోకు పూలమాలు వేసి నివాళులర్పించారు. భమ్మకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్ మాట్లాడుతూ ఇటువంటి మహనీయులను విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని గణితం వస్తే విద్యార్థులు విద్యార్థులకు ఐ క్యు లెవెల్స్ పెరుగుతాయని తెలియజేశారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యభట్ట భాస్కర వరాహ మిహు రు డు ఒంటి గణిత శాస్త్రవేత్తలను కలిగి ఉన్నటువంటి భారతదేశము గొప్పదని క్యాంబ్రిడ్జి విశ్వవిద్యాలయం శ్రీనివాస రామానుజన్ తెలివి తేటలను మెచ్చుకున్నారని అయన పేర్కొన్నారు. గణిత శాస్త్ర అధ్యాపకురాలు ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర గూర్చి వివరిస్తూ గణితం పై పట్టు సాధించి పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు హెచ్ఆర్‌ఏసిప నిత్యావసర సరుకులు పంపిణీ



అరకులోయ,డిసెంబర్, 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో విస్తృత సేవ కార్యక్రమాలు చేపడుతున్న మానవ హక్కుల నేర నిరోధక సంఘం నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తుంది. దీనిలో భాగంగా ఆదివారం మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి మండలంలోని యండపల్లివలస గ్రామంలోని నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

## సౌర విద్యుత్తును వినియోగం చేసుకోండి.

### ఏపీ ఈపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సన్నీ రాంబాబు.



చింతపల్లి, డిసెంబర్, 22, ప్రభాతవార్త

గిరిజనులు సౌర విద్యుత్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఏపీ ఈపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డి. ఈ. ఈ) కోట్ల సన్నీ రాంబాబు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా సౌర విద్యుత్ సదుపాయం కల్పించి కాలుష్య రహిత భారత్ ను తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. గృహాలపై సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం వలన విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని, సౌర విద్యుత్ కనెక్షన్ల కోసం ఈపీడీసీఎల్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. సౌర విద్యుత్ పై విద్యుత్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అన్నారు. అలాగే విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులను ఆన్లైన్లో చెల్లించడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈస్టర్న్ పవర్ యాప్ ద్వారా సులభంగా సెల్ఫోన్ నుంచి బిల్లులు చెల్లించవచ్చునని, ఈ సదుపాయాన్ని వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. చింతపల్లి జికె వీధి మండలాల్లో ప్రతి కుటుంబానికి విద్యుత్ సదుపాయం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాజాగా రెండు మండలాలలో పివిటిజీలకు 36 19 కనెక్షన్లు, నాన్ పివి టీజీలకు 21 57 కనెక్షన్లు ఇచ్చామన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు పి వి టి జి నాన్ పి వి జి జి గ్రామాల్లో 126 ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఈ వనము ప్రభాకరరావు పాల్గొన్నారు.

## గిరిజనులు పండించిన కాఫీకి గరిష్ట ధరలు.





చింతపల్లి, డిసెంబర్, 22, ప్రభాతవార్త

గిరిజనులు పండించిన కాఫీకి మా తోట రైతు ఉత్పత్తిదారుల సంఘం గరిష్ట ధరను అందిస్తున్నట్లు సీఈవో వనపల చిన్నారావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా మా తోట ఎఫ్. పిఓ కాఫీ మార్కెట్ ప్రారంభించిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ఆధారంగా రైతులకు గరిష్ట ధరలు అందించడం జరుగుతుందన్నారు. మార్కెట్ ప్రారంభంలో కాఫీ కిలోపండ్లకు 45 రూపాయల ధరను ప్రకటించామన్నారు. ప్రస్తుతం కాఫీ ధరలు పెరగడంతో ప్రస్తుతం కిలో పండ్లకు 50 రూపాయల పెరగగా బోర్డు డైరెక్టర్లు నిర్ణయించడం జరిగిందన్నారు. మా తోట ఎఫ్ పి ఓ సిబ్బంది కాపీ పండ్లను గృహాల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తారన్నారు. బాగా పండిన ఏ గ్రేడ్ పండ్లను పెంటపాడు పల్పింగ్ యూనిట్ వద్ద తీసుకువచ్చి విక్రయిస్తే కిలోకి 60 రూపాయల చొప్పున ధర చెల్లిస్తామన్నారు. గిరిజన రైతులు దళారులను ఆశ్రయించి గరిష్ట ధరలను నష్టపోవద్దని అన్నారు. పూర్తి సమాచారం కోసం 9494 14738 9 నెంబర్కెకి కాల్ చేసి సంప్రదించవచ్చు అన్నారు.

## గణిత శాస్త్ర పితామహుడు.. శ్రీనివాస రామానుజన్

కొయ్యూరు, డిసెంబర్, 22, ప్రభాతవార్త



గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ అంటూ పలువురు వక్తలు ఆయనను కొనియాడుతూ స్మరించుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు -2 లో ప్రధానోపాధ్యాయులు దట్టెం బాలమురళీకృష్ణ, హెచ్ డబ్ల్యుఓ దుమంతి వేణు, పలువురు పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి శ్రీనివాస రామానుజన్ యొక్క జీవిత చరిత్రను తెలుసుకుని, ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## చాపరాయి జలపాతం ఓరెత్తిన పర్యాటకులు



దుంబ్రిగుడ రూరల్ డిసెంబర్, 22, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద పర్యటకులు ఆదివారం మైదనా ప్రాంతం నుంచి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించిన పర్యటకులు ఎంతో ఉల్లాసంగా గడపారు. జలపాతం వద్ద స్నానం చేస్తే, గిరిజన సాంప్రదాయ ప్రకారంగా దింసా నృత్యాలతో మారు మారుమోగించారు. పర్యాటకులు తరలివచ్చి ఎంతో ఉల్లాసంగా గడిపారు.

## దుప్పి మాంసం పట్టుబడిన దానిలో నలుగురుపై కేసు నమోదు

రాజవొమ్మంగి డిసెంబర్, 22, ప్రభాతవార్త

దుప్పిమాంసం పట్టుకున్న విషయంలో నలుగురుపై కేసు నమోదు చేయడం జరిగిందని అటవీశాఖాధికారిణి జి.ఉషారాణి తెలిపారు. ఆదివారం అటవీశాఖ వారు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వివరాలు ఇలా ఉన్నాయి. కింద్ర పంచాయతీ ముంజవరప్పాడు గ్రామంలో చుక్కల దుప్పి మాంసం ఉండినట్లు సమాచారం రాగా, వెంటనే అటవీ అధికారులు స్పందించి ముంజవరప్పాడు గ్రామంలో దాడులను నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద ఉన్న చుక్కల దుప్పి మాంసమును స్వాధీనం చేసుకొన్నామన్నారు. వారిపై వన్య ప్రాణుల సంరక్షణ చట్టం 1972 సం. ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో అటవీ సిబ్బంది సెక్షన్ ఆఫీసర్ పి.రాము, బీట్ ఆఫీసర్స్ జి.ఆనంద్ బాబు, యం.సూర్యప్రసాద్, బీట్ ఆఫీసర్స్, బేస్ క్యాంప్ సిబ్బంది ఏ. కృష్ణప్రసాద్, వి.రమేష్ పాల్గొన్నారు.

## ఏ. పి.ఆర్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం

రాజవొమ్మంగి డిసెంబర్, 22, ప్రభాతవార్త




రాజవొమ్మంగి ఏ. పి.గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో ఆదివారం జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమం ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిర్వహించారు. భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పులమాలలను వేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో రామానుజన్ గుర్తింపు పొందారన్నారు. 1887 సం. డిసెంబరు 22 తేదీన తమిళనాడు లో కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్ దంపతులకు జన్మించారన్నారు. గణిత సమస్యలను తన అపార మేధా సంపత్తితో చిటికెలో పరిష్కరించగల అపార మేధావి ఆయన అని అన్నారు. రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు శివ రామలక్ష్మి, పరదేశి, రమేష్, సురేష్, ఏ. ఎన్. ఎం. కె. రమణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పోలీసుల వాహన తనిఖీలు




రాజవొమ్మంగి డిసెంబర్, 22, ప్రభాతవార్త

ఆదివారం జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎస్.ఐ చిన్నబాబు అద్వరంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేకుండా వాహనాలను వినియోగించరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా వినియోగించాలని అవగాహన ను కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, ఏ. పి.ఎస్.పి సిబ్బంది విధులను నిర్వహించారు.

## నేడు స్పీకర్ అయ్యన్న పాత్రుడుతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

కశింకోట డిసెంబర్, 22, ప్రభాతవార్త

నేడు మండలంలోని 4.53 కోట్ల రూపాయల విలువ గల అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుచే శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బివి రవికుమార్ ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు

## పుణ్యకోటి వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ




నక్కపల్లి, డిసెంబర్, 22, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములలో భాగంగా ఆదివారం ఉదయం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో పుణ్యకోటి వాహనంపై స్వామి వారి గ్రామ తిరువీధి సేవ ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కొండపైన దిగువన గల ఆలయాలలో నిత్య పూజా కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి ,భూదేవి, సమేత శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను పుణ్యకోటి వాహనము పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా తిరుప్పావై లోని కీశుకీశెన్టు ఎంగుం అనైచ్చాత్తన్ ఏడవ పాశురంతో ప్రత్యేక నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. తరువాత తీర్థగోష్టి భక్తులందరకు ప్రసాద వినియోగము నిర్వహించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రామానుజం జయంతి

చోడవరం డిసెంబర్, 22, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతి సందర్భముగా జాతీయ మాథ్స్ డే జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ%శీ% ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్,హెచ్ ఓ డి డాక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ రామానుజన్ కడు పేదరికం నుంచి తనకు ఇష్టమైన మ్యాథమెటిక్స్ అనేక ప్రయోగాలతో ప్రపంచంలోనే ఉన్నత స్థానాన్ని ఎదిగిన వ్యక్తి యొక్క జీవిత చరిత్రని తెలుసుకోవడం వలన విద్యార్థి స్ఫూర్తి పొంది తన జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ రామానుజన్ కి ఇష్టమైన తీరం సిద్ధాంతాలను కనుగొని, ప్రపంచమే గర్వించదగా భారతదేశవ్యక్తిగా ప్రతి భారతీయుడు గర్వపడాలని తెలియజేశారు. జువాలజీ హెచ్ ఓ డి డాక్టర్ రత్నభారతి ,ఫిజిక్స్ హెచ్ సుధీర్, కెమిస్ట్రీ జి వెంకటేష్ ,సీనియర్ అధ్యాపకులు ఎస్ఎం రాఫుద్దీన్, శ్రీ డి మాల్యాద్రి,ఎకనామిక్స్ హెచ్ ఓ డి డాక్టర్ రాధాకృష్ణ,కామర్స్ హెచ్ ఓ డి శ్రీ వి అప్పలనాయుడు, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ,డాక్టర్ జ్యోతి, డాక్టర్ సూర్యవతి,డాక్టర్ మల్లిబాబు, శ్రీమతి పిచ్చమ్మ, డాక్టర్ నారాయణ మూర్తి, సరస్వతి ,రామలక్ష్మి, కోమల, పిడి మూర్తి,బోటనీ తాతారావు, కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్ రాజేష్, కామర్స్ శ్రీనివాసరావు, రామానుజన్ జయంతి సందర్భంగా సైన్స్ విద్యార్థులు ప్రతి విద్యార్థికి పెన్నులను బహుకరించారు.

## నక్కపల్లిలో సందడి చేసిన పూర్వ విద్యార్థులు




నక్కపల్లి, డిసెంబర్, 22, ప్రభాతవార్త

నక్కపల్లి బాలుర హైస్కూల్లో అక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సందడి చేశారు. 1982- 83 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకచోట కలిసి కష్టసుఖాలు పంచుకొని ఆప్యాయతగా పలకరించు కున్నారు. ఒకరికొకరు పలకరించుకొని కుటుంబ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి వారి స్థాయిలో స్థిరపడిన పరిస్థితులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ పూర్వ విద్యార్థుల సమావేశంలో చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని తీర్మానం చేశారు. కె.వి సత్యనారాయణ (కెవి), బొల్లం కోటేశ్వరరావు, డి. రామారావు, సూర్యబాబు, సత్యాంద్ర, రెడ్డి తిరుపతి రావు, జ్యోతి, భారతి, మల్లేశ్వరి, మీసాల సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## బవులవాడలో తేలని 'శవ' పంచాయతీ

### క్వారీ రోడ్డులో అనుమానాస్పదంగా డ్రైవర్ మృతి.

### క్వారీలో చనిపోతే రోడ్డు పై పడేశారంటూ ఆరోపణలు.

అనకాపల్లి, డిసెంబర్, 22, ప్రభాతవార్త



మండలంలోని బవులవాడ పంచాయతీ ధర్మీనగర్ గ్రామంలో ఆదివారం అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందారు. గ్రామానికి చెందిన చవితిన నాగ సన్యాసిరావు (40) అనే లారీ డ్రైవర్ త్రిమూర్తుల గుడి వెనుక గల క్వారీ రోడ్డులో అనుమానాస్పదంగా మృతి చెంది పడి ఉన్నారని గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే నాగ సన్యాసిరావు, తల్లి, భార్య, ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నారు. ఒక ట్రాన్స్ పోర్ట్ కంపెనీలో లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగానే శనివారం ఉదయం డ్యూటీకని ఇంటి నుంచి వెళ్లారు. డ్యూటీలో భాగంగా గ్రామానికి సమీపంలోని క్వారీలో మెటల్ లోడ్ కోసం వెడుతున్నానని చెప్పినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఎప్పుడు డ్యూటీలో ఉన్నా రాత్రులు ఫోన్ చేసేవాడని శనివారం రాత్రి ఫోన్ రాలేదని ఉదయం మృతి చెందినట్లు సమాచారం వచ్చిందని తెలిపారు. శరీరం పైన చీమలు పట్టి, పెదవి పై పగుళ్ళ, ముక్కులోనుంచి రక్తం కారడం కనిపించిందని బావమరిది పెంటారావు ఆరోపించారు. విధి నిర్వహణలో భాగంగా క్వారీ పరిసరాల్లోనే ప్రమాదవశాత్తు మరణిస్తే ఉద్దేశ్యపూర్వకంగా క్వారీ రోడ్డులో మృతదేహాన్ని పడేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రమాదాల్లో మృతి చెందితే ఈ విధంగా రోడ్డున పడేయడం క్వారీ యజమానులకు పరిపాటిగా మారిందని, కుటుంబానికి ఆధారంగా ఉండే వ్యక్తి చనిపోవడంతో, ఆ వ్యవహారంపై నిగ్గు తేల్చాలంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటనా స్థలంలో ఆందోళనకు దిగారు. సాయంత్రం వరకూ శవ పంచాయతీ సాగుతూనే ఉంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జమ్మాదేవిపేటను సందర్శించిన శర్మ మాస్టర్..




గొలుగొండ డిసెంబర్, 22, ప్రభాతవార్త

జమ్మాదేవిపేటలో నిర్మాణం దశలో ఉన్న రామాలయానికి సహాయ సహకారాలు అందిస్తామని శర్మ మాస్టారు గ్రామ ప్రజలకు అభిమిచ్చారు. ఆదివారం గ్రామానికి విచ్చేసిన సత్యసాయి ట్రస్ట్ సేవాదళ్ సభ్యులతో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికి ఆహ్వానించారు ఈ సందర్భంగా నిర్మాణం దశలో ఉన్న రామాలయాన్ని పరిశీలించి అక్కడే గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు శ్రమ దైవత్వం చూసి ముగ్ధులయ్యారు. లో ఒక ఏడాది కాలంలో ఆ రాముడే రామాలయాన్ని పూర్తి చేసుకుంటారని సూక్తించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ దైవత్వాన్ని ఆరాధించాలని తద్వారా బలమైన కోరికలు తీరడమే కాకుండా పూర్తిగా నింపుతాయన్నారు. పాకలపాడు గురుదేవులు బంగారు తల్లి అమ్మవారిని స్మరించుకోవాలని రామస్మరణతో గ్రామస్తులంతా దైవత్వాన్ని పెంచుకోవాలన్నారు. అమ్మవారిగా పిలవబడే సుజాత అమ్మ మాట్లాడుతూ తెలిపారు. గ్రామంలో వృద్ధులకు 60 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు,జమాదేవిట జమీలు,యువత,పెద్దలు, మహిళలు పిల్లలు తోపాటు కొయ్యూరు మండలం చెందిన పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఏజర్లకు గోల్డ్ మెడల్ - పలువురు అభినందనలు..!




నక్కపల్లి, డిసెంబర్, 22, ప్రభాతవార్త

విజయవాడలో జరిగిన మహారాజా పీవీ జి రాజు ఇంటర్నేషనల్ వాలీబాల్ పోటీల్లో ఎస్. రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు కి చెందిన మేజర్ల ఏడుకొండల రాజు కుమారుడు సీతారామరాజు గోల్డ్ మెడల్ సాధించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్ ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వర్మ, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు, గోకరాజు గంగరాజు తదితరుల చేతుల మీదుగా సీతారామరాజు గోల్డ్ మెడల్ అందుకున్నారు. గోల్డ్ మెడల్ సాధించిన సీతారామరాజును గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు వినోద్ రాజు, నవీన్ రాజు, అనిల్ రాజు, పాయకరావుపేట కు చెందిన ఇందుకూరి రవిరాజు, సుధా రాజు తదితరులు అభినందించారు.

## కామ్రేడ్ నూకినాయుడు 27వ వర్ధంతి

గొలుగొండ డిసెంబర్, 22, ప్రభాతవార్త



భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు లగుడు నూకినాయుడు 27వవర్ధంతి కృష్ణదేవిపేట గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు మేక సత్యనారాయణ, మేకా భాస్కర రావు,జి. రాధాకృష్ణ.లగుడు శ్రీనివాసరావు పాల్గొని నూకినాయుడు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం మద్దతుదారులు కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



నక్కపల్లి, డిసెంబర్, 22, ప్రభాతవార్త

శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయగణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శివయ్య మాట్లాడుతూ మనిషి జీవితంలో గణితశాస్త్రం ఒక భాగం అని, గణితం వల్ల తార్కికశక్తి, సమస్య పరిష్కార సాధన, మేధస్సు అభివృద్ధి కలుగుతుందని వివరించారు. గణిత అధ్యాపకులు త్రివేణి వినీల, రామానుజన్ గణితంలో చేసిన విశేష సేవలను విద్యార్థులుకు వివరించారు. తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత అధ్యాపకురాలు మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణితంలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాణ్యత లోపం.. అప్రోచ్ రోడ్డు డ్రైన్ ధ్వంసం

### రాకపోకలు నిలిచిపోయి గ్రామస్తుల ఆందోళన

కొయ్యూరు, డిసెంబర్, 22, ప్రభాతవార్త



కాంట్రాక్టర్ పనిలో చేసిన నాణ్యతా లోపం, ఆ గ్రామస్తులకు శాపంగా మారింది. మండలంలోని ఎం.మాకవరం పంచాయతీ పిట్టచలం గ్రామం మీదుగా 516-ఈ జాతీయ రహదారి నుంచి పనసలపాడు గ్రామానికి వెళ్లే అప్రోచ్ రోడ్డు డ్రైన్ నాణ్యతాలోప కారణంగా పూర్తిగా ధ్వంసమైంది. దీనితో పిట్టచలం గ్రామం నుండి పనసలపాడు గ్రామానికి వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అంతేకాక రోడ్డు ప్రక్కగా భారీ గుంత ఏర్పడడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తోందోనని? గ్రామ పెద్దలు దుచ్చరి జోగారావు, లోతా పద్మ శ్రీనివాస్ తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ధాన్యం క్రయవిక్రయాలు సమయంలో ఈ ధ్వంసమైన డ్రైన్ కారణంగా వాహనాలు రాక మరింత ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మించి ఆరు నెలలై, డ్రైన్ ధ్వంసమై రెండు వారాలు కావస్తున్నా, రిపేరు చేయించడానికి ఏ ఒక్క అధికారి ముందుకు రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే అప్రోచ్ రోడ్డు డ్రైన్ పూర్తిగా ధ్వంసం అయిందని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తూర్పు కాపు వనసమురాధన..

### హాజరైన ఎమ్మెల్యే సుందరపు.. ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు, ఎంపీపీ బోదుపు గోవింద్..

ఎలమంచిలి, డిసెంబర్, 22, ప్రభాతవార్త





పట్టణంలోనే ఆర్కే టౌన్షిప్ లో తూర్పు కాపు వనభోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం తూర్పుకాపు వన భోజన మహోత్సవంలో మీరందరూ నాకు మద్దతిస్తానని తెలిపారని దాని ప్రకారం ఈరోజు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు అని నేను మీలో ఒక కుటుంబ సభ్యులుగా తూర్పు కాపు సభ్యులందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తూర్పు కాపు కళ్యాణమండపం వచ్చే వనభోజనం కార్యక్రమానికి పూర్తి చేయాలని అందరూ దీనికి సహకరించాలని కోరారు. మనమందరం కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. అనంతరం రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తూర్పు కాపు అంతా ఏకమై ఒకే దాటిపై ఉంటే ఏదైనా సాధించవచ్చుని అన్నారు. మనలో సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు అడుగుజాడల్లో తాను కూడా నడుస్తానని తూర్పు కాపు సంఘానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తూర్పు కాపు ప్రతినిధులు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు, బోదుపు గోవింద్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంఘ సభ్యులు గొర్ల నానాజీ, బోద్ధపు శ్రీనివాసరావు, బోద్ధపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, కొటారు కొండబాబు, కరణం రవి,బుల్లిబాబు, కాంద్రకోట చిరంజీవి, దాసరి కుమార్, తూర్పు కాపు సభ్యులు భారీగా హాజరయ్యారు




## గ్రంథాలయంలో చదవటం మాకు ఇష్టం..


గొలుగొండ డిసెంబర్, 22, ప్రభాతవార్త



గొలుగొండ శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. సెలవు రోజు విద్యార్థులను గ్రంథాలయానికి రప్పించి చదువుపై మక్కువ పెంచుకునేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించి వారి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు, తెలుగు పాల్గొన్నారు.

## పవన్ దృష్టికి డోలిమోతల సమస్యలు

చోడవరం డిసెంబర్, 22, ప్రభాతవార్త



చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు గిరిజన ప్రాంతాల పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి పరస్పర చర్చలో గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు వలన ప్రాణాలు కోల్పోతున్న చలిసింగం గిరిజన గ్రామ ప్రజలకు అత్యంత అవసరం అయిన రోడ్డుకు సంబంధించిన అటవీ శాఖ అనుమతులు తక్షణ ఆవశ్యత గురించి వివరించారు. అలాగే చోడవరం నియోజకవర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అందులో ముఖ్యంగా చాకిపల్లి, రామజోగిపాలెం గ్రామాల వద్ద పెద్దేరు నదిపై వంతెన లేక వందలమంది రైతులు, వ్యవసాయ కూలీలు, పాడి పశువులు ఎదుర్కొంటున్న అత్యంత తీవ్ర సమస్యను పవన్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఉపముఖ్యమంత్రి సావధానంగా విని, సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలకి తన మద్దతు నిరంతరం ఉంటుందని తెలియచేస్తూ పార్టీ క్యాడర్ కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం చోడవరం ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లనుపరిష్కరించడానికి ఒక ముఖ్యమైన ముందడుగు అని, సమాజానికి సేవ చేయాలనే పార్టీ అంకితభావాన్ని మరింత బలోపేతం చేస్తుంది అని రాజు అన్నారు. పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేకంగా సేకరించిన మహత్మ గాంధీ సహచరుడు అయిన ప్రముఖ రచయిత ధర్మపాల్ రచనలలో ప్రముఖమయిన ఐదు పుస్తకాలైన పంచాయితీరాజ్ యాజ్ ది బేసిస్ అఫ్ ఇండియన్ పొలిటీ,సివిల్ డిసోబిడియన్స్ అండ్ ఇండియన్ ట్రెడిషన్,ఇండియన్ సైన్స్ అండ్ టెక్నాలజీ,భారతీయ చిత్త మానస్ అండ్ కళ, ది బ్యూటిఫుల్ ట్రీ , పుస్తకాలను పవన్ కు బహుకరించారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ

చోడవరం డిసెంబర్, 22, ప్రభాతవార్త



చోడవరం ఉషోదయ జూనియర్ కళాశాలలో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చోడవరం బీసీ సంక్షేమ శాఖ అధికారి పరిధిలో గల 12 వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని చోడవరం బీసీ సంక్షేమ అధికారి ఎం నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కే రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ గల ఉపాధ్యాయచే విద్యార్థులకు పరీక్షలకి ఏ విధంగా తయారు కావాలి వంటి విషయాలపై ప్రేరణ కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వసతి గృహాల పూర్వపు విద్యార్థులైన నారాయణరావు అప్పలనాయుడు జగదీష్ వెంకటప్ప నాయుడు, శంకర్ నారాయణ, ప్రసాదు తదితరులు విద్యార్థులకు అవసరమయ్యే పరీక్ష అట్టలు, అలాగే క్రీడ పరికరాలు, రెండు వాటర్ ప్లాంట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యా సంస్థల డీన్ ఎస్ వి వాసు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో మద్యం బాటిళ్లు స్వాధీనం

అనకాపల్లి, డిసెంబర్, 22, ప్రభాతవార్త

పట్టణంలో సుంకరమెట్ట జంక్షన్ వద్ద మద్యం బాటిళ్లు ను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తి ను అరెస్టు చేసి అతని వద్ద నుండి మద్యం బాటిళ్లు ను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్.ఐ ఈశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నక్కపల్లి మండలం, పాటిపల్లి గ్రామానికి చెందిన పెంటకోట నాని వద్ద నుంచి అక్రమంగా తరలిస్తున్న 11 మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## 28న నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు

పాయకరావుపేట, డిసెంబర్, 22, ప్రభాతవార్త



రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఈనెల 28 తేదీన స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించ తలపెట్టిన జాబ్ మేళాను నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలనిప్ మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు.స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి జాబ్ మేళా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకుని పాయకరావుపేటలో నిర్వహించనున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతకాయల రాంబాబు, పెద్దిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరావు, బొంది కాశీ విశ్వనాథ్,యాళ్ల వరహాలు బాబు, చిక్కాల శ్రీను,జూరెడ్డి ప్రసాద్, వేములపూడి అప్పారావు, దువ్వ శ్రీనివాస్,మంజులూరు దుర్గాప్రసాద్ సహా టిడిపి శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే సుందరపు...




ఎలమంచిలి, డిసెంబర్, 22, ప్రభాతవార్త

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదివారం ఎలమంచిలి పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో మామిడివాడ వద్ద చేరుకొనగానే అప్పటికే ఆటో రోడ్డు పక్కన కాలువలోకి బోల్తాపడటంతో ఎమ్మెల్యే సుందరపు అటుగా వెళుతున్న తన వాహనాలను ఆపి ఆటో ప్రమాదంలో గాయపడిన వారిని ఎమ్మెల్యే వాహనంలో రాంబిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో క్షతగాత్రులు ఎమ్మెల్యే సుందరపు ధన్యవాదాలు తెలియజేశారు.

23-12-TERA PAGE 8_23-12-TERA PAGE 8.qxd 12/23/2024 12:20 AM Page 1



# 'గేమ్ ఛేంజర్'తో రామ్ చరణ్‌కు జాతీయ అవార్డు

## డల్లాస్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్



**గ్లోబల్ స్టార్** రామ్ చరణ్, ఎస్.శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్'జనవరి 10న విడుదల కాబోతోంది. సంక్రాంతికి రాబోతోన్న ఈ సినిమాను అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. ఈ మూవీలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో డల్లాస్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ మాట్లాడుతూ నా నుంచి సోలో ఫిల్మ్ వచ్చి ఐదేళ్లు అవుతోంది. ఇది నాకు చాలా ప్రత్యేక మైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశ పర్చదు. ఏం సాధించాలన్నా సహనం ఉండాలి. పుష్ప 2తో సుకుమార్ అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. సుకుమార్ మా ఈ వెంట్‌కు వచ్చి మాట్లాడటం ఆనందంగా ఉంది. దిల్ రాజుతో పని చేయడం ఆనందంగా ఉంది అని అన్నారు. సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ.. ఓవర్సీస్ ఆడియెన్స్ తెలుగు సినిమాల్ని ఎక్కువగా ఆదరిస్తుంటారు. దిల్ రాజు నాకు ఫస్ట్ ఛాన్స్ ఇచ్చాడు. నన్ను నిలబెట్టినందుకు దిల్‌రాజు రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. నేను క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు తమన్ సాయం చేశాడు. కానీ అది నేను వాడుకోలేకపోయాను. చిరంజీవితో కలిసే ఈ గేమ్ చేంజర్ చూశాను. ఫస్ట్ హాఫ్ అద్భుతం.. ఇంటర్వెల్ బ్లాక్ బస్టర్.. సెకండాఫ్‌లో ఫ్లాష్ బ్యాక్ గూస్ బంప్స్, ఫినామినల్.. జెంటిల్మెన్, భారతీయుడు చిత్రాలను ఎంతగా ఎంజాయ్ చేశానో మళ్లీ అంతే ఎంజాయ్ చేశాను. గేమ్ చేంజర్ క్లైమాక్స్‌లో రామ్ చరణ్ నటనకు జాతీయ అవార్డు పక్కాగా వస్తుంది అని అన్నారు.

స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ. డల్లాస్‌లో ఈవెంట్ గురించి రాజేష్‌తో మాట్లాడాం. అద్భుతంగా ఆర్గనైజ్ చేశారు. శంకర్ నిర్మించిన వైశాలి మూవీని తెలుగులో రిలీజ్ చేశాను. అలా శంకర్‌తో జర్నీ చేస్తున్న మేం ఇలా గేమ్ చేంజర్‌ను నిర్మించాం. మా కో డైరెక్టర్ గారి ద్వారా శంకర్‌గారితో సినిమా చేయాలని, తెలుగు సినిమా చేయాలని అనుకుంటున్నారని తెలిసింది. అప్పుడే ఆర్‌ఆర్‌ఆర్ షూట్‌లో రామ్‌చరణ్ ఉన్నారు. అప్పుడు ఈ కథ ఆయనకు చెప్పడం, నచ్చడం అలా జర్నీ మొదలైంది. మా బ్యానర్లో ఇది 50వ సినిమా. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ వల్లే ఈ సినిమా ఈ స్థాయికి వచ్చింది. శంకర్ గారి పాటలు, ఫైట్లు సెల్ ఫోన్‌లలో చూస్తే ఫీలింగ్ రాదు. వాటిని బిగ్ స్క్రీన్‌పైనే చూడాలి. ప్రతీ సాంగ్‌ను శంకర్ అద్భుతంగా డిజైన్ చేసుకుంటారు. రామ్ చరణ్, సూర్యకి మధ్య జరిగే సీన్లు నెక్ట్స్ లెవెల్లో ఉంటాయి.

తమన్ మంచి సంగీతాన్ని ఇచ్చాడు.నా వెన్నంటి ఉండి నడిపిస్తున్న టీంకు థాంక్స్. ఓ తెలుగు సినిమాకు ఇలా మొదటి సారిగా ఇక్కడ ఈవెంట్ నిర్వహించి గేమ్ చేంజర్‌తో.. గేమ్ చేంజ్ చేశాం. ఈ సంక్రాంతికి గేమ్ చేంజర్ పెద్ద హిట్ కాబోతోంది. గేమ్ చేంజర్‌తో పాటుగా సంక్రాంతికి వస్తున్నాం తీసుకురమ్మని చిరంజీవి, రామ్ చరణ్ సపోర్ట్ ఇచ్చారు. బాలయ్య బాబు డాకు మహారాజ్ చిత్రం కూడా రాబోతోంది. పండుగకు రాబోతోన్న అన్ని చిత్రాలు సూపర్ హిట్ అవ్వాలి అని అన్నారు.

స్టార్ డైరెక్టర్ ఎస్.శంకర్ మాట్లాడుతూ నేను ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాను. ఇక్కడకు రావాలా? వద్దా? అనుకున్నాను. కానీ మీ అందరి కోసం వచ్చాను. పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా ఎంటర్టైనర్ చేయాలని అనుకు న్నాను. అలాంటి ఓ సినిమానే గేమ్ చేంజర్. గవర్నమెంట్ ఆఫీసర్, పొలిటీషియన్ మధ్య వచ్చే ఘర్షణ, వార్ మీదే ఈ చిత్రం ఉంటుంది. రామ్ చరణ్‌ఎంతో సటిల్డ్‌గా నటించారు. కాలేజ్ లుక్‌లో చాలా ఫైర్ ఉంటుంది. పంచెకట్టులో అప్పన్నగా అద్భుతంగా నటించారు. సాంగ్స్‌లో అదిరిపోయే స్క్రీన్ ప్రజెన్స్, అద్భుతమైన డ్యాన్స్‌లతో రామ్ చరణ్ మెస్మరైజ్ చేశారు. అంజలి న్యాచులర్ యాక్టర్. సర్ ప్రైజ్ అండ్ షాకింగ్‌గా ఆమె పాత్ర ఉంటుంది. శ్రీకాంత్ గారు, బ్రహ్మానందం, సునీల్,వెన్నెల కిషోర్ ఇలా చాలా మంది సినిమా కోసం పని చేశారు. తెలుగు సినిమాలో తెలుగు మ్యూజిక్ డైరెక్టర్ ఉండాలని అనుకున్నాను. రెహమాన్‌గారే నా సినిమాలకు సంగీతాన్ని ఇస్తుంటారు. తమన్‌మీద చాలా బాధ్యత, ఒత్తిడి ఉండేది. కానీ ఆయన అద్భుతమైన పాటల్ని ఇచ్చారు. సోషియో, పొలిటికల్, మాస్ ఎంటర్టైనర్‌గా గేమ్ చేంజర్ రాబోతోంది అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ .తమన్ మాట్లాడుతూ, శంకర్‌తో పని చేసే ఛాన్స్ వస్తుందని నేను అనుకోలేదు. పైగా రామ్ చరణ్, శంకర్ కాంబోలో నాకు ఛాన్స్ వస్తుందని అస్సలు అనుకోలేదు. ఇవన్నీ అనుకుంటే.. గేమ్ చేంజర్ అని టైటిల్ పెట్టడంతో మరింత ప్రెజర్ పెరిగింది. ఈ సంక్రాంతికి మూడు చిత్రాలు వస్తున్నాయి. అన్నీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

చరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి మాట్లాడుతూ ఇలా అమెరికాలో ఈవెంట్ చేయడం ఇదే మొదటి సారి. రామ్ చరణ్, శంకర్ ఇలా అందరూ మన కోసం వచ్చారు. ఈ సినిమాను పెద్ద హిట్ చేయాలి అని అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ,'ఓ తెలుగు సినిమా ఈవెంట్ డల్లాస్‌లో జరగడం ఇదే మొదటి సారి. రామ్ చరణ్ ఇక్కడకు వచ్చారు. ఇక డల్లాస్‌లో ఈవెంట్లు జరుగుతుంటాయి. దానికి ఇదే ప్రారంభం. శంకర్ సినిమాలంటే మాకు ప్రాణం. శంకర్ మా అందరికీ స్ఫూర్తి'అన్నారు.

వెర్సటైల్ యాక్టర్ ఎస్.జె.సూర్య మాట్లాడుతూ రామ్ చరణ్ రియల్ కింగ్. బిహేవియర్, డ్యాన్స్, స్టైల్, యాక్టింగ్ ఇలా అన్నింట్లో రామ్ చరణ్ కింగ్.'గేమ్ చేంజర్' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది అని అన్నారు.

# వన్ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్న 'సలార్' పార్ట్ 1 సీజ్ ఫైర్



**రెబెల్ స్టార్** ప్రభాస్ సెన్సేషనల్ మూవీ "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" వన్ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటోంది. ఈ సినిమా గతేడాది డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదలైంది. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద దాదాపు 700 కోట్ల రూపాయల వసూళ్లు సాధించింది. ఈ సినిమా కేవలం 6 రోజుల్లోనే రూ.500 కోట్ల వసూళ్ల క్లబ్ లో చేరడం విశేషం. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ సినిమా 300 రోజులు కంటిన్యూగా ట్రెండింగ్‌లో కొనసాగి కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో ప్రభాస్ చేసిన భారీ యాక్షన్ ఎపిసోడ్స్, ఓవరాల్ పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, ఛరిష్మా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి.

"సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" రిలీజై ఏడాది పూర్తయిన సందర్భంగా సోషల్ మీడియాలో ఈ సినిమా పోస్టర్స్ సందడి చేస్తున్నాయి. "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించారు. శృతి హాసన్ హీరోయిన్ గా నటించింది. హోంబలే ఫిలింస్ బ్యానర్‌లో నిర్మాత విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని నిర్మించగా..భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించారు. ప్రస్తుతం "సలార్ 2, శౌర్యంగపర్వ" చిత్రీకరణ జరుపు కుంటోంది.

# 'డ్రింకర్ సాయి' నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్



**ధర్మ, ఐశ్వర్య శర్మ** హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవ రాజు లహరిధర్ నిర్మిస్తు న్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తు న్నారు. 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవు తోంది. ఈరోజు "డ్రింకర్ సాయి' ' నుంచి 'నువ్వు గుద్దితే..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.శ్రీ వసంత్ కంపోజ్ చేయగా, చంద్రబోస్ లిరిక్స్ అందిం చారు. జెస్సీ గిఫ్ట్ పాడారు.




# 'మర్రిచెట్టు కింద మనోళ్లు' సినిమా ప్రారంభం

**శ్రీ నారసింహా చిత్రాలయం** బ్యానర్‌పై నరేష్ వర్మ ముద్దం దర్శకత్వంలో, ప్రమోద్ దేవా, రణధీర్, కీర్తన స్వర్గం ముస్కాన్ రాజేందర్ హీరోహీరోయిన్లుగా "మర్రిచెట్టు కింద మనోళ్ళు" మూవీ సారథి స్టూడియోలో పూజ కార్యక్రమంతో ప్రారంభమైంది. సీనియర్ నటుడు బాబు మోహన్ నటీనటులపై క్లాప్ కొట్టారు. ఆర్టిస్టు నాగ మహేష్. కెమెరా స్విఛాన్ చేశారు. థర్టీ ఇయర్స్ పృథ్వీ, రాజీవ్ కనకాల, తెలుగు ఫిలించాంబర్ అధ్యక్షులు దామోదర ప్రసాద్, నిర్మాత సీ కళ్యాణ్, టీ ఎం ఏ ఏ ప్రెసిడెంట్ రష్మీ ఠాగుర్ చిత్ర ప్రారంభోత్సవంలో పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ.. "బ్యానర్, టైటిల్, డైరెక్టర్.. ఇలా ఈ సినిమాకు అన్నీ పవర్ ఫుల్‌గానే ఉన్నాయి. బ్యానర్ నారసింహుడి పవర్‌ఫుల్ రూపాన్ని చూపించడం సినిమాపై పాజిటివ్ పెంచుతుంది. "మర్రిచెట్టు



కింద మనోళ్ళు" చాలా మంచి టైటిల్. నేను కూడా ఈ సినిమాలో నటిస్తున్నాను. ఈ సినిమామంచి హిట్ అవుతుందని నమ్మకం ఉంది. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్." అని అన్నారు. దర్శకుడు నరేష్ వర్మ ముద్దం మాట్లా డుతూ, "ప్రతిఒక్కరిని అలరించే విధంగా ఒక మంచి సబ్జెక్టుతో చేస్తున్నచిత్రమిది. "మర్రిచెట్టు కింద మనోళ్ళు" టైటిల్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రారంభానికి ముందే ఈ సినిమా జనాల్లోకి వెళ్లిపోయింది. ఈ సినిమాను సపోర్టు చేసి, ఆదరించాలని అందరిని కోరుకుంటున్నాను"అన్నారు. థర్టీ ఇయర్స్ పృథ్వీ మాట్లాడుతూ,"ఈ సినిమా ప్రారంభోత్సవానికి నా తోటి సీనియర్ నటుడు బాబు మోహన్ వంటి వారితో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉంది. ఈ సినిమా అద్భుత విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. చిత్రయూనిట్ అందరికి ఆల్ ది బెస్ట్." అని అన్నారు. సహ నిర్మాత ఆకుల రిషేంద్ర నరసయ్య మాట్లాడుతూ,"యువతకు సరైన దిశ నిర్దేశం చేసే సబ్జెక్ట్ ఇది. ఇప్పటికే ఈ సినిమా పబ్లిక్ లోకి వెళ్ళిపోయింది. ఇందులో మా కొడుకు ప్రమోద్ దేవా ఒక హీరోగా నటిస్తున్నాడు. సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులందరికి ధన్యవాదాలు."అని అన్నారు. సహ నిర్మాత బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ, "మర్రి చెట్టు తెలియని వారు ఉండరు. మర్రి చెట్టు కాన్సెప్టుతో రానున్న ఈ సినిమా అందరిని అలరించడం ఖాయం. ఇండస్ట్రీలో ఒక మంచి సినిమాగా నిలబడే దమ్మున్న సబ్జెక్టు ఇది. వరుసగా సినిమాలు చేస్తున్నాము. ఈ సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు ధన్యవాదాలు. పాజిటివ్ వేవ్‌తో ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడం ఖాయం."అని అన్నారు. ఘర్షణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. "దర్శకుడు నరేష్ వర్మ మంచి కాన్సెప్టుతో సినిమా చేస్తున్నాడు. సినిమా భారీ హిట్ కావాలని కోరుకుంటున్నాను." అని అన్నారు.

హీరోలు ప్రమోద్ దేవా, రణధీర్ మాట్లాడుతూ, "ఇలాంటి క్రేజీ ప్రాజెక్టులో అవకాశం రావడం ఆనందంగా ఉంది. దర్శకుడు నరేష్‌వర్మకు కృతజ్ఞతలు. తల్లిదండ్రులు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశలు నిజం చేస్తాం"అన్నారు. హీరోయిన్లు కీర్తన స్వర్గం ముస్కాన్ రాజేందర్ మాట్లా డుతూ, "కెరీర్‌కు హెల్ప్ అయ్యే సినిమా అని ఖచ్చితంగా చెప్పగలను. ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు, నిర్మాతలకు కృతజ్ఞతలు" అని అన్నారు.

# సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ 'జానకి వెర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ..'

**సూపర్ స్టార్** సురేష్ గోపి అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో కాస్మోస్ ఎంటర్టైన్మెంట్స్‌పై జె. ఫణీంద్ర కుమార్ నిర్మాతగా ప్రవీణ్ నారాయణ దర్శకత్వంలో వస్తున్న యదార్థ సంఘటనల ఆధారంగా వాస్తవిక దృక్పథ కోణంలో తీసిన సినిమా జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (జె.ఎస్.కె). బైజు సంతోష్, మాధవ్ సురేష్ గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఇంటెన్స్ కోర్టు డ్రామాగా ఈ చిత్రాన్ని నిర్మించారు. అనుపమ పరమేశ్వరన్ సినిమాలో జానకి పాత్రలో నటిస్తోంది. యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జానకి పై జరిగిన అన్యాయాన్ని కోర్టులో ఎలా ఎదుర్కొంది అన్న అంశాన్ని ఇంటెన్స్ డ్రామాగా నిర్మించారు. ఈ కేసును వాదించే లాయర్ పాత్రలో సూపర్ స్టార్ సురేష్ గోపి నటించారు. ఈ సినిమాని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని మూవీ మేకర్స్ తెలిపారు.



# సుమంత్ ప్రభాస్, రెడ్ పప్పెట్ 'ప్రొడక్షన్స్ నెం1' ఫస్ట్ షెడ్యూల్ పూర్తి



**తన తొలి మూవీ** మేం ఫేమస్‌తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీతో రాబోతున్నారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. ... ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఫస్ట్ షెడ్యూల్‌ని రేలంగి, వేల్పూరి, భీమవరంలోని బ్యూటీఫుల్ లోకేషన్స్ లో షూట్ చేశారు.

ఈ యూత్‌ఫుల్ మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ బిగ్ స్క్రీన్స్‌కు సరికొత్త ఎక్స్ పీరియన్స్ తీసుకువస్తుంది.

ఈ చిత్రంతో నిధి ప్రదీప్ హీరోయిన్ గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను రోహిత్ కృష్ణ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి సాయి సంతోష్ సినిమాటోగ్రఫీని, నాగ వంశీ కృష్ణ సంగీతం అందిస్తున్నారు, ప్రొడక్షన్ డిజైనర్ ప్రవల్య, ఎడిటర్ అనిల్ కుమార్ పి. నటీ నటులు: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను,రోహిత్ కృష్ణ తది తరులు.

# 'క్రావెన్‌గా మారడం గురించి టేలర్ జాన్సన్'

**వరల్డ్ లోనే** మోస్ట్ హ్యాండ్సం మ్యాన్ అయిన టేలర్ జాన్సన్ తన ఫ్యాన్స్ తో మాట్లాడుతూ, తను క్రావెన్ ది హంటర్ అనే సినిమా కోసం, తనను తాను ఎలా మార్చుకున్నాడో వివరంగా చెప్పాడు. అక్కడ ఉన్న మోస్ట్ ఫ్యామస్ యాక్టర్స్ అందరిలోకీ, టేలర్ జాన్సన్ ఒకడు అని నిస్సందేహంగా చెప్పొచ్చు. అలానే అతను క్రావెన్ అనే రోల్ కోసం ఫిజికల్ గా ఎలా ట్రాన్స్ఫార్మ్ అయ్యాడో చూస్తే, అతని ఫిట్నెస్ లెవెల్ ఏ రేంజ్ లో ఉందో ఎవ్వరికైనా అర్థం అవుతుంది.

2024 లో ప్రస్తుతం ఉన్న అందరిలోకీ మోస్ట్ హ్యాండ్సమ్ మ్యాన్‌గా పేరు తెచ్చుకుని, హాలీవుడ్ హార్ట్ త్రాబ్ అయిపోయాడు టేలర్ జాన్సన్. ఎన్నో కఠినమైన వ్యాయామ నియమాలు పాటించి, స్ట్రిక్ట్ డైట్ రోటీన్ తో ఆకట్టుకునే ఫిజిక్ తో పాటుగా చాలా ఎట్రాక్టివ్‌గా మారాడు. అతనికి ఫిట్నెస్ మీద ఉన్న ఆసక్తి కారణంగా, మార్వెల్ క్యారక్టర్ అంత బాగా రూపొందింది. ఈ మధ్య అతనితో జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో, ఆర్ రేటెడ్ స్టోరీ కోసం, తను ఎంత కష్ట పడ్డాడో చెప్పాడు. క్రావెన్ రోల్ కి ఉన్న ఫిజిక్ కోసం, నేను డేవిడ్ కింగ్స్ బరీ అనే ట్రైనర్, నేట్ ష్మిత్ అనే న్యూట్రిషనిస్ట్ హెల్ప్ తీసుకున్నాను. కామిక్స్‌లో చూస్తే, క్రావెన్ చాలా పెద్ద వాడిలా కనిపిస్తాడు. అందు వల్ల, ఆ పాత్రకు మజిల్స్ ఎక్కువగా పెంచాల్సి వచ్చింది. కామిక్‌బుక్స్‌లో చూసిన క్రావెన్ క్యారక్టర్‌నే, ఆడియన్స్ అందరూ స్క్రీన్ మీద చూడాలనుకుంటారు. అలా ఉండాలి అంటే ఏం చేయాలో ఆలోచిస్తే, ఆ కాస్ట్యూమ్‌కి కరెక్ట్‌గా సెట్ అవ్వాలి అంటే, బాడీ ట్రాన్స్ఫార్మ్ చేయాలని డిసైడ్ అయ్యాను. కానీ, ఇదేమీ అంత సులభమైన పని కాదు. కొన్ని సంవత్సరాల పాటుగా జరిగే పనిని, మేము కేవలం ఆరు నెలలలో చేశాం! అని చెప్పాడు టేలర్ జాన్సన్. ఆ తర్వాత, అతని ట్రైనర్ కింగ్స్ బరీ మాట్లాడుతూ, ట్రేలర్ జాన్సన్ చాలా త్వరగా మజిల్ బిల్డ్ చేసుకుంటూ వచ్చారు. రోజు రోజుకీ, షూటింగ్ సమయంలో, ఒక లోకేషన్ నుంచి ఇంకొక లోకేషన్‌కు, మొబైల్ జిమ్ ను ఉపయోగించే వాళ్ళం. వారానికి ఐదు సార్లు, ఆయన వెయిట్ ట్రైనింగ్‌లో ఉండేవారు. అప్పుడు చాలా ఛాలెంజెస్‌ను ఫేస్ చేశాం.. రోజు రోజుకీ మాకు కొంచెం టెన్షన్ ఉండేది గానీ, ఎక్కువ ట్రైనింగ్ వల్ల కూడా మజిల్ డ్యామేజ్ అవుతుంది అని, కొన్ని ప్రత్యేకమైన వర్కౌట్స్ మాత్రమే చేసే వాళ్లం. అని చెప్పుకు వచ్చాడు.

క్రావెన్ ది హంటర్ అనేది ఒక యాక్షన్, ఆర్ రేటెడ్ సినిమా. మార్వెల్ కామిక్స్‌లో వచ్చిన ఫేమస్ విలన్స్‌లో, క్రావెన్ ఎలా ఉన్నాడో ఈ కథలో తెలుస్తుంది. ఆరోన్ టేలర్ జాన్సన్ ఈ కథలో క్రావెన్ పాత్రలో నటించారు. అతని తండ్రి నికోలస్ క్రావినోఫ్ ఒక క్రూరమైన గ్యాంగ్స్టర్ (రస్సెల్ క్రోవ్). ఆ పరిణామాల వల్ల, క్రావెన్ కూడా కొన్ని క్రూరమైన పరిణామాలతో, ప్రతీకారం తీర్చుకునే మార్గాన్ని మొదలు పెట్టాడు. అలా ప్రపంచంలోనే గొప్ప హంటర్‌గా మారడమే కాకుండా, అందరూ భయపడే వ్యక్తిగా ఎలా మారాడు అన్నదే కథ. ఈ సినిమాకి, జె.సి. దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో, చాందోర్, అరియానా డిబోస్, ఫ్రెడ్ హెచింగర్, అలెశాంద్రో నివోలా, క్రిస్టోఫర్ అబాట్, రస్సెల్ క్రోవ్ కూడా నటించారు. సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో, ఇండియాలో జనవరి 1వ తేదీన 'క్రావెన్ ది హంటర్ ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది



## తాటిపూడిలో బోటు షికారు ట్రయిల్ రన్

శృంగవరపుకోట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన తాటిపూడిలో బోటుషికారుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 29వ తేదీ నుంచి తాటిపూడి గోస్తనీ నదిలో బోటుషికారును ప్రారంభిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు శనివారం వాటర్ స్పోర్ట్స్ సెంపిల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ చెందిన నిర్వాహకులు మూడు మోటారు బోట్లు, నాలుగు ఫెడల్ బోట్లు, నాలుగు కక్య బోట్లును ఏర్పాటు చేసే ముందుగా నదిలో ట్రయిల్ రన్ కోసం ప్రయాణించారని తెలిసింది. బోటులో ప్రయాణించే సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా లైఫ్ జాకెట్లు వేసి ట్రయిల్ రన్ నిర్వహించారు. చేపట్టిన ట్రయిల్ రన్ విజయవంతం అయినట్లు తెలుస్తుంది. గతంలోని విజయవాడ కృష్ణా నదిలో కొన్ని అనివార్య కారణాలు వల్ల పర్యాటకులతో బోటు మునిగిపోయి చాలా మరణాలు చోటు చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. దీంతో అప్పటి నుంచి రాష్ట్రంలో ఉన్న నదీ పర్యాటక ప్రాంతాల్లో బోటు షికారును నిలిపివేశారు. అదేవిధంగా తాటిపూడిలో కూడా బోటు షికారు నిలిచిపోయింది. ఇటీవల కూటమి ప్రభుత్వం రాష్ట్ర మంతటా బోటు షికార్లకు మళ్ళీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఎన్నో ఏ నుంచి తాటిపూడి గోస్తనీ నదిలో నిలిచి పోయిన బోటు షికారు అందుబాటులోకి వస్తుందని వాటర్ స్పోర్ట్స్ సెంపిల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ మేనేజర్ అశోక్ తెలిపారు. మొత్తం మీద బోటు షికారుతో తాటిపూడి పర్యాటక ప్రాంతానికి మళ్ళీ పూర్వ వైభవం రానుంది.

## చినుకు పడితే చాలు ఆ రోడ్డు చిత్తడి

చీపురుపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



చినుకులు పడితే చాలు ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే నరకాన్ని చవిచూడాలి స వస్తుందంటూ పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. చీపురుపల్లి మండలం పేరిపి పంచాయతీ పరిధిలో గల పాలెం గ్రామానికి పేరిపి ప్రధాన రహదారి నుంచి తెల్లపాలెం గ్రామం వెళ్ళేందుకు లింకు రహదారిని ఏర్పాటు చేశారు. అయితే ఈ రహదారిని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టకపోవడం వల్ల కొన్ని చోట్ల మట్టి రహదారి మాత్రమే మిగిలి ఉండటంతో కొద్దిపాటి చినుకులు ఆ రోడ్డు మొత్తం చిత్తడిగా మారుతుంది. నడిచి వెళ్ళాలన్న ద్విచక్ర వాహనాలతో వెళ్ళాలన్న ఆఖరుకు నాలుగు చక్రవాహనాలతో వెళ్ళాలన్న ఈ రోడ్డులో నరకాన్ని చవిచూడక తప్పదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బురద మయమైన రహదారితో నానా అవస్థలు పడుతున్నా తమకు రహదారిని పూర్తిస్థాయిలో నిర్మాణం జరిపి రహదారి అవస్థలను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పేరిపి ప్రధాన రహదారి నుంచి పాలెం మీదుగా ఆర్థివలస, రావివలస ప్రాంతాలకు ఆనుకుని చీపురుపల్లి ప్రధాన పట్టణానికి చేరుకోవడానికి ఈ రహదారి ఎంతగానో దోహదపడుతుందని అటువంటి రహదారి ఛిద్రంగా మారడం వల్ల అవస్థలు పడుతున్నామంటూ ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పలె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పలు రహదారులు నిర్మాణం కోసం గుర్తించినప్పటికీ కనీస చర్యలు కానరాకపోవడం పట్ల పలు గ్రామాలు ప్రజలు విమర్శలు చేస్తున్నారు. పండుగ నాటికి పూర్తిస్థాయిలో గ్రామాలో మౌలిక వసతులు కల్పిస్తామంటూ ఉపన్యాసాలు చేస్తున్న నాయకుల మాటలు నీటి మూటలేనని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో నరకాన్ని తలపిస్తున్న రహదారుల పైన అధికారులు, పాలకులు దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు.

## అభయ హాస్పటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

బొబ్బిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



పట్టణంలో ఫ్లైవర్ పక్కన స్థానిక ఎమ్మెల్యే బేబినాయన అభయ హాస్పటల్‌ను ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సామ ర్థ్యం 70 పడకలతో అన్ని సదుపాయాలు కలిగి ఉండటం సంతృప్తి కలిగించే విషయమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో దూరప్రాంతాలకు వెళ్ళే వీలు లేకుండా ఆక్సిజన్ సదుపాయాలు విశాలమైన గదులతో చక్కని వాతావరణంలో ప్రారంభం కావడం శుభప్రద మన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపీనాద్‌తో పాటు అనేక మంది వైద్యులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్న ఎస్.ఐ


పాచిపెంట, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



మత్తు పదార్థాలైన గంజాయి, నాటుసారా మద్యం అలాగే పశువులు అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులకు గుండెల్లో దడ పుట్టిస్తున్న పాచిపెంట ఎస్.ఐ వెంకట సురేష్ అని చెప్పవచ్చు. పాచిపెంట మండల పోలీస్‌స్టేషన్ ఒడిశా ఆంధ్ర సరిహద్దులో పోలీస్‌స్టేషన్ ఉండటం వల్ల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు అతి చెరువులో ఉండటం పోటీసులు విధులకు కత్తిమీద సాము అని చెప్పవచ్చు. ఈ పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఒకవై లా అండ్ ఆర్డర్ మరోవైపు పాచిపెంట మండలం 28 పంచాయతీలులో ప్రజలు బాగోగులు చూసుకోవడంతో పాటు మాదకద్రవ్యాలు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన బాద్యత ఈ పాచిపెంట పోలీస్‌స్టేషన్ అధికారిపై ఉండటం ఆయన విధివిధానాలకు పెనుసవాల్ అని చెప్పవచ్చు. పాచిపెంట ఎస్.ఐగా పని చేసిన వెంకట సురేష్ సాలూరు పట్టణ ఎస్.ఐగా విధులు నిర్వహించి ఇటీవల మూడు నెలల క్రితం పాచిపెంట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టారు. ఆయన విధులు నిర్వహించినప్పటి నుంచి ఇంతవరకు పలుమార్లు గంజాయి పట్టుకుని వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా నాటుసారా ఒడిశా రాష్ట్రం నుంచి అక్రమ రవాణా చేస్తున్న అక్రమ వాయపారులు నుంచి 70లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. వచ్చిన అతి కొద్ది నెలల్లో ఎంతో చాకచక్యంగా సమాచారం తీసుకుని అక్రమార్కులు గుండెల్లో రైళ్ల పరుగెత్తిస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.

## ఎస్.కోటలో ట్రాఫిక్ కష్టాలు

శృంగవరపుకోట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఎస్.కోట పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకి పెరుగుతూనే ఉన్నాయి. ఇటు షిర్డిసాయి ఆలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, శ్రీనివాస థియేటర్ వరకు అలాగే అటు దేవిబొమ్మ జంక్షన నుంచి విజయ నగరం వైపు వెళ్ళే వన్వే ట్రాఫిక్ జంక్షన్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. అసలు ట్రాఫిక్ సమస్యలకు కారణం రోడ్డు పక్కన ఇరువైపులా పలు అనధికార షాపులు ఏర్పాటు అదేవిధంగా మోటారు సైకిల్, ఆటోలు, కార్లు, వ్యాన్లు, గూడ్స్ తదితర వాహనాలు రోడ్డు పక్కనే నిలిపి వేయడంతో విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నట్లు ప్రజలు అంటున్నారు. ఇక వాహనాల రాకపోకలలో విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్ నిత్యం స్తంభించి పోతుంది. అటు వైపు ప్రయాణిస్తున్న ఇటు పాదచారులు అటు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నట్లు తలుస్తుంది. ఒక్కోక్కసారి చాలా సమయం వరకు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని అందువల్ల ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన సాధ్యం : ఏపి మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త



రాష్ట్రంలో సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఏపి మార్క్‌ఫెడ్ చైర్మన్,టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని పూతికపేట గ్రామంలో పార్టీ నాయకులు సుంకరి లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ శీల రాములప్పుడు ఆధ్వర్యం లో 25 కుటుంబాల వారు ఆదివారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నెల్లిమర్లలోని పార్టీ కారా ్యలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో కొత్తగా చేరిన వారికి పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో కలిసి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర ్భంగా బంగార్రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయదని అన్నారు. అధికారంలోనికి రాగానే సామాజిక పింఛను పెంపుదల చేసి మాట నిలబెట్టుకున్నదని అన్నారు. మిగిలిన హామీల అమలుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనికి తీసుకువెళ్త న్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు, పార్టీ విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ,వానపల్లి వీరభద్రరావు, బోనుమహంతి ఆదినారాయణ మాస్టారు, పార్టీ స్థానిక నాయకులు మద్దు సూర్యనారాయణ,సుంకర లక్ష్మి,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘాల కమిటీ చైర్మన్లకు అభినందనలు : మంత్రి

సాలూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



సాలూరు నియోజకవర్గంలో మూడు నీటి ప్రాజెక్టులు ఉండగా జరిగిన నీటి సంఘాల కమిటీ చైర్మన్ ఎన్నికలలో మూడు చైర్మన్ పదవులను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుందని మహిళ శిశు, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్థానిక విలేకర్లకు తెలిపారు. వెంగళరాయసాగర్ ప్రాజెక్టుకు చైర్మన్ మత్స గోదావరి, వైస్ చైర్మన్ పెంట సత్యం అని ఇంకా పెద్దగెడ్డ ప్రాజెక్టుకు చైర్మన్ గుండ్రోతు పార్వతమ్మ,వైస్ యాసర్ల అప్పారావు అని అలాగే ఆంధ్ర ప్రాజెక్టుకు చైర్మన్ కోడి సతీష్‌కుమార్, వైస్ చైర్మన్ గంగునాయుడు అని వారి పేర్లు వెల్లడించారు. అనంతరం చైర్మన్, వైస్‌చైర్మన్‌గా ఎన్నుకోబడిన వారందరికీ మంత్రి సంధ్యారాణి అభినందనలు తెలియజేశారు. టీడీపీ పట్టణ అద్యక్షుడు నిమ్మాది చిట్టి, పరమేష్, గుళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## సుంకి పరిసరాల నుంచి కదలని కరిరాజులు

గరుగుబిల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని సుంకి గ్రామం నుంచి కరిరాజులు కదలడం లేదు. ఆదివారం రాత్రి సుంకి గ్రామ సమీపంలోకి ప్రవేశించిన ఏనుగులు గుంపు రాత్రి పంట పొలాల్లో కుప్పలుగా వేసిన వరి పంటను ఏనుగులు ధ్వంసం చేశాయని గ్రామానికి చెందిన రైతులు పెను గంటి గౌరునాయుడు, జమితిరెడ్డి సూర్యనారాయణలు తెలిపారు. అదేవిధంగా గెలలతో ఉన్న అరటి పంటతో పాటు, కొబ్బరి మొక్కలను ధ్వంసం చేశాయని పేర్కొన్నారు. నూర్పులు చేపట్టిందుకు పంట పొలాల్లో కుప్పలుగా వేసిన వరి పంటతో పాటు గెలలతో ఉన్న అరటి పంటను కొబ్బరి మొక్కలను ఏనుగులు ధ్వంసం చేయడంతో తీవ్ర నష్టాలకు గురయ్యాయని పేర్కొన్నారు. కొమరాడ, జియ్యమ్మవలస మండలాల నుంచి తరలివచ్చిన ఏనుగులు గడచిన రెండు రోజుల నుంచి సుంకి గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నాయి. వరి, అరటి తదితర పంటలు చేతికి అందివచ్చిన సమయంలో ఏనుగులు పూర్తిగా ద్వంసం చేయడంతో తీవ్ర నష్టాలకు గురయ్యాయమని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుంకి గ్రామ పరిసరాల్లో ఏనుగులు సంచరిస్తుండటంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ ప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందుకు అటవీశాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు

గరివిడి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు తాటిగూడ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఏ సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పదోతరగతి విద్యార్థులు రామానుజన్‌ని ఆదర్శంగా తీసుకుని జ్ఞాన సముపార్జన చేయాలని హెచ్.ఎం.శ్రీనివాస్ అన్నారు. పదోతరగతి విద్యార్థులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన గణితంలో మేధా సంపత్తి ఆమోఘమని హెచ్.ఎం వివరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

కురుపాం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఆరోగ్యమే మహాభాగ్యంగా గుర్తించిన ప్రభుత్వం పేవారికి ఆరోగ్యం బాగోలేక బాధపడుతున్న వ్యక్తులకు తమ ప్రభుత్వం అండగా ఉండి ఆర్థిక సాయం అందిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో గరుగుబిల్లి మండలం చెందిన జి.ఉషారాణికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుంచి వచ్చిన 68 వేల ఐదువందల రూపాయలు చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉషారాణి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం ఆదుకుని లేకపోతే ఎంతో నష్టపోయి ఉండేవాళ్లమని అందుకు ఎమ్మెల్యే జగదీశ్వరికి అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటామని వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండల కన్వీనర్ పురుషోత్తం నాయుడు, గరుగుబిల్లి మండల నాయకులు మధుసూధనరావు, తదితరులు పాల్గొన్నారు.

## కొట్యాడ జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా గణిత దినోత్సవం

లక్కవరపుకోట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని కొట్యాడ జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర ్భంగా ఆదివారం జాతీయ గణిత దినోత్స వంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గుమ్మడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులురామానుజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1887 తమిళనాడులోని ఈ రోడ్డులో శ్రీనివాసరామానుజన్ జన్మించారని ఆయన గణితంలో ఎన్నో కొత్త సూత్రాలు కనిపెట్టి ప్రపంచస్థాయిలో భారతదేశం కీర్తిని చాటి చెప్పారని అందుకే భారత ప్రభుత్వం 2011 నుంచి ఆయన పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్స వంగా ప్రకటించినట్లు తెలిపారు. మేథ్స్‌లో ఎవరు రాణిస్తారో మిగిలిన అన్నింటిని సునాయాసంగా నేర్చుకోగలరని విద్యార్థులు లెక్కలు బాగా నేర్చుకోవాలని సూచించారు. అలాగే 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఆదివారం ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు తెలిపారు.

## ముగిసిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు : జిల్లా అధ్యక్షుడుగా డి.రాము ఎన్నిక

గజపతినగరం,డిసెంబరు 22 ప్రభాతవార్త




గజపతినగరంలో రెండు రోజుల పాటు జరిగిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)32వ జిల్లా మహాసభలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఈ మహాసభల్లో పలుతీర్మానాలు చేశారు. నూతన విద్యా విధానం రద్దుచేయాలని,సెంట్రల్ యూనివర్శిటీకి నిధులు కేటాయించి, నిర్మాణం వేగవంతం చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చిరర్ల పోస్టులుభర్తీ చేయాలని,ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేశారు. అలాగే సంక్షేమ వసతి గృహాల్లో మెస్ చార్జీలు పెంచాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, స్కూల్ కాంప్లెక్స్ విధానాన్ని రద్దు చేయాలని , రాజాం, గజపతినగరం, విజయనగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ముగింపు సభలో యుటిఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి జివికె ఈశ్వరరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్, కౌలు రైతు సంఘం నాయకుడు రాకోటి రాము తదితరులు ప్రసంగించారు.రాష్ట్ర కమిటి నుంచి పరిశీలకుడుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.రామ్మోహన్ హాజరయ్యారు. అనంతరం 29 మందితో జిల్లా కమిటి ఏర్పడింది.జిల్లా అద్యక్ష, కార్యదర్శులుగా డి.రాము, సిహెచ్.వెంకటేష్, ఉపాధ్యక్షులుగా వి.చినబాబు,జె.రవికుమార్,ఎం.వెంకీ, ఎస్.సమీర, కె.జగదీష్, పి.రమేష్; కె.రమేష్,సహాయ కార్యదర్శులుగా కె.మణికుమార్, ఆర్.శిరీష, ఎస్.సోమేష్,ఈ .వంశీ, కె.రాజు ఎన్నికయ్యారు.

## అఖిల భారత సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ పోటీలకు శంకరరావు ఎంపిక

నెల్లిమర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త



దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 3వతేదీ నుంచి ఆరు రోజుల పాటు జరుగు నున్న అఖిల భారత సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ పోటీలకు నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన కాళ్ల శంకరరావు ఎంపికయ్యాడు. మండలంలోని మొయిద గ్రామ సచివాలయంలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శంకరరావు అఖిల భారత కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం ఇది మూడోసారి. ఈ పోటీల్లో శంకర రావు ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ ఉద్యోగుల పోటీల్లో శంకరరావు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.శంకరరావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), ఎంపీపి అంబళ్ల సుధారాణి,మొయిద, పూతికపేట గ్రామాల సర్పంచ్‌లు అట్టాడ కృష్ణ, లెంక మంగమ్మ, ఎంపీటీసీ పెనుమత్స సంతోష్‌బాబు, పంచాయితీ కార్యదర్శి ఎన్.మోహనరావు,రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## అకాల వర్షం రైతన్నలకు శాపం

చీపురుపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్న సామెత మాదిరిగా అరుగాలం కష్టపడి చెమటూర్చి పంట పండించిన రైతన్నలకు ప్రతీ యేడాది ఏదో ఒక రూపంలో శాపాలు వెంటాడుతూ రైతన్నలను కష్టాల పాలు చేస్తున్నారు. ఈ ఏడాది పంటలు బాగా పండాయి. పిల్లాపాపలతో పండుగ బాగా సాగిపోతుందన్న తరుణంలో రైతన్నలపై అకాల వర్షాలు పిడుగుల పడ్డాయి. గడచిన ఏడాది ఖరీఫ్ సజీనల్లో వరి పంటలను సాగు చేసిన రైతన్నలకు తాజాగా నాలుగు రోజులు బట్టి కురుస్తున్న అకాల వర్షాలు తీవ్ర నష్టాలను కలిగిస్తున్నాయి. సుమారు వెయ్యి ఎకరాల పైన చీపురుపల్లి మండలంలో కోసిన వరి పంటలు ఇంకా పొలాల్లోనే వరిదిబ్బలుగా ఉండి పోవడంతో రైతన్నలకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో వరిసాగు చేసుకున్న రైతులు ఇప్పటికే సగానికి పైగా వరి కుప్పలను పూర్తి చేసే ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు వరి ధాన్యాలను అమ్ముకుని సకాలంలో వారి ఖాతాలో డబ్బులు జమ అవుతుండటంతో ఆనంద పడుతున్న రైతులకు సగానికి పైగా వరి పంటలు ఇంకా పొలాల్లోనే ఉండి పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది చీపురుపల్లి మండలంలో సుమారు 6800 ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేయగా, 5800 ఎకరాల వరకు వరి పంట నూర్పులను రైతులు పూర్తి చేశారు. అధికారులు లెక్కల ప్రకారం చీపురుపల్లి మండలంలో ఇంకా సుమారు వెయ్యి ఎకరాలకు పైగా వరి నూర్పులను పూర్తి చేయాల్సి ఉంది. అకాల వర్షాలు కారణంగా కోసిన వరి పంటలను పొలాల్లోనే వరికుప్పలు పెట్టి రైతులు దీమాగా ఉన్న సమయంలో అకాల వర్షాలు వారిని ఆందోళకు గురి చేస్తున్నాయి. వరి పంట సాగు ప్రారంభం నుంచి ఎన్నో కష్టనష్టాలను కోర్చి పంటను పండిస్తే పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతు కన్నీరు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం రైతు నష్టపోకుండా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## అభిరుచితో ముందడుగు వేస్తే విజయం సొంతం ఖాయం

### నయంత విశ్వవిద్యాలయం సిఇఓ ప్రొ.రంజన్ బెనర్జీ -సెంచూరియన్‌లో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త




ఏ రంగంలోనైనా విద్యార్దులు తమ అభిరుచిలకు అనుగుణంగా కృషిచేసినపుడే గొప్ప విజయాలు సాధించగలరని నయంత విశ్వవిద్యాలయం సిఇఓ ప్రొఫెసర్ రంజన్ బెనర్జీ అన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాల యంలో టీ 4వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రంజన్ బెనర్జీ చేతుల మీదుగా పలువురు విద్యార్దులకు డిగ్రీ పట్టాల ప్రధానోత్స వం జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇతరులకు చేయూతనివ్వాలని అనా్రు. ఇతరుల జీవితాల్లో చిరునవ్వులు చూడగలిగినప్పుడే మనం గొప్ప వియాలను సాధించిన వారమవుతామని అన్నారు. విద్యార్దులు సాధించిన విజయాలను సెంచూరియన్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ప్రొఫెసర్ ముక్తికాంత్ మిశ్రా అభినందించారు. విద్యావేత్తలు, పరిశోధన ఆవిష్కరణల్లో ప్రపంచ ప్రమాణాల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంల ఉపాధ్యక్షులు ప్రొపెసర్ డిఎన్ రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్య సమగ్ర పాఠ్యాంశాలు, ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ చుట్టూ తిరుగుతుందని అన్నారు. చాన్సలర ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ జీవితాలకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు అని అన్నారు. ఈ యూనివర్శిటీలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. ఏ స్థాయిలో, ఏ ప్రాంతంలో స్థిరపడినా సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లడంలో మీ వంతు సహకారం అందించాలని విద్యార్దులకు సూచించారు. కేవలం ఏడేళ్ల వ్యవధిలోనే దేశంలో అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా అవతరించిందని అన్నారు. ఇది కేవలం చక్కగా రూపొందించబడిన కోర్సు నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్య శిక్షణ, డిజైన్ తయారీ, ప్రమోషన్ , ఆవిష్కరణలపై దృష్టి సారించడం, ఇంక్యుబేషన్ సెంటర్‌ల స్థాపన,పారిశ్రామిక వేత్తలను అబివృద్ధి చేయడానికి విద్యార్దులను ప్రోత్స హించడం, స్థానిక నిరుద్యోగ మహిళలుయువతకు ఉచిత నైపుణ్య శిఒణ ను అందించడం , సాఫ్ట్ సి ్కల్స్ ఉన్న విద్యార్దులకు ప్లేస్‌మెంటు , సేవలను పొడిగించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల సాధ్యమయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వర్ సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్స లర్ ప్రొపెసర్ సుప్రియ పట్టనాయక్, ఏపి కా ంపస్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, పాలకమండలి సభ్యులు పారిశ్రామిక వేత్త కుమార్ రాజా, డాక్టర్ పిఎస్ ఠాగూర్, ప్రొఫెసర్ కెసిబి రావు,పిఎన్ఎస్‌వి నరసింహం, ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, రమణారావు,డీన్‌లు సన్నిడియోల్, డాక్టర్‌విజయ్‌బాబు, డాక్టర్ పుష్పలత, డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, డాక్టర్ అనిల్‌కుమార్,ప్రొపెసర్ శాంతమ్మ పలువురు అద్యాపకులు , దేవిరాజు పద్మ, విద్యార్దులు పాల్గొన్నారు

## జనసేనలోనికి భారీ చేరికలు

గజపతినగరం, డిసెంబరు 22 ప్రభాతావార్త :



నియోజకవర్గ పరిధిలోని దేవుపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైకాపాను వీడి జనసేన పార్టీలో ఆదివారం చేరారు. బొండపల్లి వైకాపా జెడ్‌పిటిసి రాపాక సూర్యప్రకాష్ కుమారుడు రాపాక సాయి,యాట్ల తిరుపతి ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాల పెద్దలు మాజీ మంత్రి, జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ సమక్షంలో వీరంతా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి జనసేన కండువాలు కప్పి పడాల అరుణ వారిని పార్టీలోనికి ఆహ్వానిం చారు. జనసేనాని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమర్థ నాయకత్వం పట్ల ఆకర్షితులమై జనసేన పార్టీలో చేరుతున్నట్లు రాపాక సాయి, తిరుపతి అన్నారు. మాజీ మంత్రి పడాల అరుణ నాయకత్వంలో నాయోజక వర్గంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మునకాల జగన్నాధరావు, రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ప్రోజక్టు కమిటి డైరెక్టర్ తాళ్లపూడి సౌమిత్రి త్రివేది, జనసన ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, గజపతినగరం ఐటి కోఆర్డినేటర్ బోడసింగి సునిల్,పడాల అప్పలనాయుడు, మండల లక్ష్మినాయుడు, కరణం భాను తదితరులు పాల్గొన్నారు.

## 'ఆంధ్ర రిజర్వాయర్' నూతన చైర్మన్‌గా కోడి సతీష్

### అభినందించిన మంత్రి శ్రీనివాస్

గజపతినగరం, డిసెంబరు 22 ప్రభాతావార్త



ఆంధ్ర రిజర్వాయర్ ప్రోజెక్టు సాగునీటి విని యోగదారుల సంఘం నూతన కమిటి చైర్మన్‌గా గంగచోల్ల పెంట గ్రామానికి చెందిన కోడి సతీష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ప్రోజక్టు చైర్మన్‌కోసం నిర్వహించిన ఎన్నికల్లో డైరెక్టర్లు సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన చర్మన్ పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తానని ఆయన చెప్పారు. ఎన్నికయిన అనంతరం సతీష్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కారణమైయిన మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణికి, మాజీ ఎంపిపి మక్కువ శ్రీధర్ వైస్ ఎంపీపీ చలుమూరు వెంకటరావుకు కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు మాజీఎంపీపీలు కొండపల్లి కొండలరావు, మక్కువ శ్రీధర్, వైఎస్ ఎంపీపీ చలుమూరు వెంకటరావు, శీరంరెడ్డి రామ్‌కుమార్ ఉన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

విజయనగరం, డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్‌జగన్మోహన్ రెడ్డి జన్మ దినోత్స వ వేడుకలు చిన్నశ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర నేతృత్వంలో జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా చిన్న శ్రీను క్యాంపు కార్యాలయంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని సిరి సహస్ర ప్రారంభించారు. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో సిరి సహస్రతో పాటు 42 మంది సోల్జర్స్ రక్తదానం చేశారు. అనంతరం పినవేమలి గ్రామంలోని ఎబిసిడి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే విజయనగరం పట్టణంలోని చెవిటి, మూగ అంధుల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో సిరి సహస్ర పాల్గొని స్వయంగా ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, సోల్జర్స్ సభ్యుడు శివ, జగదీష్, సాయి, రామకృష్ణ, దక్షిణామూర్తి, పవన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

## తడిచిన వరిచేలను పరిశీలించిన తెదేపా నాయకులు

కంచిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండలంలో పోలేరు, బైరిపురం, ఘాటి ముకుందాపురం, ఎంఎస్‌పల్లి, జాడుపూడి పంచాయతీలో వర్షంలో తడిచిన వరిచేలను మండల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు మండలంలో చాలా వరకు వరి పొలాలు నీట మునిగాయి. దీంతో రైతులంతా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తడిచిన వరిచేలను పరిశీలించి అధికారులతో మాట్లాడి ప్రతి గింజ కొనుగోలు జరిగేటట్లు చూస్తామని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాదిన రామారావు, బొడ్డ హరిబాబు, భాస్కర్‌రెడ్డి, కిషోర్‌పాడి, కొత్తకోట శ్రీకాంత్, పూర్ణసాహూ, భాస్కర్ వంశీ రైతులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి



కంచిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

గణిత బీజం శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి సందర్భంగా కంచిలి మండలం చొట్రాయిపురం ఎంపీపీ స్కూల్‌లో హెచ్‌ఎం మద్దు తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్యాన్స్ మ్యాజిక్ స్క్వేర్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. శ్రీనివాస రామానుజన్ జయంతి తేదీ 22-12-2024లోని సంఖ్యల మొత్తం 22+12+20+24=78 అవుతుంది. ఈ 78 వచ్చేటట్లు 16 మంది విద్యార్థులు వల చిత్రంలో నిల్చుని ప్లేకార్డ్స్ పట్టుకుని డ్యాన్స్ మ్యాజిక్ స్క్వేర్ కార్యక్రమంలో 20 రకాలుగా ఎలా కలిపిన 78 వచ్చినట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్ల లింగమూర్తి, కర్రి సుందరరావు, బడ్డి కామరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొగాబెణి సర్పంచ్ ఆరోపణ సరికాదు

కంచిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కంచిలి మండలం బొగాబెణి సర్పంచ్ గడప సింహాచలం ఆరోపణ సరికాదని ఇందిరా క్రాంతి పథకం సిఎఫ్ భారతి 'ప్రభాతవార్త'తో అన్నారు. శనివారం కంచిలి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సమావేశంలో సర్పంచ్ సింహాచలం బొగాబెణి గ్రామానికి సిఎఫ్, డీలర్ ఒక వ్యక్తి చేస్తున్నట్లు లఅధికారుల సమక్షంలో ఆరోపించారని, కాని రేషన్ డీలర్ అదే గ్రామానికి చెందిన వేరే వ్యక్తి చేస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్, అధికారులకు తప్పుదోవ పట్టించారని ఆమె పేర్కొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్

సీతంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించబోయే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శోభిక మరియు పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ హాజరు కానున్నట్లు ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గిరిజనులు తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించుకోవచ్చని పీఓ తెలిపారు.

## తరుణ్‌కుమార్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

సంతబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర పంచాయతీకి చెందిన అట్టాడ తరుణ్‌కుమార్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు తెలుపుతూ ప్రశంసాపత్రం పంపించాఉ. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. వడ్డితాండ్ర పంచాయతీ సీనియర్ నాయకులు అట్టాడ తిరుపతిరావు కుమారుడైన తరుణ్‌కుమార్ (బిటెక్) పార్టీకి సంబంధించిన యాప్ వినియోగంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ మేరకు మంత్రి అచ్చెన్నాయుడు కూడా తరుణ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

## రైతులకు అండగా ఉంటా : సనపల



ఆముదాలవలస, డిసెంబర్ 22 ప్రభాతవార్త

నారాయణపురం ఆనకట్ట కుడి, ఎడమ పంట కాలువల పరిధిలో రైతులందరికీ అండగా ఉంటానని నూతనంగా ఎన్నికైన నారాయణపురం కమిటీ చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు అన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ తమ కుటుంబం రైతు కుటుంబం నుంచే వచ్చిందని, రైతుల కష్టనష్టాలు తనకు తెలిసినవేనని వారికి అండగా ఉండి వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. రైతుల పొలాలకు సకాలంలో సాగునీరు అందే విధంగా ముందస్తు ప్రణాళికలతో ముందకు వెళ్తానని అన్నారు. రైతుల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని వివరించారు. గతంలో నారాయణపురం ఆనకట్ట అధ్యక్షుడిగాను, అలాగే తన తండ్రి లక్ష్మణనాయుడు పరపతి సంఘం అధ్యక్షులుగా పని చేశారని అన్నారు. అలాగే కాలువల ఆధునీకరణతో పాటు కాలువలకు తలుపులు బిగించి సాగునీరు వృధా కాకుండా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ సహకారంతో నారాయణపురం కాలువల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. శివారు భూములు వరకు సాగునీరు అందించే లక్ష్యంగా ఇప్పటి నుంచే ఇరిగేషన్ సిబ్బంది సహకారంతో కార్యాచరణతో ముందుకు వెళ్తానని అన్నారు. తనకు ఎంతో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ చైర్మన్ పదవిని ఎంతో నమ్మకంతో తనకు కట్టబెట్టిన ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు ఎంతో రుణపడి ఉంటానని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపదరావు మురళీధర్, నూకరాజు, బోర గోవిందరావు, బొడ్డేపల్లి గౌరీపతిరావు, కోరుకొండ రమణమూర్తి, తంగి గురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కవిటి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ విగ్రహానికి స్థానిక నాయకులు, మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, ఉషోదయ సంఘం అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ తెప్పల మోహనరావు మరియు మాజీ సర్పంచ్ ఆరంగి మధుబాబు, ఎస్ఎంసి కోఆప్షన్ మెంబర్ ఆరంగి రాజు, వజ్జ రంగారావు, బెందాళం సురేష్, ప్రగడ మణిబాబు, గొరకల రామారావు, ఎస్ఎంసి సభ్యులు హరిహరరావు, ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీనివాసరామానుజన్ చరిత్ర, ఆవిష్కరించిన గణిత సూత్రాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే వివిధ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో బహుమతి పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులు విధిగా జాగ్రత్తలు తీసుకుని పంట నష్టాన్ని నివారించుకోవాలి

### మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు



మెళియాపుట్టి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కోత కోసి పొలంలో ఉన్న వరి చేను వర్షానికి తడిచినట్లయితే గింజ మొలకెత్తకుండా ఉండడానికి ఐదు శాతం ఉప్పు ద్రావణం అనగా లీటరు నీటికి 50 గ్రాములు కళ్ళ ఉప్పు చొప్పున కలుపుకుని పనలపైన పడే విధంగా పిచికారి చేయాలి. ఒకవేళ పొలంలో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్లపైకి తెచ్చుకుని ఉప్పు ద్రావణాన్ని చల్లుకోవాలి. వర్షాలు తగ్గగానే పనలను తిరగబెట్టి నూర్పిడి చేసుకోవాలి. ఇలా చేయడం వలన గింజ మొలకెత్త కుండా, రంగు మారకుండా నివారించవచ్చు. మినుము, పెసర, వేరుశనగ వేసిన పొలాల్లో నీరు నిలబడి ఉన్నట్లయితే పొలంలో చిన్న కాలువలు తీసి నీటిని మళ్లించేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## గణిత ప్రతిభా పరీక్షలో సత్తా చాటిన చాణుక్యనాయుడు



హిరమండలం, డిసెంబర్ 22 ప్రభాతవార్త

సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక శ్రీకాకుళం వారు నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలలో 8వ తరగతికి చెందిన యందవ చాణుక్యనాయుడు జిల్లాలో ప్రథమ స్థానం పొందారు. ఆదివారం శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మరియు డీఈఓ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, చక్రపాణి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిరమండలం ప్రధానోపాధ్యాయులు తులగాపు కేశవరావు, విద్యార్థి మరియు గణిత ఉపాధ్యాయులను అభినందించారు.

## చెడు అలవాట్లుకు దూరంగా ఉన్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

కొత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



చెడు అలవాట్లుకు దూరంగా ఉన్న విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ అన్నారు. శనివారం కొత్తూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో నిర్వహించిన సంకల్పం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశలో చదువు పట్ల శ్రద్ధ తప్ప ఇతర ఎటువంటి ఆలోచనలు ఉండరాదని ఈ సందర్భంగా సూచించారు. చేసే పనిలో చిత్తశుద్ధితో పాటు మంచి సంకల్పం ఎంతో అవసరమని విద్యార్థులకు సీఐ ప్రసాద్ సూచించారు. విద్యార్థి దశలో పటిష్టమైన ప్రణాళిక లేకుంటే మంచి ఫలితాలు సాధించలేరన్నారు. ప్రధానంగా విద్యార్థులు గంజాయి, కొకైన్, ఖైనీ, గుట్కా, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను సేవించరాదన్నారు. మత్తు పదార్థాలు సేవించి బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ ప్రసాద్ విద్యార్థులకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో కొత్తూరు ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ, హాస్టల్ వార్డెన్ ఉమాశంకరరావులు ఉన్నారు.

## స్మశాన వాటిక లేక గ్రామస్తులకు ఇబ్బందులు



రేగిడి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలం చిన్నయ్యపేట గ్రామంలో స్మశానవాటిక లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అదే గ్రామానికి చెందిన ఎర్రయ్య అనే వృద్ధుడు మృతి చెందడంతో అంత్యక్రియలకు తీసుకు వెళ్లడంతో అకాల వర్షాలు కారణంగా చాలి ఇబ్బందులు పడ్డారు. గ్రామంలో స్మశాన వాటిక లేక ఎర్రయ్య మృతదేహానికి అంత్యక్రియలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ వర్షంలో గొడుగులు వేసకుని రేకులు కర్రలతో షెడ్ ఏర్పాటు చేసి కష్టాలు ఎదుర్కొని అంత్యక్రియలు నిర్వహించారు. తమ గ్రామానికి స్మశానవాటిక లేకపోవడంతో అధికారులకు, అలాగే పంచాయతీ పాలకవర్గానికి పలుమార్లు సమస్యలు తెలియపరిచినా వారిలో ఎటువంటి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం అలాగే అధికారులు స్పందించి స్మశాన వాటిక నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వ్యాపారులకు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా..!

ఆముదాలవలస, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఆముదాలవలస పట్టణంలో వ్యాపారులకు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక పక్క ఇరుకు రోడ్లు... మరోపక్క ఫుట్‌పాత్ సైతం ఆక్రమించి కాలువలను దాటేసి వ్యాపారాలు... అక్కడితో ఆగిందా అంటే..! రోడ్డుపై తోపుడు బండ్ల వ్యాపారాలు... దీంతో వాహనదారులు ప్రజలు రోడ్లపై వెళ్లిన ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవడు వచ్చి ఢీకొంటాడోనని ఆందోళనతోనే ప్రజలు ప్రయాణం సాగిస్తున్నారు. దీనికి తోడుగా పట్టణంలో కొందరు వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలు, ప్రజా ప్రయోజనాలు విస్మరించి గంటల కొద్ది లారీలను రోడ్డుపై ఉంచి సరుకులు గొడౌన్లో లోడ్ చేయిస్తున్నారు. రోడ్డుపై బండిపెడితే కేసులు రాసే పోలీసులకు బడా వ్యాపారులు నడిరోడ్డుపై లారీలు గంటల కొలది నిల్చుండబెట్టినా చర్యలు ఉండవు అనేది అందరికీ తెల్సిన సత్యం. ఎందుకంటే వారు బడా వ్యాపారులు. ఇది ఆముదాలవలస పట్టణంలో పరిస్థితి. గతంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీసులు ఉండేవారు. నేడు పూర్తిగా పోలీసులు జాడ కనిపించదు. కొంత మంది వ్యాపారులు అడ్డగోలుగా జీఎస్టీ చెల్లించకుండా సరుకులు లారీల ద్వారా తెప్పించి ఇలా రోడ్డుపై నిల్చుండబెట్టి సరుకులు గోదాంల్లోకి తరలించి బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు చేపడుతున్నారు. కొత్తకోట వారి వీధికి చెందిన కొబ్బరిబొండాల వ్యాపారి నిత్యం కొబ్బరిలోడు లారీ రోడ్డుకు అడ్డంగా ఉదయం పూట ప్రతిరోజు కొబ్బరికాయలు దించడం వల్ల చాలా మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడవల్సి వస్తోందని, విద్యార్థులు రోడ్డుకు అడ్డంగా లారీ ఏమిటని ప్రశ్నిస్తే మీరు నచ్చినట్టుగా చేసుకోండని నిర్లక్ష్య ధోరణిలో ఆ కొబ్బరి బొండాల వ్యాపారి హుకుం జారీ చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు వెళ్లేందుకు దారి లేకుండా అడ్డంగా రోడ్డుపైనే లారీని ఉంచారు. దీంతో 30నిమిషాల పాటు బస్సు వెళ్లలేని పరిస్థితి వచ్చింది. ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా లారీలు తీయవల్సిన వ్యాపారులు సర్దుకుని వెళ్లాలని బస్సు డ్రైవర్‌కి వ్యాపారి చెప్పడం అందరూ ఆశ్చర్యపోయారు. అటు డివైడర్, మరోపక్క చెట్లు బస్సుకు తాకినప్పటికీ ఆ వ్యాపారికి ఏమీ పట్టలేదు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుకు అడ్డంగా నిలిపిన వాహనాలపై కేసులు నమోదు చేయాలని పలువురు సిటిజెన్లు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## జ్ఞానభారతిలో గణిత దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జ్ఞానభారతి పాఠశాలలో గణిత దినోత్సవాన్ని పాఠశాల కార్యదర్శి సీఈఓ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జోహార్‌ఖాన్ ముందుగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గణితంలో శ్రీనివాస రామానుజన్ చూపిన ప్రతిభ ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ విజ్ఞానాన్ని చాటి చెప్పిందని అన్నారు. గణిత శాస్త్రంలో అంతర్జాతీయ స్థాయిలో ఆయన సాధించిన ఘనత నేటి విద్యార్థులందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గణిత శాస్త్రం ఇతర శాస్త్రాల్లో ప్రావీణ్యం సాధించడానికి విద్యార్థులు నితంతరం తపించాలని సూచించారు. గణిత శాస్త్రంపై మక్కువ పెంచుకుంటే, ప్రపంచాన్ని చూసే దృక్పదం భిన్నంగా ఉంటుందని, అత్యద్భుతమైన విజయాన్ని సాధించే అవకాశాలు చాలా మెరుగ్గా ఉంటాయని తెలిపారు. శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో హాలో గణిత శాస్త్రంలో విజయాలు సాధించిన పలువురి జీవితాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు దళిత శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టే కార్యక్రమం ఎంతో ఆసక్తిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ ప్రమోద్‌కుమార్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్‌ఖాన్, గణిత ఉపాధ్యాయులు, పాఠశాల సాంకేతిక పరిపాలనా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న రుణం తీర్చుకోలేనిది : పృధ్వీరాజ్



గార, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి యువతకు చేసిన రుణం తీర్చుకోలేనిదని శ్రీకాకుళం జిల్లా వైకాపా యువత అధ్యక్షుడు మార్పు దుర్గా పృధ్వీరాజ్ అన్నారు. శనివారం జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని జగన్మోహన్‌రెడ్డి యువతకు చేసిన మేలును గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో సనపల సురేష్, మార్పు రాకేష్‌బాబు, బి.సతీష్‌కుమార్, బి.మనోజ్, ఆరంగి సంతోష్, ఎర్రన్నపుట్ట ప్రసాద్, గ్రామ యువత పాల్గొన్నారు.

## రైతులకు పంటల బీమా వర్తింపజేయాలి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త

చేతికి పంట వచ్చే సమయంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పొలాల్లో నేలకొరిగిన వరి, ఒకవైపు పంట నష్టం ఇంకోవైపు క్రాప్ ఇన్సురెన్స్ చేయకపోవడం వలన రైతులు పరిస్థితి దయనీయంగా మారిందని, రైతులకు పంటల బీమా వర్తింపజేయాలని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఆయన అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వదిలి పండిన పంటకు, తడిసిన ధాన్యానికి, పొలంలో నేలకొరిగిన పంటకు పొలాల్లో, కల్లాల్లో తడిసి మొలకెత్తి మరియు రంగు మారే ధాన్యాన్ని కొనుగోలు చేసి తగు మొత్తం సొమ్ము రైతులకు న్యాయంగా అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ప్రభుత్వంలో ఇప్పటికీ రైతుల ఖాతాలో రైతు భరోసా సొమ్ము వేయలేదని, పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు వాతావరణ ఆధారిత పంటల బీమా ప్రీమియం సొమ్ము ప్రభుత్వమే కట్టి ఉంటే పంటలకు బీమా సొమ్ము రైతులు పొంది వుండేవారని, ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఇన్సురెన్స్ వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ప్రస్తుతం ఈ వర్షాలకు పంటను కాపాడుకునేందుకు అరకొరగా రైతుల నుంచి వెనక్కు తీసుకోవాలని అధికారులు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఇటువంటి ప్రభుత్వంలో రైతులకు నిజంగా మేలు జరుగుతుందని ఏ ఒక్క రైతుకు నమ్మకం లేదు కానీ అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన పంటలకు కనీస పెట్టుబడి అయినా తిరిగి వస్తుందా? అనే పరిస్థితిలోకి నెట్టి వేయబడ్డ రైతులకు ఆఖరికి ప్రకృతి కూడా కనికరం చూపడం లేదని అన్నారు.

## గిరిజన కుటుంబాలకు బట్టలు పంపిణీ



కొత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గొట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పుల్లగూడ, రేగులగూడ గిరిజన గ్రామాల్లో ఆదివారం శ్రీకాకుళం పట్టణానికి చెందిన ఆడపిల్ల సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ చేతుల మీదుగా పలు ఆదివాసీ కుటుంబాలకు బట్టలు, ఆడపిల్లలకు పెన్నులు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఆడపిల్ల ఫౌండేషన్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ లావణ్యలు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో నివశిస్తున్న ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యంకు సంబంధించి ఏ రకమైన అవసరాలు ఉన్నా ఫౌండేషన్‌కు తెలియపరిస్తే సంస్థ తరపున మా వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తామన్న భరోసాను సంస్థ వ్యవస్థాపకులు తెలియజేశారు. అలాగే ఎప్పుడైనా ఎవరికైనా బ్లడ్ అవసరమైతే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం ఆడపిల్ల ఫౌండేషన్ సంస్థకు రెండు గ్రామాలకు చెందిన ఆదివాసీ కుటుంబాలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశాయి. కార్యక్రమంలో గొట్టిపల్లి సర్పంచ్‌తో పాటు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ లావణ్య, రెండు గ్రామాలకు చెందిన ఆదివాసీ కుటుంబాలు, పలువురు ఆడపిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



జలుమూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా లింగాలవలస జెడ్పీ హెచ్ఎస్ స్కూల్‌లో, మండలంలో పలు పాఠశాలలో కూడా ఆదివారం గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు అప్పల సూర్యనారాయణ ఆధ్వ ర్యంలో జరిపారు. విద్యార్థులకు గణితంపై సాంస్కృతిక కార్యక్ర మాలు, డిబేట్, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. అదే విధంగా స్కూల్‌లో, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు, గణేష్ పట్నాయక్ ఏ.యశోదర నిర్వహించినట్లు తెలిపారు. శ్రీనివాసరావు, విశ్వనాథం, రమణమూర్తి, దమయంతికుమారి, కాత్యాయని, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సానుకూలంగా స్పందించాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన ప్రజలకు అధికారులు సానుకూలంగా స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడి కక్కడే పలు సమస్యలు పరిష్కరించారు. క్రీడల్లో రాణించినమండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన మోజ్జాడ ఢిల్లేశ్వరరావును మంత్రి అభినందించి షీల్డ్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉప్పాడ జయరాం తదితరులు ఉన్నారు.

# 'గేమ్ ఛేంజర్'తో రామ్ చరణ్‌కు జాతీయ అవార్డు

## డల్లాస్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్



**గ్లోబల్ స్టార్** రామ్ చరణ్, ఎస్.శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్'జనవరి 10న విడుదల కాబోతోంది. సంక్రాంతికి రాబోతోన్న ఈ సినిమాను అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. ఈ మూవీలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో డల్లాస్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ మాట్లాడుతూ నా నుంచి సోలో ఫిల్మ్ వచ్చి ఐదేళ్లు అవుతోంది. ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశ పర్చదు. ఏం సాధించాలన్నా సహనం ఉండాలి. పుష్ప 2తో సుకుమార్ అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. సుకుమార్ మా ఈ వెంట్‌కు వచ్చి మాట్లాడటం ఆనందంగా ఉంది. దిల్ రాజుతో పని చేయడం ఆనందంగా ఉంది అని అన్నారు.

సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ.. ఓవర్సీస్ ఆడియెన్స్ తెలుగు సినిమాల్ని ఎక్కువగా ఆదరిస్తుంటారు. దిల్ రాజు నాకు ఫస్ట్ ఛాన్స్ ఇచ్చాడు. నన్ను నిలబెట్టినందుకు దిల్‌రాజు రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. నేను క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు తమన్ సాయం చేశాడు. కానీ అది నేను వాడుకోలేకపోయాను. చిరంజీవితో కలిసే ఈ గేమ్ చేంజర్ చూశాను. ఫస్ట్ హాఫ్ అద్భుతం.. ఇంటర్వెల్ బ్లాక్ బస్టర్.. సెకండాఫ్‌లో ఫ్లాష్ బ్యాక్ గూస్ బంప్స్, ఫినామినల్.. జెంటిల్మెన్, భారతీయుడు చిత్రాలను ఎంతగా ఎంజాయ్ చేశానో మళ్లీ అంతే ఎంజాయ్ చేశాను. గేమ్ చేంజర్ క్లైమాక్స్‌లో రామ్ చరణ్ నటనకు జాతీయ అవార్డు పక్కాగా వస్తుంది అని అన్నారు.

స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ. డల్లాస్‌లో ఈవెంట్ గురించి రాజేష్‌తో మాట్లాడాం. అద్భుతంగా ఆర్గనైజ్ చేశారు. శంకర్ నిర్మించిన వైశాలి మూవీని తెలుగులో రిలీజ్ చేశాను. అలా శంకర్‌తో జర్నీ చేస్తున్న మేం ఇలా గేమ్ చేంజర్‌ను నిర్మించాం. మా కో డైరెక్టర్ గారి ద్వారా శంకర్‌మాతో సినిమా చేయాలని, తెలుగు సినిమా చేయాలని అనుకుంటున్నారని తెలిసింది. అప్పుడే ఆర్‌ఆర్‌ఆర్ షూట్‌లో రామ్‌చరణ్ ఉన్నారు. అప్పుడు ఈ కథ ఆయనకు చెప్పడం, నచ్చడం అలా జర్నీ మొదలైంది. మా బ్యానర్లో ఇది 50వ సినిమా. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ వల్లే ఈ సినిమా ఈ స్థాయికి వచ్చింది. శంకర్ గారి పాటలు, ఫైట్లు సెల్ ఫోన్‌లలో చూస్తే ఫీలింగ్ రాదు. వాటిని బిగ్ స్క్రీన్‌పైనే చూడాలి. ప్రతీ సాంగ్‌ను శంకర్ అద్భుతంగా డిజైన్ చేసుకుంటారు. రామ్ చరణ్, సూర్యకి మధ్య జరిగే సీన్లు నెక్స్ట్ లెవెల్లో ఉంటాయి.

తమన్ మంచి సంగీతాన్ని ఇచ్చాడు.నా వెన్నంటి ఉండి నడిపిస్తున్న టీంకు థాంక్స్. ఓ తెలుగు సినిమాకు ఇలా మొదటి సారిగా ఇక్కడ ఈవెంట్ నిర్వహించి గేమ్ చేంజర్‌తో.. గేమ్ చేంజ్ చేశాం. ఈ సంక్రాంతికి గేమ్ చేంజర్ పెద్ద హిట్ కాబోతోంది. గేమ్ చేంజర్‌తో పాటుగా సంక్రాంతికి వస్తున్నాం తీసుకురమ్మని చిరంజీవి, రామ్ చరణ్ సపోర్ట్ ఇచ్చారు. బాలయ్య బాబు డాకు మహారాజ్ చిత్రం కూడా రాబోతోంది. పండుగకు రాబోతోన్న అన్ని చిత్రాలు సూపర్ హిట్ అవ్వాలి అని అన్నారు.

స్టార్ డైరెక్టర్ ఎస్.శంకర్ మాట్లాడుతూ నేను ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాను. ఇక్కడకు రావాలా? వద్దా? అనుకున్నాను. కానీ మీ అందరి కోసం వచ్చాను. పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా ఎంటర్టైనర్ చేయాలని అనుకున్నాను. అలాంటి ఓ సినిమానే గేమ్ చేంజర్. గవర్నమెంట్ ఆఫీసర్, పొలిటీషియన్ మధ్య వచ్చే ఘర్షణ, వార్ మీదే ఈ చిత్రం ఉంటుంది. రామ్ చరణ్‌ఎంతో సటిల్డ్‌గా నటించారు. కాలేజ్ లుక్‌లో చాలా ఫైర్ ఉంటుంది. పంచెకట్టులో అప్పన్నగా అద్భుతంగా నటించారు. సాంగ్స్‌లో అదిరిపోయే స్క్రీన్ ప్రజెన్స్, అద్భుతమైన డ్యాన్స్‌లతో రామ్ చరణ్ మెస్మరైజ్ చేశారు. అంజలి న్యాచులర్ యాక్టర్. సర్ ప్రైజ్ అండ్ షాకింగ్‌గా ఆమె పాత్ర ఉంటుంది. శ్రీకాంత్ గారు, బ్రహ్మానందం, సునీల్,వెన్నెల కిషోర్ ఇలా చాలా మంది సినిమా కోసం పని చేశారు. తెలుగు సినిమాలో తెలుగు మ్యూజిక్ డైరెక్టర్ ఉండాలని అనుకున్నాను. రెహమాన్‌గారే నా సినిమాలకు సంగీతాన్ని ఇస్తుంటారు. తమన్‌మీద చాలా బాధ్యత, ఒత్తిడి ఉండేది. కానీ ఆయన అద్భుతమైన పాటల్ని ఇచ్చారు. సోషియో, పొలిటికల్, మాస్ ఎంటర్టైనర్‌గా గేమ్ చేంజర్ రాబోతోంది అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ .తమన్ మాట్లాడుతూ,శంకర్‌తో పని చేసే ఛాన్స్ వస్తుందని నేను అనుకోలేదు. పైగా రామ్ చరణ్, శంకర్ కాంబోలో నాకు ఛాన్స్ వస్తుందని అస్సలు అనుకోలేదు. ఇవన్నీ అనుకుంటే.. గేమ్ చేంజర్ అని టైటిల్ పెట్టడంతో మరింత ప్రెజర్ పెరిగింది. ఈ సంక్రాంతికి మూడు చిత్రాలు వస్తున్నాయి. అన్నీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

చరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి మాట్లాడుతూ ఇలా అమెరికాలో ఈవెంట్ చేయడం ఇదే మొదటి సారి. రామ్ చరణ్, శంకర్ ఇలా అందరూ మన కోసం వచ్చారు. ఈ సినిమాను పెద్ద హిట్ చేయాలి అని అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ,'ఓ తెలుగు సినిమా ఈవెంట్ డల్లాస్‌లో జరగడం ఇదే మొదటి సారి. రామ్ చరణ్ ఇక్కడకు వచ్చారు. ఇక డల్లాస్‌లో ఈవెంట్లు జరుగుతుంటాయి. దానికి ఇదే ప్రారంభం. శంకర్ సినిమాలంటే మాకు ప్రాణం. శంకర్ మా అందరికీ స్ఫూర్తి'అన్నారు.

వెర్సటైల్ యాక్టర్ ఎస్.జె.సూర్య మాట్లాడుతూ రామ్ చరణ్ రియల్ కింగ్. బిహేవియర్, డ్యాన్స్, స్టైల్, యాక్టింగ్ ఇలా అన్నింట్లో రామ్ చరణ్ కింగ్.'గేమ్ చేంజర్' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది అని అన్నారు.

# వన్ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్న 'సలార్' పార్ట్ 1 సీజ్ ఫైర్



**రెబెల్ స్టార్** ప్రభాస్ సెన్సేషనల్ మూవీ "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" వన్ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటోంది. ఈ సినిమా గతేడాది డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదలైంది. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద దాదాపు 700 కోట్ల రూపాయల వసూళ్లు సాధించింది. ఈ సినిమా కేవలం 6 రోజుల్లోనే రూ.500 కోట్ల వసూళ్ల క్లబ్ లో చేరడం విశేషం. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ సినిమా 300 రోజులు కంటిన్యూగా ట్రెండింగ్‌లో కొనసాగి కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో ప్రభాస్ చేసిన భారీ యాక్షన్ ఎపిసోడ్స్, ఓవరాల్ పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, ఛరిష్మా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి.

"సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" రిలీజై ఏడాది పూర్తయిన సందర్భంగా సోషల్ మీడియాలో ఈ సినిమా పోస్టర్స్ సందడి చేస్తున్నాయి. "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్" సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించారు. శృతి హాసన్ హీరోయిన్ గా నటించింది. హోంబలే ఫిలింస్ బ్యానర్‌లో నిర్మాత విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని నిర్మించగా..భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించారు. ప్రస్తుతం "సలార్ 2, శౌర్యంగపర్వ" చిత్రీకరణ జరుపుకుంటోంది.


# 'డ్రింకర్ సాయి' నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్



**ధర్మ, ఐశ్వర్య శర్మ** హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవ రాజు లహరిధర్ నిర్మిస్తు న్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తు న్నారు. 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈరోజు "డ్రింకర్ సాయి'' నుంచి 'నువ్వు గుద్దితే..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.శ్రీ వసంత్ కంపోజ్ చేయగా, చంద్రబోస్ లిరిక్స్ అందించారు. జెస్సీ గిఫ్ట్ పాడారు.

**శ్రీ నారసింహా చిత్రాలయం** బ్యానర్‌పై నరేష్ వర్మ ముద్దం దర్శకత్వంలో, ప్రమోద్ దేవా, రణధీర్, కీర్తన స్వర్గం ముస్కాన్ రాజేందర్ హీరోహీరోయిన్లుగా "మర్రిచెట్టు కింద మనోళ్ళు" మూవీ సారథి స్టూడియోలో పూజ కార్యక్రమంతో ప్రారంభమైంది. సీనియర్ నటుడు బాబు మోహన్ నటీనటులపై క్లాప్ కొట్టారు. ఆర్టిస్టు నాగ మహేష్. కెమెరా స్విఛాన్ చేశారు. థర్టీ ఇయర్స్ పృథ్వీ, రాజీవ్ కనకాల, తెలుగు ఫిలించాంబర్ అధ్యక్షులు దామోదర ప్రసాద్, నిర్మాత సీ కళ్యాణ్, టీ ఎం ఏ ఏ ప్రెసిడెంట్ రష్మీ ఠాగుర్ చిత్ర ప్రారంభోత్సవంలో పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ.. "బ్యానర్, టైటిల్, డైరెక్టర్.. ఇలా ఈ సినిమాకు అన్నీ పవర్ ఫుల్‌గానే ఉన్నాయి. బ్యానర్ నారసింహుడి పవర్‌ఫుల్ రూపాన్ని చూపించడం సినిమాపై పాజిటివ్ పెంచుతుంది. "మర్రిచెట్టు కింద మనోళ్ళు" చాలా మంచి టైటిల్. నేను కూడా ఈ సినిమాలో నటిస్తున్నాను. ఈ సినిమామంచి హిట్ అవుతుందని నమ్మకం ఉంది. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్." అని అన్నారు. దర్శకుడు నరేష్ వర్మ ముద్దం మాట్లాడుతూ, "ప్రతిఒక్కరిని అలరించే విధంగా ఒక మంచి సబ్జెక్టుతో చేస్తున్నచిత్రమిది. "మర్రిచెట్టు కింద మనోళ్ళు" టైటిల్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రారంభానికి ముందే ఈ సినిమా జనాల్లోకి వెళ్లిపోయింది. ఈ సినిమాను సపోర్టు చేసి, ఆదరించాలని అందరిని కోరుకుంటున్నాను"అన్నారు. థర్టీ ఇయర్స్ పృథ్వీ మాట్లాడుతూ,"ఈ సినిమా ప్రారంభోత్సవానికి నా తోటి సీనియర్ నటుడు బాబు మోహన్ వంటి వారితో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉంది. ఈ సినిమా అద్భుత విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. చిత్రయూనిట్ అందరికి ఆల్ ది బెస్ట్." అని అన్నారు. సహ నిర్మాత ఆకుల రిషేంద్ర నరసయ్య మాట్లాడుతూ,"యువతకు సరైన దిశ నిర్దేశం చేసే సబ్జెక్ట్ ఇది. ఇప్పటికే ఈ సినిమా పబ్లిక్ లోకి వెళ్ళిపోయింది. ఇందులో మా కొడుకు ప్రమోద్ దేవా ఒక హీరోగా నటిస్తున్నాడు. సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులందరికి ధన్యవాదాలు."అని అన్నారు. సహ నిర్మాత బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ, "మర్రి చెట్టు తెలియని వారు ఉండరు. మర్రి చెట్టు కాన్సెప్టుతో రానున్న ఈ సినిమా అందరిని అలరించడం ఖాయం. ఇండస్ట్రీలో ఒక మంచి సినిమాగా నిలబడే దమ్మున్న సబ్జెక్టు ఇది. వరుసగా సినిమాలు చేస్తున్నాము. ఈ సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు ధన్యవాదాలు. పాజిటివ్ వేవ్‌తో ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడం ఖాయం."అని అన్నారు. ఘర్షణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. "దర్శకుడు నరేష్ వర్మ మంచి కాన్సెప్టుతో సినిమా చేస్తున్నాడు. సినిమా భారీ హిట్ కావాలని కోరుకుంటున్నాను." అని అన్నారు.

హీరోలు ప్రమోద్ దేవా, రణధీర్ మాట్లాడుతూ, "ఇలాంటి క్రేజీ ప్రాజెక్టులో అవకాశం రావడం ఆనందంగా ఉంది. దర్శకుడు నరేష్‌వర్మకు కృతజ్ఞతలు. తల్లిదండ్రులు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశలు నిజం చేస్తాం"అన్నారు. హీరోయిన్లు కీర్తన స్వర్గం ముస్కాన్ రాజేందర్ మాట్లా డుతూ, "కెరీర్‌కు హెల్ప్ అయ్యే సినిమా అని ఖచ్చితంగా చెప్పగలను. ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు, నిర్మాతలకు కృతజ్ఞతలు" అని అన్నారు.






# సుమంత్ ప్రభాస్, రెడ్ పప్పెట్ 'ప్రొడక్షన్స్ నెం1' ఫస్ట్ షెడ్యూల్ పూర్తి



**తన తొలి మూవీ** మేం ఫేమస్‌తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీతో రాబోతున్నారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. ... ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఫస్ట్ షెడ్యూల్‌ని రేలంగి, వేల్పూరి, భీమవరంలోని బ్యూటీఫుల్ లోకేషన్స్ లో షూట్ చేశారు.

ఈ యూత్‌ఫుల్ మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ బిగ్ స్క్రీన్స్‌కు సరికొత్త ఎక్స్ పీరియన్స్ తీసుకువస్తుంది.

ఈ చిత్రంతో నిధి ప్రదీప్ హీరోయిన్ గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను రోహిత్ కృష్ణ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి సాయి సంతోష్ సినిమాటోగ్రఫీని, నాగ వంశీ కృష్ణ సంగీతం అందిస్తున్నారు, ప్రొడక్షన్ డిజైనర్ ప్రవల్య, ఎడిటర్ అనిల్ కుమార్ పి. నటీనటులు: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను,రోహిత్ కృష్ణ తదితరులు.

# సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ 'జానకి వెర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ్ల..

**సూపర్ స్టార్** సురేష్ గోపి అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో కాస్మోస్ ఎంటర్టైన్మెంట్స్ పై జె. ఫణీంద్ర కుమార్ నిర్మాతగా ప్రవీణ్ నారాయణ దర్శకత్వంలో వస్తున్న యదార్థ సంఘటనల ఆధారంగా వాస్తవిక దృక్పథ కోణంలో తీసిన సినిమా జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (జె.ఎస్.కె). బైజు సందోష్, మాధవ్ సురేష్ గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఇంటెన్స్ కోర్టు డ్రామాగా ఈ చిత్రాన్ని నిర్మించారు. అనుపమ పరమేశ్వరన్ సినిమాలో జానకి పాత్రలో నటిస్తోంది. యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జానకి పై జరిగిన అన్యాయాన్ని కోర్టులో ఎలా ఎదుర్కొంది అన్న అంశాన్ని ఇంటెన్స్ డ్రామాగా నిర్మించారు. ఈ కేసును వాదించే లాయర్ పాత్రలో సూపర్ స్టార్ సురేష్ గోపి నటించారు. ఈ సినిమాని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని మూవీ మేకర్స్ తెలిపారు.



# 'క్రావెన్‌గా మారడం గురించి టేలర్ జాన్సన్

**వరల్డ్ లోనే** మోస్ట్ హ్యాండ్సం మ్యాన్ అయిన టేలర్ జాన్సన్ తన ఫ్యాన్స్ తో మాట్లాడుతూ, తను క్రావెన్ ది హంటర్ అనే సినిమా కోసం, తనను తాను ఎలా మార్చుకున్నాడో వివరంగా చెప్పాడు. అక్కడ ఉన్న మోస్ట్ ఫ్యామస్ యాక్టర్స్ అందరిలోకీ, టేలర్ జాన్సన్ ఒకడు అని నిస్సందేహంగా చెప్పొచ్చు. అలానే అతను క్రావెన్ అనే రోల్ కోసం ఫిజికల్ గా ఎలా ట్రాన్స్ఫర్మ్ అయ్యాడో చూస్తే, అతని ఫిట్నెస్ లెవెల్ ఏ రేంజ్ లో ఉందో ఎవ్వరికైనా అర్థం అవుతుంది.


2024 లో ప్రస్తుతం ఉన్న అందరిలోకీ మోస్ట్ హ్యాండ్సమ్ మ్యాన్‌గా పేరు తెచ్చుకుని, హాలీవుడ్ హార్ట్ థ్రాబ్ అయిపోయాడు టేలర్ జాన్సన్. ఎన్నో కఠినమైన వ్యాయామ నియమాలు పాటించి, స్ట్రిక్ట్ డైట్ రొటీన్ తో ఆకట్టుకునే ఫిజిక్ తో పాటుగా చాలా ఎట్రాక్టివ్‌గా మారాడు. అతనికి ఫిట్నెస్ మీద ఉన్న ఆసక్తి కారణంగా, మార్వెల్ క్యారక్టర్ అంత బాగా రూపొందింది. ఈ మధ్య అతనితో జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో, ఆర్ రేటెడ్ స్టోరీ కోసం, తను ఎంత కష్ట పడ్డాడో చెప్పాడు. క్రావెన్ రోల్ కి ఉన్న ఫిజిక్ కోసం, నేను డేవిడ్ కింగ్స్ బరీ అనే ట్రైనర్, నేట్ ష్మిత్ అనే న్యూట్రిషనిస్ట్ హెల్ప్ తీసుకున్నాను. కామిక్స్‌లో చూస్తే, క్రావెన్ చాలా పెద్ద వాడిలా కనిపిస్తాడు. అందు వల్ల, ఆ పాత్రకు మజిల్స్ ఎక్కువగా పెంచాల్సి వచ్చింది. కామిక్‌బుక్స్‌లో చూసిన క్రావెన్ క్యారక్టర్‌నే, ఆడియన్స్ అందరూ స్క్రీన్ మీద చూడాలనుకుంటారు. అలా ఉండాలి అంటే ఏం చేయాలో ఆలోచిస్తే, ఆ కాస్ట్యూమ్‌కి కరెక్ట్‌గా సెట్ అవ్వాలి అంటే, బాడీ ట్రాన్స్ఫర్మ్ చేయాలని డిసైడ్ అయ్యాను. కానీ, ఇదేమీ అంత సులభమైన పని కాదు. కొన్ని సంవత్సరాల పాటుగా జరిగే పనిని, మేము కేవలం ఆరు నెలలలో చేశాం! అని చెప్పాడు టేలర్ జాన్సన్.

ఆ తర్వాత, అతని ట్రైనర్ కింగ్స్ బరీ మాట్లాడుతూ, టేలర్ జాన్సన్ చాలా త్వరగా మజిల్ బిల్డ్ చేసుకుంటూ వచ్చారు. రోజు రోజుకీ, షూటింగ్ సమయంలో, ఒక లొకేషన్ నుంచి ఇంకొక లొకేషన్‌కు, మొబైల్ జిమ్ ను ఉపయోగించే వాళ్ళం. వారానికి ఐదు సార్లు, ఆయన వెయిట్ ట్రైనింగ్‌లో ఉండేవారు. అప్పుడు చాలా ఛాలెంజెస్‌ను ఫేస్ చేశాం.. రోజు రోజుకీ మాకు కొంచెం టెన్షన్ ఉండేది గానీ, ఎక్కువ ట్రైనింగ్ వల్ల కూడా మజిల్ డ్యామేజ్ అవుతుంది అని, కొన్ని ప్రత్యేకమైన వర్కౌట్స్ మాత్రమే చేసే వాళ్లం. అని చెప్పుకు వచ్చాడు.

క్రావెన్ ది హంటర్ అనేది ఒక యాక్షన్, ఆర్ రేటెడ్ సినిమా. మార్వెల్ కామిక్స్‌లో వచ్చిన ఫేమస్ విలన్స్‌లో, క్రావెన్ ఎలా ఉన్నాడో ఈ కథలో తెలుస్తుంది. ఆరోన్ టేలర్ జాన్సన్ ఈ కథలో క్రావెన్ పాత్రలో నటించారు. అతని తండ్రి నికోలన్ క్రావినోఫ్ ఒక క్రూరమైన గ్యాంగ్స్టర్ (రస్సెల్ క్రోవ్). ఆ పరిణామాల వల్ల, క్రావెన్ కూడా కొన్ని క్రూరమైన పరిణామాలతో, ప్రతీకారం తీర్చుకునే మార్గాన్ని మొదలు పెట్టాడు. అలా ప్రపంచంలోనే గొప్ప హంటర్‌గా మారడమే కాకుండా, అందరూ భయపడే వ్యక్తిగా ఎలా మారాడు అన్నదే కథ. ఈ సినిమాకి, జె.సి. దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో, చాందోర్, అరియానా డిబోస్, ఫ్రెడ్ హెచింగర్, అలెశాండ్రో నివోలా, క్రిస్టోఫర్ అబాట్, రస్సెల్ క్రోవ్ కూడా నటించారు. సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో, ఇండియాలో జనవరి 1వ తేదీన 'క్రావెన్ ది హంటర్ ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది




# 18 యేళ్లకే కమర్షియల్ పైలట్ లైసెన్స్..



చరిత్ర సృష్టించాలంటే అద్భుతాలే చేయక్కర్లేదు. ఆసక్తి ఉన్న రంగంలో రాణిస్తే చాలు.. మనకంటూ ఓ ప్రత్యేక అధ్యయనం లిఖించుకోవచ్చు. కర్ణాటకకు చెందిన సమైరా హుల్లూర్ తాజాగా ఇదే విషయం నిరూపించింది. చిన్నప్పటి నుంచి పైలట్ అవ్వాలని కలలు కన్న ఆమె.. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తన కలలకు రెక్కలు తొడిగింది.. సాహసోపేతమైన విమాన శిక్షణలో ఆరితేరింది. తన ప్రతిభాపాటవాలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ 18 ఏళ్లకే కమర్షియల్ పైలట్ లైసెన్స్ సంపాదించింది. పట్టుదల, సాధించగలననే నమ్మకం.. ఈ రెండే ఆయుధంగా మలచుకొని తన స్వప్నాన్ని సాకారం చేసుకున్న ఈ యువకెరటం స్ఫూర్తి ప్రయాణమిది!

**200 గంటల విమానం వడిపి..!....** అది ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆవరణ. అక్కడ విమానంలో తర్ఫీదు పొందిన పైలట్లు చాలామందే ఉన్నారు. ఒక్కొక్కరుగా తమ నైపుణ్యాలను చూపిస్తున్నారు. అంతలోనే పైలట్ డ్రస్లో తనను తాను చూసుకొని మురిసిపోతున్న సమైరా వంతు రానే వచ్చింది. తన పేరు పిలవగానే ఆత్మవిశ్వాసంతో కాక్పెట్లో అడుగుపెట్టిన ఆమె.. ఎంతో నేర్పుగా రైడ్ని పూర్తి చేసింది. అలా ఒకట్రెండు సార్లు కాదు.. ఏడాదిన్నర పాటు సాగిన శిక్షణ కాలంలో 200 గంటల పాటు విమానాన్ని నడిపి శభాష్ అనిపించుకుంది. అంతేకాదు.. విమానం నడపడం, కాక్పెట్ వాతావం˜ణం, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. ఇలా వివిధ అంశాలకు సంబంధించి ఆరు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. నుండి 18 ఏళ్లకే కమర్షియల్ పైలట్ తాజాగా లైసెన్స్ అందుకుంది సమైరా.

**పైలట్ డ్రస్ చూసి..!** 'పెద్దయ్యాక ఏమవుతావు?' ఈ ప్రశ్న స్కూల్ పిల్లలకు ఎదురవడం సహజమే! అయితే దీనికి.. డాక్టర్, ఇంజినీర్ అవుతాననో లేదంటే సైన్యంలో చేరతాననో సమాధానం ఇస్తుంటారు చిన్నారులు. కానీ సమైరా మాత్రం పైలట్ అవుతానంటూ సమాధానమిచ్చింది. కాక్పెట్లో కూర్చోవాలని, ఆకాశంలో విహరించాలని చిన్న వయసులోనే కలలు కన్న ఆమె.. ఈ కల వెనుక ఓ పెద్ద కథే ఉందంటోంది. మా నాన్న అమీన్ ఇంటిరియర్ డిజైనర్. అమ్మ ఫ్యాషన్ డిజైన్‌టీచర్.. నచ్చిన అంశాల్లో



ప్రోత్సహించడంలో మా అమ్మానాన్న లెప్పుడూ ముందుంటారు. అలాగే తరచూ మమ్మల్ని వివిధ ఉత్సవాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకూ తీసుకెళ్తారు. అలా ఓసారి కర్ణాటకలోని బీజాపూర్ ఉత్సవానికి మా అమ్మానాన్నలతో కలిసి వెళ్లా. ఇందులో భాగంగానే సరదాగా హెలికాప్టర్ ఎక్కా పైలట్ పక్కనే కూర్చున్నా. మిగిలిన అందరూ గాల్లో విహరిస్తూ చుట్టూ ఉన్న అందాలు చూస్తే.. నా దృష్టేమో పైలట్ డ్రస్ పై పడింది. నాకూ అలాంటి డ్రస్ ధరించాలని, విమానం నడపాలని అనిపించింది. చిన్న వయసు కదా.. విమానానికి సంబంధించి నా మనసులో మెదిలిన ప్రశ్నలన్నీ పైలట్ని ఎంతో ఆసక్తిగా అడిగా. సమాధానాలు తెలుసుకున్నాక పైలట్ కావాలన్న కోరిక నా మనసులో మరింత బలపడింది.. అంటూ నాటి జ్ఞాపకాలను, అనుభవాలను గుర్తు చేసుకుంది సమైరా.

**ఆ స్ఫూర్తితో..!....** మరి, పైలట్ శిక్షణ అంటే లక్షల్లో ఖర్చు పెట్టాలి. అది తమ స్థోమతకు మించిన పనే అయినా అమీన్ దంపతులు తమ కూతురి ఇష్టానికి ఏనాడూ అడ్డు చెప్పలేదు. పైసా పైసా కూడబెట్టి.. ఢిల్లీలో పేరు మోసిన విమానయాన సంస్థ ' వినోద్ యాదవ్ ఏవియేషన్ అకాడమీ'లో సమై చేర్చారు ఆమె తండ్రి ఇప్పటికే కర్ణాటకకు చెందిన ఏళ్ల తపేశ్ కుమార్ 25కే కమర్షియల్ పైలట్ లైసెన్స్ పొందారు. అతడినే స్ఫూర్తిగా తీసుకున్న సమైరా.. తాను కూడా అతనిలాగే పేరు తెచ్చుకోవాలనుకుంది. ఈ విధంగానే ఆరు థియరీ పరీక్షలకు గానూ. అయిదింటిని 17 ఏళ్లలోపే పూర్తిచేసింది. ఇక ఆఖరిదైన రేడియో ట్రాన్స్ మిషన్ ట్నలజీ పేపర్ పూర్తి చేయాలంటే 18 ఏళ్లు నిండాలన్న నిబంధన ఉంచబడింది.. ఈమధ్యే ఈ పరీక్షలో కూడా ఉత్తీర్ణత ఉంది. యువ పైలట్ తో తాజాగా కమర్షియల్ సైలట్ లైసెన్స్ అందుకుంది. ఆపై మహారాష్ట్రలోని బారామతిలో ఉన్న 'కార్వర్ ఏవియేషన్ అకాడమీ'లో చేరిన ఆమె పసితనంలోనే పైలట్ డ్రస్ మీద మనసుపడిన ఆమె.. ఇప్పుడు పైలట్‌గా వినువీధుల్లో ప్యాసింజర్, కార్లో విమానాలను గమ్యస్థానాలకు చేర్చేందుకు సిద్ధమైంది.

## తిరుప్పావై

## 8వ పాశురము



కీళ్‌వానమ్ వెళ్ళెన్ల్ల ఎరుమై
శిరువీడు
మేయ్‌వాన్ పరన్దనకాణ్
మిక్కుళ్ళ పిళ్ళైకళుమ్
పోవాన్ పోకిన్ద్రారై ప్పో'గామల్
కాత్తు, ఉన్నై
క్కూవువాన్ వందు నిన్గోమ్,
కోదుకలముడైయ
పావాయ్ ! ఎళున్దిరాయ్
పాడిప్పఱైత్తై కొండు
మావాయ్ పిళన్దానై మల్లరై
మాట్టియ
దేవాదిదేవనై చ్చెన్ఱు నాం
శేవిత్తాల్
ఆవావెన్ఱారాయ్‌న్దు అరుళేలో
రెమ్బావాయ్

ఆకాశము తూర్పుదిక్కున తెల్లబడుచున్నది. గోపా లురు మేతమేయుట కొరకు గేదెలను వదిలినారు. పిల్లలు వనులు చేయడానికి వెళ్తున్నారు. వారిని నీ ఇంటిముందు నిన్ను పిలుచుటకు ఆసినాము. కేశియను రాక్షసుని నోటిని చీల్చిన, చాణూర మల్లుల జంటను చంపిన, సర్వదేవత లకు దేవుడైన వానిని, కృష్ణా అని పాటలు పాడి వ్రతమునకు కావలసిన ఖిపరఖి యను సాధనమును పొంది. మనమంతా కలిసి సేవించుదాం. అప్పుడు కృష్ణుడు అయ్యో, మీరే వచ్చితిరని మనపై జాలిపడి మన మంచిచెడ్డలు ఆలోచించి మనపై కృపచూపుతాడు. అనుచు వెలుపలి గోపికలు లోపల నిదు రించుచున్న మరొక గోపికను మేల్కొలుపుతున్నారు.

ఫలం: 'పర' జ్ఞానం కలుగుతుంది

**చెలి చిట్కా**

అర్టిఫిషీయల్ నగలు ధరించేవారు అలర్జీ వ్యాధికి గురికాకుండా వుండాలంటే నగలు అడుగుభాగాన లైట్‌కలర్ నెయిల్‌పాలిష్ రాసి ఆరిన తర్వాత ధరించండి.

## మేకప్‌తో నిద్రపోరాదు..

మేకప్ ఇది మనల్ని రోజంతా అందంగా కనిపించేలా చేసినా రాత్రి పడుకునే ముందు మాత్రం దీన్ని పూర్తిగా తొలగించక



తప్పదు. లేదంటే వివిధ రకాల చర్మ సౌందర్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐ మేకప్ విషయంలోనూ ఇది వర్తిస్తుందంటూన్నారు నిపుణులు. ఒక బద్ధకంతో కంటికి వేసుకున్న మేకప్ తొలగించకపోతే మాత్రం కళ్ల కింద నల్లటి వలయాలు, కంటికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు తప్పవంటున్నారు. మరి, ఇంతకీ పడుకునే ముందు ఐ మేకప్ తొలగించుకోకపోతే ఎలాంటి సమస్యలొస్తాయి? దీన్ని సరైన పద్ధతిలో తొలగించుకోవడమెలా? తెలుసుకుందాం..
వివిధ పనుల రీత్యా అలసిపోయి ఇంటికి చేరుకోవడం, ఆలస్యమవడం. ఇలా కారణమేదైనా రాత్రయ్యేసరికి ఒక రకమైన బద్ధకం ఆవహిస్తుం టుంది. దీంతో ఏదో పైపైన మొహం కడిగేసుకొని మేకప్ సంగతి రేపు చూసుకుందాంలే అనుకుంటారు చాలామంది. అయితే ఈ అజాగ్రత్తే లేనిపోని కంటి సమస్యల్ని తెచ్చిపెడుతుందని చెబుతున్నారు నిపుణులు.

**చర్మ అలర్జీలు తప్పవు..** కంటి మేకప్ తొలగించుకోకుండా ఏదో పైనైన శుభ్రం చేసుకొని పడుకుంటుంటారు కొంతమంది అమ్మాయిలు. దీనివల్ల రాత్రి మనకు తెలియకుండానే కళ్లు దురద పుట్టచ్చు. నలపచ్చు దాంతో మేకప్ కళ్లలోకి చేరుతుంది. అలాగే అటు ఇటూ దొర్లే క్రమంలో దిండ్లు, బెడ్‌షిట్స్‌కి సైతం మేకప్ అంటుకుంటుంది. అక్కడి నుంచి చర్మం పైకి చేరి లేనిపోని ఇన్ఫెక్షన్లకు కారణమవు తుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ తలెత్తకూడదంటే కాస్త ఓపిక చేసుకొని ఐ మేకప్‌ని తొలగించుకోవడం మంచిది.

**మస్కారా తొలగిస్తున్నారా? ...**కనురెప్పల్ని తీర్చి దిద్దుకోవడానికి, వాటిని వంపులు తిరిగేలా చేయడానికి మస్కారా వాడడం మనకు అలవాటే అయితే ఇది రెప్పలకు మందంగా అంటుకొని.. వాటిని అలాగే బిగుసుకుపోయేలా చేస్తుంది. తద్వారా కనుర్ప్పెల్లోని నూనె గ్రంథులు మూసుకుపోతాయి. ఇక రాత్రంతా కూడా మస్కారా పెట్టుకొని ఉండడం వల్ల రెప్పలకు తేమ అదక అవి తమ సహజత్వాన్ని కోల్పోతాయి. పెళుసుబారిపోయి తెగిపోయే ప్రమాదమూ లేకపోలేదు. ఇదిలాగే కొనసాగితే కనురెప్పలు క్రమంగా పల్చబడి కంటి అందం దెబ్బ తిం టుంది. కాబట్టి రాత్రి ఇంటికి చేరుకున్న తర్వాత మస్కారాను పూర్తిగా తొలగించుకోవడం మంచిది.

**నల్లటి వలయాలొస్తాయ్ !** రోజంతా అలసి పోయిన శరీరం రాత్రి పడుకున్నప్పుడు విశ్రాంతి తీసుకున్నట్లే. కళ్లూ రాత్రిపూట రిలాక్స్‌వుతాయి. ఈ క్రమంలో కళ్ల చుట్టూ ఉండే చర్మకణాలు యాక్టివేట్ అయి అక్కడ చర్మాన్ని రిపేర్ చేసుకుంటాయి. అయితే రాత్రి పూట మేకప్ తొలగించకుండా అలాగే పడుకోవడం వల్ల దీనిలోని రసాయనాలు ఈ కణాలు పనితీరును అడ్డుకుంటాయి. తద్వారా కళ్ల కింద నల్లటి వలయాలు, కంటి చుట్టూ వాపు.. వంటి సమస్యలొస్తాయి. ఫలితంగా చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు అలుముకుంటాయి. కాబట్టి రాత్రి పూట కల్లకు వేసుకున్న మేకప్ తొలగించి వాటికి కాస్త సాంత్వన ఇవ్వడం మంచిదంటున్నారు నిపుణులు.

## అందాల కోటల బ్యాగులు





రాజుల గత వైభవ చిహ్నంగా మిగిలిన ప్రాచీన కట్టడాలు, పిల్లల కథల్లో అందమైన కోటలూ... వీటి గురించి విన్నప్పుడూ చూసినప్పుడూ గొప్ప అనుభూతి కలుగుతుంది. దాన్ని మనసులో దాచుకోగలం కానీ, సదా కళ్లముందు ఉంచుకోవడం కష్టమే! కానీ అవే భవంతులు అందమైన బ్యాగులుగా మారిపోయి, మనవెంటే ఇదిగో, ఇది అటువంట ి ప్రయత్నమే.బ్యాగంటే మనకు తెలిసినంతవరకూ మూడు ఖాళీలు, నాలుగు అరలూ, ఇతర సౌకర్యాలతో తయారుచేస్తారు. కానీ ఇవి పూర్తిగా భిన్నం. ప్రపంచంలోని అందమైన కట్టడా స్ఫూర్తితో ఈ ఆర్కిటెక్చర్ బ్యాగ్స్ ని రూపొందించారు కొందరు డిజైన్లు. ఆ పాలరాతి అందాలనీ వాటికి అద్దిన బంగారు తాపడాలనీ, కట్టడంలోని నిర్మాణ కౌశలనీ ఈ బ్యాగులపైనా అంతే అందంగా ప్రదర్శించారు. చూడండి ఎంత సొగసుగా ఉన్నాయో..!








## గోధుమ మిఠాయి



కావలసినవి : గోధుమ పిండి- ఒకటిన్నర కప్పు, పాల పొడి-కప్పు, నెయ్యి-టేబుల్‌స్పూన్, వేడి పాలు-ముప్పావు కప్పు, బేకింగ్ పౌడర్- అర చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా, పంచదార-2 కప్పులు, యాలకులు-3, జీడిపప్పు,బాదం, పిస్తా పలుకులు-పావు కప్పు.
తయారీ : వెడలానపటి గిన్నెలో గోధుమ పిండి, పాలపొడి, బేకింగ్ పౌడర్ వేసి, వేడి పాలతో కలపాలి. బాగా కలిపి, పిండి మెత్తగా అయ్యిందనుకున్నాక మందమైన చపాతీలా ఒత్తుకోవాలి. సీసా మూత సాయంతో చిన్న చిన్న వృత్తాల్లా కట్ చేయాలి. వీటిని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పంచదార, యాలకులు, రెండు కప్పుల నీళ్ల పోసి.. రెండు నిమిషాలు మరిగించి దించాలి. వేగిన సర్కిల్స్‌ను ఈ పాకంలో వేసి, రెండు గంటలు నాననివ్వాలి. వాటి మీద డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లితే సరి రుచికరమైన గోధుమ మిఠాయి రెడీ.

## మొటిమల్ని తగ్గించే జామాకు..

పర్యావరణ కాలుష్యం, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ముఖంపై గీతలు, నల్లమచ్చలు ఏర్పడుతున్నాయి. వీటిని దూరం చేయడంలో జామాకు బాగా పనిచేస్తుంది. జామాకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమల్ని తగ్గించడంలో సాయపడతాయి. ఇందుకు గుప్పెడు జామాకుల్ని తీసుకుని మిక్సీ పట్టుకోవాలి. రసం తీసి దానికి రెండు చెంచాల ఆవుపాలు కలిపి ముఖానికి పట్టించాలి. ఇది సెబమ్ ఉత్పత్తినే కాదు, మొటిమలతో వచ్చే వాపునీ తగ్గిస్తుంది. గంటల తరబడి కంప్యూటర్ల ముందు కూర్చున్న వారిలో నీలికాంతి వల్ల ముఖంపై పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. నల్లగా మారు తుంది. ఆ నలుపు తగ్గాలంటే నాలుగు జామాకుల్ని ఒక గిన్నెనీటిలో వేసి మరిగించాలి. ఆ నీటితో ముఖాన్ని కడిగితే సరి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది.



## శీతకాలంలో నలుగే నవ్యంగా..

శీతకాలం వచ్చిందంటే చాలు... చర్మం పొడిబారడం, పొట్టురాలడం వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతాయి. వాటిని తగ్గించుకోవడానికి మాయిశ్చరైజర్ రాస్తే మాత్రమే సరిపోదు. సబ్బులు, బా వాష్ల వాడకమూ తగ్గించాలి. బదులుగా మన పూర్వీకులు వాడే నలుగు పెట్టుకోవచ్చు. అయితే, ఇప్పుడు ఇవి కొత్తగా ఉబ్బన్ పౌడర్ పేరుతో రకాలెన్నో మార్కెట్లోకి వచ్చాయి. కానీ, మనం ఇంట్లోనే చేసుకోవచ్చు. మూడు టేబుల్ స్పూన్ల సెనగపిండికి చెంచా పెసరపిండి, కాస్త చందనం పొడి, పావు కప్పు పాలు కలిపి మెత్తని పేస్ట్ చేసుకోవాలి. ముందుగా ఒంటికి నువ్వుల నూనె రాసి ఆపై ఈ మిశ్రమంతో నలుగు పెడితే సరి. ఇది చర్మానికి తేమనందించడమే కాదు... హైపర్ పిగ్మెంటేషన్ సమస్య తగ్గుతుంది. రెండు స్పూన్ల చందనం, చెంచా బాదం పొడి ఒక టేబుల్ స్పూన్ తేనె, చెంచా పాలు కలిపి... ముఖానికి రాయండి. ఆపై మృదువుగా చేస్తే కనీసం పది నిమిషాలైనా మర్దన సరి. ఆపై గోరువెచ్చని నీళ్లతో కడిగేసి మాయిశ్చరైజర్ రాయండి. పొదరడం తగ్గుతుంది. చర్మమూ కాంతిమంతంగా కనిపిస్తుంది. పావుకప్పు పాలల్లో మూడు స్పూన్ల పెసరపిండి, చెంచ సెనగపిండి, కొద్దిగా గులాబీ రేకల పొ టేబుల్ స్పూన్ తేనె, కాస్త నిమ్మరసం కలిపి... నలుగుపెట్టండి. ఇది చర్మం తాజాగా ఉండేలా చేయడమే కాదు..



## పాలు తాగుతుంటే తేన్పులా..

పిల్లలు మొదటి ఆరు నెలలు తల్లి పాల మీదే ఆధారపడతారు. కొన్ని సందర్భాల్లో తల్లికి పాలు ఎక్కువగా ఉత్పత్తవుతాయి. ఇలాంటప్పుడు పిల్లలు కూడా గబాగాబా పాలు తాగుతుంటారు. కొన్ని సందర్భాల్లో తల్లి ఆహారంలో లోపం ఉన్నట్లయితే పాలు తక్కువగా వస్తుంటాయి. ఇలాంటప్పుడు పాలు సరిపోకనఖాళీ రొమ్మునే సక్ చేస్తుంటారు. ఈ క్రమంలో ఎక్కువ గాలి పొట్టలోకి చేరుతుంది. మరికొన్ని సందర్భాల్లో పాపాయిని బుజ్జగించ దానికి తేనె పీకను ఉపయోగిస్తుంటారు. ఈ పీక పెట్టినప్పుడు కూడా గాలిని మింగుతుంటాపా పాపల విషయంలో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయోమే పరిశీలించుకోవాలి. ఇలా పొట్టలో గ్యాస్ ఎక్కువైనప్పుడు తేన్పుల ద్వారా గాలి బయటకు వెళుతుంది. దీనివల్ల బేబీకి కాస్త ఉపశమనం కలుగుతుంది. అయితే ఇలాంటి సమస్య ఉన్నప్పుడు పాపలను ఒక పక్కకు తిప్పి పడుకోబెట్టడం లేదా భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయడం.. వంటి పద్ధతులు పాటించాలి. ఫలితంగా గాలి బయటికి వెళ్లిపోతుంది. అప్పటి సమస్య తగ్గుముఖం పట్టకపోతే తల్లి తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా స్పైసీ ఫుడ్‌కి దూరంగా ఉండడం. బాగా ఉడికించిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వంటివి చేయాలి.

## రంగవల్లి



20 చుక్కలు 2 వరుసలు, 2 వరకు సరిచుక్కలు



సి.రాజ్యలక్ష్మి
హైద్రాబాద్



15 చుక్కలు 8 వచ్చే వరకు మధ్య చుక్క

రంజిత జి.

## ముగ్గులకు ఆహ్వానం


మా చిరునామా

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
e mail: cheli@vaartha.com

22-12pg10exHMNWJQELBRPT.qxd:22-12pg10exHMNWJQELBRPT.qxd 1/1/02 8:09 AM Page 1



# టెస్టు మ్యాచ్‌ల్లో థ్రిల్లింగ్ మూమెంట్లు



## 100 కంటే తక్కువ స్కోరుకీ టీమ్స్ పాట్లు

**న్యూఢిల్లీ:** దాదాపు 150 సంవత్సరాల సుదీర్ఘ టెస్ట్ క్రికెట్‌చరిత్రలో అద్భుతమైన పోరాటాలు ఉన్నాయి. ముఖ్యంగా నాలుగో ఇన్నింగ్స్‌లో టీమ్‌లు అతి తక్కువ స్కోర్‌ని కాపాడుకున్న థ్రిల్లింగ్ మూమెంట్స్ చాలానే ఉన్నాయి. ఇప్పటి వరకు టెస్ట్ క్రికెట్‌లో 150 కంటే తక్కువ స్కోర్‌ని ఆయా టీమ్‌లు 19 సార్లు కాపాడుకున్నాయి. వీటిలో కేవలం రెండు సార్లు మాత్రమే ఒక జట్టు 100 కంటే తక్కువ లక్ష్యాన్ని కాపాడుకుంది. ఈ రెండు అరుదైనరికార్డులు 118 సంవత్సరాల నుంచి చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య 1882లో ఓవల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో చాలా పాపులర్. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 63 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లాండ్ బౌలర్ ఫ్రెడరిక్ స్పోఫోర్త్ ఏడు వికెట్లతో చెలరేగాడు. తర్వాత ఇంగ్లాండ్ 101 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా కేవలం 122 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లాండ్‌కు

ఇంగ్లాండ్ 512తో శుభారంభం చేసినా, ఆసీస్ బౌలర్ స్పోఫోర్త్ మరో మ్యాజిక్ స్పెల్ అందించాడు. ఏడు వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 77 పరుగులకు ఆలౌట్ చేయడంతో ఆస్ట్రేలియా ఏడు పరుగుల తేడాతో గెలిచింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత స్వల్ప లక్ష్యం కాపాడుకున్న జట్టుగా ఆసీస్ రికార్డు సృష్టించింది.

ఇక జింబాబ్వేతో 2000లో స్పెయిన్‌లో జరిగిన సిరీస్ మొదటిటెస్టులో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 187, రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు చేసింది. జింబాబ్వేకు విండీస్ 99 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో మ్యాచ్‌పై విండీస్ ఆశలు వదులుకుంది. అయితే 4వ ఇన్నింగ్స్‌లో జింబాబ్వే బ్యాటింగ్ ఆర్డర్ కూప్పకూలింది. గ్రాంట్ ఫ్లవర్ 26 పరుగులు తప్ప, ఎవరూ రెండంకెల స్కోర్‌కు చేరుకోకపోవడంతో 63 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో గెలిచింది. ముంబయి వేదికగా 2004లో ఆసీస్‌తో జరిగిన టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 104 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 99 పరుగుల ఆధిక్యం సాధించింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగులకే ఆలౌటైంది. ఆసీస్ ముందు 107 పరుగుల స్వల్పలక్ష్యం ఉంది. కానీ భారత స్పిన్నర్లు ఆసీస్‌ని ముప్పతిప్పలు పెట్టారు. ఆస్ట్రేలియాను 93 పరుగులకే ఆలౌట్ చేశారు. ఫలితంగా భారత్ 13 పరుగుల తేడాతో విజయం అందుకుంది. కాగా 1887 సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవల 45 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 119పరుగులు చేయ గలిగింది. కీలకమైన 74పరుగులఆధిక్యాన్ని పొందింది. అయితే ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 184 పరుగులుచేసి, ఆస్ట్రేలియాకు 111 లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆస్ట్రేలియా ఓదశలో 584తో లక్ష్యాన్ని అందుకునేలా కనిపించింది. ఇంగ్లాండ్ బౌలర్ బిల్లీ బర్న్స్ అసాధారణమైన బౌలింగ్‌తో ఆరు వికెట్లు పడగొట్టి, ఆస్ట్రేలియాను 97 పరుగులకే ఆలౌట్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. 1896లో ఆస్ట్రేలియా మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలిఇన్నింగ్స్‌లో 26 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని పొందింది. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 84 పరుగులకే ఆలౌటైంది. మొత్తానికి 4ఇన్నింగ్స్‌లోఆసీస్‌ముందు 111 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఆస్ట్రేలియా అనూహ్యంగా 44 పరుగులకే కుప్పకూలింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో వారి మూడో అత్యల్ప స్కోరు. ఫలితంగా ఇంగ్లాండ్ 66 పరుగులతో అద్భుత విజయాన్ని అందుకుంది.





## జాతీయ ఆర్చరీలో..
# స్వర్ణాలతో మెరిసిన ధీరజ్, దీపిక

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ధీరజ్, దీపికాకు స్వర్ణ పతకాలు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ జాతీయ సీనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రదర్శన కనబర్చినా పతకం సాధించలేకపోయిన ఈ ఆంధ్ర ఆర్చర్ జాతీయ టోర్నీలో పెద్దగా పోటీ ఎదుర్కోకుండానే స్వర్ణం గెలుచుకున్నాడు. జంషెడ్‌పూర్‌లో జరిగిన రికర్వ్ సింగిల్స్ ఫైనల్లో ధీరజ్ 6-2తో హరియాణాకు చెందిన దివ్యాన్స్ చౌదరిపై విజయంసాధించాడు. తొలి రెండుసెట్‌లలో వెనుకబడిన ధీరజ్ ఆతర్వాత పుంజుకుని అదరగొట్టాడు. ఉత్తరాఖండ్‌కు చెందిన అతుల్ వర్మ కాంస్యం గెలుచుకున్నాడు. ఇక మహిళల విభాగంలో నాలుగుసార్లు ఒలింపియన్ దీపికా కుమారి ఛాంపియన్‌గా నిలిచింది. పారిస్ ఒలింపిక్స్‌లో తన సహచర ఆర్చర్ అకింత భకత్‌పై విజయంతో దీపికా కుమారి పసిడి పతకం కైవసంచేసుకుంది. ఫైనల్లో దీపిక 6-2తో అంకితపైగెలిచింది. సిమ్రన్‌జీత్ కౌర్‌కు కాంస్యం దక్కింది. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ దీపిక స్వర్ణం గెలిచింది. ఫైనల్లో పీఎస్పీబీ 6-2తో పంజాబ్ టీమ్‌పై విజయం సాధించింది.



## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో..
# జ్యోస్నకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** భారత్ యువ వెయిట్ లిఫ్టర్ జ్యోస్న సబర్ ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి పతకంతో మెరిసింది. ఖతర్ వేదికగా ప్రారంభమైన ఈ ఛాంపియన్‌షిప్‌లో జ్యోష్న 40 కేజీల విభాగంలో రికార్డు బరువు ఎత్తి స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జ్యోష్న 135 కేజీలు ఎత్తి రికార్డు బద్దలు కొట్టడంతో పాటు, వరల్డ్ రికార్డుకు ఒక కేజీ దూరంలో నిలిచింది. స్నాచ్‌లో 60 కేజీలు ఎత్తిన జ్యోష్న, క్లీన్ అండ్ జెర్క్‌లో 75 కిలోలు ఎత్తింది. 45 కేజీల విభాగంలో పాయల్ 155 కేజీల (70 స్నాచ్+85 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఇక బాలుర 49 కేజీల విభాగంలో బాబులాల్ 197 కేజీల (88 స్నాచ్+109 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్యం గెలుచుకున్నాడు.

# ప్రొకబడ్డీలో తెలుగు టైటాన్స్ 12వ విజయం



## పూణెరి పల్టన్‌పై 48-36తో విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పికెఎల్-11)-2024లో తెలుగు టైటాన్స్ 12వ విజయాన్ని సాధించింది. పూణేలో జరిగిన పోరులో టైటాన్స్ 48-36తో పుణెరి పల్టన్‌పై విజయం సాధించింది. తెలుగు టైటాన్స్ జట్టును కెప్టెన్, రెయిడర్ పవన్ సెహ్రావత్ ముందుండి నడిపించాడు. 16 సార్లు రెయిడింగ్‌కు వెళ్లిన కెప్టెన్ 11 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చాడు. 4 బోనస్ పాయింట్లు కలుపుకొని మొత్తం 15 పాయింట్లు సాధించాడు. డిఫెండర్లలో అంకిత్ 6 పాయింట్లు, అజిత్ పవార్ 3 పాయింటులతో రాణించారు. పుణెరి జట్టులో రెయిడర్ అజిత్ 10 పాయింట్లతో అదరగొట్టాడు.

సబ్‌స్టిట్యూగా ఆలస్యంగా మైదానంలోకి దిగిన అజిత్ 133 సార్లు కూతకెళ్లి 10 పాయింట్లు చేశాడు. మిగిలిన సహచరుల్లో రెయిడర్ అర్యవర్ధన్ నవలె 8 పాయింట్లు, డిఫెండర్లు అమన్ 5 పాయింట్లు, దాదాజో పూజారి 3 పాయింట్లతో రాణించారు. అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో జైపూర్ పింక్పాంథర్స్ 31-28తో బెంగాల్ వారియర్స్‌పై గెలుపొందడంతో ప్లే ఆఫ్స్‌కు ఐదో జట్టుగా అర్హత సాధించింది. జైపూర్ జట్టులో కెప్టెన్, రెయిడర్లు అర్జున్ దేశ్వాల్ (9), అభిజిత్ మాలిక్ (7) నిలకడగా స్కోరుచేశారు.మిగతావారిలో డిఫెండర్లు రెజా మీర్‌టఘేరి(5), అంకుశ్ రాఠి(3) మెరుగ్గా ఆడారు. బెంగాల్ వారియర్స్ తరఫున రెయిడర్లు ప్రణప్రయ్ (8), అర్జున్ రాఠి (7) ఆకట్టుకున్నారు. డిఫెండర్లలో వైభవ్ గార్జే 4 పాయింట్లు చేశాడు.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో.. గోవా
# హ్యాట్రిక్ విజయం
## 2-1తో మోహన్ బగాన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024లో గోవా జట్టు హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. పనాజీలో జరిగిన పోరులో గోవా ఫుట్ బాల్ క్లబ్ 2-1 గోల్స్ తేడాతో మోహన్ బగాన్‌పై గెలుపొందింది. గోవాజట్టు తరఫున బ్రిసన్ ఫెర్నాండెజ్ (12వ నిముషం, 68వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, మోహన్ బగాన్ జట్టు తరఫున దిమిత్రి పెట్రాటస్ (55వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. మ్యాచ్ ఆరంభం నుండి ఇరు జట్లు హోరాహోరీగా తలపడగా, మోహన్ బగాన్ జట్టు 59 శాతం బంతిని తమఆధీనంలో పెట్టుకుని మూడుసార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసి ఒక గోల్ నమోదు చేసింది. అదేసమయంలో 5 సార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసిన గోవా జట్టు అందులో రెండుసార్లు సఫలమైంది. లీగ్‌లో ఇప్పటి వరకు 12మ్యాచ్‌లు ఆడిన గోవాజట్టు 6విజయాలు, 2 పరాజయాలు, 4 డ్రాలతో 22 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. మోహన్ బగాన్ జట్టు 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, 2 పరాజయాలు, 2 డ్రాలతో 26 పాయింట్లు సాధించి టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది.

# వాణిజ్యం

# బీమాపై జిఎస్‌టి రద్దు వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ (జిఎస్‌టి) తొలగింపు సహా పలు అంశాల్లో ఎజెండాగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం (జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం) శనివారం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 55వ సమావేశానికి రాజస్థాన్‌లోని జైసల్మేర్ వేదికైంది. పలు వస్తువులపై రేట్ల హేతుబద్ధీకరణ, శ్లాబుల మార్పు వంటి అంశాలు ఇందులో చర్చకు రానున్నాయి. అయితే, జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జీఎస్టీ తొలగింపు మండలి మరోసారి వాయిదావేసింది. మరింత పరిశీలన అవసరం అని మండలి అభిప్రాయపడినట్లు తెలిసింది. ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని మినహాయించాలని పాలసీ దారులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. పరిశీలించిన మంత్రుల బృందం(జీఓఎం) నవంబర్‌లో సమావేశమై చర్చించింది. జీఎస్టీ తొలగించేందుకు నిర్ణయించింది. టర్మ్ పాలసీలు సహా పెద్దలు తీసుకున్న ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు మంత్రుల బృందం సుముఖత వ్యక్తం చేసింది. సాధారణ వ్యక్తులు తీసుకునే రూ.5 లక్షలలోపు ఆరోగ్య బీమా పాలసీలపైనా జీఎస్టీని మినహాయించాలని, రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలకు ప్రస్తుత 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. ఈ వెంటనే వాయిదా వేసింది. దీంతో సామాన్యులకు మరోసారి నిరాశేఎదురైంది. ఇతర విషయాల చర్చ జరుగుతోంది. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీ (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన)ని 5 శాతం (ఐటీసీ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది.ఈ అంశం సమావేశంలో చర్చకురానుంది. పాత విద్యుత్ వాహనాలతో పాటు చిన్న పెట్రోల్/డీజిల్‌కార్లపై ప్రస్తుతం 12శాతం జీఎస్టీని 18% పెంచాలన్న ప్రతిపాదనపైనా ఈ భేటీలో చర్చ జరగనుంది. ప్రస్తుతం పెద్ద కార్లకు 18 శాతం జీఎస్టీ వర్తిస్తోంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటిఎఫ్)ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే అంశంపైనా చర్చించనున్నారు. స్థిరాస్తి జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం 148వస్తువుల రేట్లను హేతుబద్ధీకరించాలని ప్రతిపాదించింది. అందులో సిగరెట్లు, శీతలపానీయాలు, పొగాకు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రస్తుతం వీటి పై ఉన్న 28 శాతం జీఎస్టీని5% చేర్చాలన్న కీలక ప్రతిపాదనపై కౌన్సిల్‌లో చర్చించనున్నారు. ప్రస్తుతం జీఎస్టీలో 5,12,18, 28 పన్ను శ్లాబులున్నాయి.



# రియాల్టీలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 21:** దేశీయ రియాల్టీ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ(పిఇ) పెట్టుబడులు భారీగా పెరిగాయి. ప్రస్తుత కేలండర్ ఇయర్‌లో ఇప్పటి వరకూ 4.15 బిలియన్ డాలర్లు లభించాయి. ఒక నివేదిక ప్రకారం వార్షికంగా ఇవి 32శాతం అధికం. పెట్టుబడుల్లో అత్యధికంగా హౌసింగ్ విభాగానికి ప్రవహించినట్లు తెలియచేసింది. 2024 ఇండియాలో పిఇ పెట్టుబడుల ట్రెండ్‌పేరుతో నివేదికను విడుదల చేసింది. ఈ వివరాల ప్రకారం 2024లో ఇప్పటి వరకూ రియాల్టీలో పిఇ పెట్టుబడులు 415 కోట్ల డాలర్లను అధిగమించాయి.

రియాల్టీ రంగ మొత్తం పిఇ పెట్టుబడుల్లో వేర్‌హౌసింగ్ 45శాతం వాటాతో అగ్రస్థానంలో నిలవగా, రెసిడెన్షియల్ విభాగం 28శాతం వాటాను ఆక్రమించింది. కార్యాలయ విభాగం 26శాతం పెట్టుబడులను ఆకట్టుకుంది. అయితే గతేడాదితో పోలిస్తే రెసిడెన్షియల్ విభాగం రెట్టింపునకుపైగా వృద్ధితో 117.7 కోట్ల డాలర్లు అందుకుంది. గృహ కొనుగోళ్లలో వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్ ప్రభావం చూపుతోంది. కాగా వేర్‌హౌసింగ్‌కు 187.7 కోట్ల డాలర్లు అందితే, ఆఫీస్ ప్రాపర్టీలకు 109.8 కోట్ల డాలర్లు లభించాయి. ప్రధానంగా భారత్‌లో గత దశాబ్ద కాలం నుంచి పెట్టుబడులు పుంజుకుంటున్నట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఇ-కామర్స్, థర్డ్‌పార్టీ, లాజిస్టిక్స్ ఊపందుకున్న నేపథ్యంలో వేర్ హౌసింగ్‌కు భారీ డిమాండ్ నెలకొన్నట్లు వివరించింది. వెరసి వేర్ హౌసింగ్ విభాగం అత్యధిక పెట్టుబడులకు నెలవుగా మారినట్లు తెలియ చేశారు. ఈబాటలో గృహ రంగం కూడా ప్రస్తావించదగ్గ స్థాయిలో పెట్టుబడులను ఆకట్టుకుంటున్నట్లు పేర్కొన్నారు. పిఇ పెట్టుబడుల్లో కార్యాలయ విభాగం కొంతమేర నీరసించినప్పటికీ, ఉద్యోగులు తిరిగి వర్క్‌ప్లేస్‌లకు రావడం, ఆఫీసులుపెరగడం, అద్దెలుబలపడడంవంటి అంశాలు అండగా నిలుస్తున్నట్లు వివరించింది.



# 2030 నాటికి 'ఈవీ'ల్లో 5 కోట్ల ఉద్యోగాలు!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21:** భారత్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఇవి) రంగం వచ్చే ఐదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగు తుందని అంచనా వేశారు. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్ప టికీ ప్రారంభదశలోనే ఉన్నాయి. మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా ఇవిలు రిజిస్టర్ అయినట్లు తెలిపారు.

ఇది మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే చాలా తక్కువ. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి, మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మరియు డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా 'ఇవి'లు రిజిస్టర్ అయ్యాయి, విభాగాల్లో మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే తక్కువ. కానీ 2030 నాటికి పరిస్థితి పూర్తిగా మారు తుందని మంత్రి అన్నారు. ఇవి పర్యావరణ వ్యవస్థలో సుమారు 5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ప్రస్తుతం రూ.4.50 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ ఐదు రెట్టు పెరిగి 2023 నాటికి రూ.20 లక్షల కోట్ల మార్కెట్‌కు చేరుకుంటుందని, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ ఇవి హబ్‌గా మారాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇవిల ఫైనాన్స్ మార్కెట్ పరిమాణం కూడా రూ.4 లక్షల కోట్లకు చేరొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా రంగం నుంచే 40 శాతం వాయు కాలుష్యం నమోదవుతోందని, అలాగే శిలాజ ఇంధనాల దిగుమతులు రూ.22 లక్షల కోట్ల స్థాయికి చేరినట్లు తెలిపారు. ఇది అతి పెద్ద ఆర్థిక సవాలుగా ఇది మారిందని వివరించారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం హరిత ఇంధనంపై అధికంగా దృష్టిసారిస్తోందని, మొత్తం విద్యుత్‌లో 44 శాతం సౌర విద్యుత్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జల విద్యుత్, సౌర విద్యుత్, హరిత విద్యుత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.



# ఎన్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** గడువు ముగిసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. గడువు ముగిసిన కార్డు చెల్లింపులపై ఏటా 30వ తేదీ వడ్డీరేట్లను పరిమితం చేస్తూ జాతీయ వివాదాల పరిష్కార కమీషన్ (ఎన్‌సిడిఆర్‌సి) 2008లో ఇచ్చిన తీర్పు సుప్రీంకోర్టు ఇటీవల కొట్టివేసింది. ఈ తీర్పువల్ల కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లను నిర్ణయించే బ్యాంకులకు ఎక్కువ స్వయంప్రతిపత్తిని ఇచ్చినట్లు అవుతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. క్రెడిట్ కార్డు లేట్ పేమెంట్ చెల్లింపులపై వడ్డీ రేట్లను సంవత్సరానికి 30శాతానికి పరిమితం చేస్తూ ఎన్‌సిడిఆర్‌సి తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆవాజ్ ఫౌండేషన్ అనే ఎన్‌జిఒ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కార్డు బకాయిలపై ఏడాదికి 36 శాతం నుంచి 49 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేయడం వడ్డీ విధానాలకు వస్తుందని పిటీషన్ కింద కాగా, ఇటువంటి అధిక వడ్డీరేట్లు మితిమీరినపని, అన్యాయమైన వాణిజ్య పద్ధతిని ఎస్ సీడీఆర్సీ గతంలో తీర్పుఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఇటీవల ఈ నిర్ణయాన్ని కొట్టివేస్తూ, ప్రస్తుత నిబంధనలకు లోబడి బ్యాంకులు తమ సొంత వడ్డీ రేట్లను నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు న్యాయమూర్తి బేల ఎం త్రివేది, న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఎన్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసింది. వడ్డీ రేట్లను మార్కెట్ డైనమిక్స్, ఆర్బీఐ నియంత్రణ పర్యవేక్షణ ద్వారా నియంత్రిస్తారని కోర్టు పేర్కొంది.



# 10% మంది గూగుల్ ఉద్యోగులకు ఉద్వాసన

**వాషింగ్టన్, డిసెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌తో సహా చాలా టెక్ కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విప్లవాన్ని తీసుకొచ్చాయి. ఓపెన్ ఎఐతో సహా అనేక ఎఐ ఫెసిలిటీస్ అందుబాటులోకి రావడం కారణంగా, ఇప్పుడు అన్ని విభాగాలలో హ్యూమన్ రిసోర్సెస్ వినియోగం తగ్గింది. గూగుల్ కోసం ఎఐని అభివృద్ధి చేసే ఉద్యోగులు ఇప్పుడు ఇబ్బం దుల్లో పడ్డారు. ఎందుకంటే గూగుల్ ఇప్పుడు ఉద్యోగులలో 10 మందిని తొలగించింది. ముఖ్యంగా మేనేజర్లు, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్లు సహా కీలక పదవుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. ఓ సమావేశానికి గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహా బోర్డు కీలక సభ్యులు హాజరయ్యారు. ఉద్యోగాలు కోత గురించి కీలక చర్చ తర్వాత 10 ఉద్యోగుల తొలగింపును ప్రకటించారు. ఒక విధంగా చూస్తే గూగుల్‌లో ఇకపై కొన్ని పొజిషన్స్ అవసరం లేదు, ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాటిని నిర్వహించబడుతుంది అనేది కనిపిస్తుంది అని తెలిపారు. కృత్రిమ మేధస్సు ఉద్యోగాల కోతకు ప్రత్యక్ష కారణంకాదు. ముఖ్యంగా గత సంవత్సరం గూగుల్ ఆదాయంలో 57 సెర్చ్ ఇంజిన్ నుండి వచ్చింది. అయితే గూగుల్ పోటీ రోజురోజుకూ పెరుగుతోంది. దీనికి పరిహారం చెల్లించే బాధ్యత కూడా గూగుల్‌పైనే ఉంది. ఇవన్నీ ఉద్యోగాల కోతలో భాగమే. గూగుల్ కొన్ని సంవత్సరాల క్రితం ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. గూగుల్ సెప్టెంబర్ 2022లో ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. ఇక క్రమంగా ఉద్యోగాలను తొలగిస్తోంది. ఇప్పుడు చేసిన 10% కోత కూడాఇందులో భాగమే. ఈ చర్య 2024లో గూగుల్ చేసిన నాల్గవ దశ తొలగింపులు. 2024 ప్రారంభంలో అంటే జనవరిలో గూగుల్ గ్లోబల్ అడ్వర్టైజింగ్ టీమ్ నుండి 100కంటే ఎక్కువ మంది ఉద్యోగాలను తొలగించింది. జూన్‌లో క్లౌడ్‌టీమ్ నుండి 100 మందికి పైగా ఉద్యోగాలు తొలగించగా ఈ విధంగా, 2024లో ఇప్పటి వరకు 4 సార్లు ఉద్యోగాల్లో కోత విధించింది. జనవరి2025 నాటికి గూగుల్ మొత్తం ఉద్యోగాల కోతలు 12,000కి చేరుకుంటాయి. అంటే ప్రపంచవ్యాప్తంగా 6.4 గూగుల్ ఉద్యోగులు ఉద్యోగాలను కోల్పోతారు. గూగుల్ ఉద్యోగ కోతలలో చాలా అంశాలను పరిగణిస్తారు. ఉద్యోగి పర్ఫార్మెన్స్, ఆదాయం, అవసరాలు, పని స్థాయి, బాధ్యతలు మొదలైన వాటితో సహా కీలక అంశాలు పరిగణిస్తారు.



# నెట్‌ఫ్లిక్స్‌కు రూ.42.3 కోట్ల జరిమానా..

**ముంబై, డిసెంబరు 21:** సాంకేతికత అభివృద్ధి చెందడంతోపాటు వినోదం కూడా పెరిగింది. గతంలో సినిమాథియేటర్లు, టెలివిజన్లు, రేడియోలు వినోదం కోసం ఉపయోగిస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ వంటి ఒటిటి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారు. ఈ పరిస్థితిలో నెట్‌ఫ్లిక్స్ ఒటిటి సైట్‌పై మోసం ఆరోపణలు వచ్చాయి. నెట్‌ఫ్లిక్స్ ఒటిటి సైట్ తన వినియోగదారుల సమాచారం ఎలా ఉపయోగించబడుతుందో సరిగ్గా వివరించడంలో విఫల మైనందున పెనాల్టీ పడింది. మరో మాటలో చెప్పాలంటే, 2018-2020 మధ్య వినియోగదారుల వివరాలను ఎలా ఉపయోగించారో నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వివరించలేదు. దీనిపై దర్యాప్తు 2019లో ప్రారంభమైంది. ఈ దర్యాప్తులో నెట్‌ఫ్లిక్స్ జిడిపిఆర్ (యూరోపియన్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్) వ్యవస్థ సూత్రాలకు అనుగుణంగాలేదని కనుగొన్నారు. డిపిఎ (డచ్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ) చేసిన ఈ పరిశోధనలో నెట్‌ఫ్లిక్స్ వారికంపెనీ విధానాల గురించి, వారి వినియోగదారుల సమాచారం ఎలా నిర్వహించబడుతుందనే దానిపై స్పష్టతలేనట్లు కనిపిస్తోంది.ముఖ్యంగా నెట్‌ఫ్లిక్స్ వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని ఎలా ఉపయోగిస్తుందనే దానిపై తగిన సమాచారం అందించలేదని అధికారులు తెలిపారు. అందువల్ల వినియోగదారులు తమ వివరాలను ఎలా ఉపయోగిస్తున్నారు అనే ప్రశ్నలను లేవనెత్తినప్పటికీ, వారికి సరైన సమాధానాలు ఇవ్వలేదని అంటున్నారు. ఫలితంగా డీపీఏ నెట్‌ఫ్లిక్స్‌కు 4.75 మిలియన్ యూరోల జరిమానా, భారతకరెన్సీలో దాదాపు రూ.42.35 కోట్ల జరిమానా విధించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.